*Issued on 9-5-'59*

**Volume XIX**

**No. 6**

**29th November, 1958.**
**(Saturday)**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Business of the House | ... | 259-261 |
| Adjournment Motion re: | | |
| Failure of Police to give protection to the Public meeting held at Toopran of Gazwel taluq on 19—11—'58 —Not admitted | ... | 262-263 |
| Papers laid on the Table of the House: | | |
| Test Audit Note on the accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 1957—'58 together with the reply of the Corporation | ... | 263 |
| Business of the House | ... | 263-266 |
| Government Bills: | | |
| The Osmania University Bill, 1958 (As reported by the Joint Select Committee) —Passed | ... | 266-356 |
| The Andhra University (Andhra Pradesh Amendment) Bill, 1958 (As reported by the Joint Select Committee) —Passed | ... | 356-385 |
| The Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 (As reported by the Joint Select Committee) —Passed | ... | 385-399 |

NOTE: * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Sixth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 29th November, 1958*

The House met at Half past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. బి నాగేశ్వరరావు (రాజమంత్రి): మొదట్లో వచ్చే ప్రశ్నలకు time ఎక్కువ వస్తోంది; చివరకు వచ్చేసరికి ప్రశ్నలు వేసిన వారికే తప్ప ఇతర సభ్యులకు supplementary questions వేయుడానికి అవకాశం లభించడం లేదు. అందులో కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు కూడా ఉన్నాయి. Supplementaries వేయడానికి ఇకనుంచయినా సావకాశం కలిగించాలని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: 30 ప్రశ్నలకు సమానంగా కాలాన్ని పంచడం కష్టం. కొంతదూరం వచ్చిన తరువాత జవాబులు table మీద ఉంటాయని చెప్పడం మంచిది కాదు ప్రశ్నలు కష్టపడి, ఆలోచించుకొని అడిగారు సమాధానాలు ఇక్కడ చెప్పడం న్యాయం. దీనివల్ల విషయాలు నియోజకవర్గాలలోని ప్రజలకు తెలుస్తాయి లేకపోతే ఏమౌతుందంటే, కొన్ని ప్రశ్నలు ముందు అవుతాయి, తరువాత మిగిలినవాటిని recorded అంటాము. అందువల్ల ఈ పద్ధతి పెట్టవలసి వచ్చింది. మొదట్లో కొన్ని supplementaries తగ్గించండి, నాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): దీనిని గురించి ముందు Business Advisory Committee లో చర్చించుకొంటే మంచిది. ఇప్పుడు 30 ప్రశ్నలు

మాత్రం వస్తున్నాయి. సభ్యులు పంపిన ప్రశ్నలు వందలు, వేలలో ఉన్నాయి. వీటికి 30 రోజుల లోపల ప్రభుత్వం సమాధానాలు తెప్పించవలసి ఉన్నది. వీటన్నిటికీ సమాధానాలు వచ్చినా, వచ్చే సమావేశం ఆఖరులోగా వీటిని పూర్తిచేయవలసి ఉంటుంది 30 రోజుల లోపల ప్రభుత్వం సమాచారం తెప్పించడం లేదని నాకు office నుంచి information తెలిసింది. అన్నింటికీ సమాధానాలు వస్తే రోజుకు 30 కాదు, 50 ప్రశ్నలు పెట్టవలసి ఉంటుంది. ఎంత తగ్గించినా ఈ Assembly వేదికలోనే 50 ప్రశ్నలకు, వాటిపై వచ్చే సప్లిమెంటరీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం అసంభవమైన విషయం ఒక్కొక్క సభ్యుడు ఒక సమావేశంలో ఇన్ని ప్రశ్నలకంటె ఎక్కువ వేయరాదని పరిమితి పెట్టాలి. ఇప్పుడు ఆ పద్ధతి లేదు.

మిస్టర్ స్పీకర్ : రోజుకు ఒక సభ్యుడు ఒక సప్లిమెంటరీకంటె ఎక్కువ వేయకూడదన్నా 3 వందల మందికి time ఎక్కడిది ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): ఏదైనా తొందరపడి చేయడము మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ : వీటిలో public importance ఎక్కువ. ప్రజలకు తెలియనివ్వండి. సప్లిమెంటరీలు అడిగేవారిని అడగనివ్వండి.

శ్రీ పి. సుందరయ్య : ఏమయినా సరే, ఈ ప్రశ్నలను ఏ విధంగా dispose చేయాలనేది Business Advisory Committee లో విచారణచేయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : పటాస్కర్ అవార్డును గురించిన బిల్లు మనకు ఇంకా రాలేదన్నారు. ఈ సమాధానం చెప్పిన రోజే మద్రాసు ప్రభుత్వంవారు వచ్చిందని చెప్పారు. మన ప్రభుత్వానికి దరిమిలా వచ్చిందా ?

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి): ప్రభుత్వానికి తన అభిప్రాయాలు పంపవలసిందిగా జాబువచ్చింది. "Now we are sending only for the opinion అయిన of the Government. మళ్ళీ Sec. (3) ప్రకారం ప్రెసిడెంట్‌గారి approval తరువాత పంపుతాము; అప్పుడు Assembly లో place చేయండి" అని letter వచ్చింది. నిన్నా మొన్నా దాన్ని చూసుకొంటున్నాము. ప్రభుత్వం యొక్క అభిప్రాయం యిచ్చిన తరువాత, Sec. (3) క్రింద మళ్ళీ పంపినప్పుడు Assembly ముందు పెడతాము.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట) : ఇదివరకే ప్రభుత్వంవారి opinion కోసం వచ్చినట్లు, వారివద్దనుంచి జవాబు వెళ్ళినట్లు మేము విన్నాము,

శ్రీ యన్. సంజీవరెడ్డి : అప్పుడేవో కొన్ని points పైన మా అభిప్రాయాలు పంపించాం. ఇప్పుడు బిల్లురూపంలో వచ్చింది. దీనిపై ప్రభుత్వ అభిప్రాయాలు పంపితే, తరువాత వారు President గారి అనుమతితో పంపుతారు. At that Stage only we can place it before the Assembly. ఇప్పుడు ప్రభుత్వ అభిప్రాయం కోసం కాని, అసెంబ్లీ ముందు పెట్టడానికి కాదని వారు చెప్పారు.

శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచర్ల): నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనులలో Deccan Engineering Company వారు ఒకలక్షా యిరవై వేల రూపాయల వరకు over draw చేసినట్లు గత సమావేశంలో వ్యవసాయ మంత్రిగారికి వ్రాశాము. అప్పటి సమావేశంలో సమాధానం రాలేదన్నారు. ఇప్పుడు దానికి సమాధానం ఇస్తారా ? లేక మళ్ళీ క్రొత్తగా నోటీస్ ఇవ్వాలా ?

మిస్టర్ స్పీకర్ : ఆ Session కు సంబంధించిన విషయం ఆ Session తోటే అయిపోయింది ఇప్పుడు క్రొత్తగా ఇవ్వాలి. "ప్రోరోగ్" అయితే అవలే లేదు; continue అయితే వాయిదా వేయవచ్చు.

Food situation విషయంలో చర్చ కావాలని సభ్యులు బద్దం ఎల్లారెడ్డి, విశ్వేశ్వరరావుగార్లు ఒక motion ఇచ్చారు "కేంద్రప్రభుత్వం దక్షిణమండలంలోని ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం సేకరించినందువల్ల మిల్లు యజమానులు తమ మిల్లులను మూసివేయడంతో రాష్ట్రంలో ధాన్యం ధరలు విపరీతంగా పెరిగినందువల్ల ఏర్పడిన అత్యవసరపరిస్థితులను చర్చించాలి" అనే తీర్మానం వచ్చింది.

దీనిని గురించి ప్రభుత్వంవారు ఎప్పుడు చెబుతారు ?

(వ్యవసాయశాఖ మంత్రి) శ్రీ పి. తిమ్మారెడ్డి : చెప్పమంటే ఇప్పుడే చెబుతాను.

ఒక గౌరవసభ్యుడు : ఈరోజున చెబుతేనే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : I am not allowing now. ఇప్పుడు టైములేదు. ఇంతకన్న ముఖ్యమైన విషయాలు ఉన్నాయి.

శ్రీ పి. తిమ్మారెడ్డి : అయితే మీ యిష్టంవచ్చినప్పుడు వెయ్యండి. నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ : అయితే డిశంబరు 6 వ తేదీకి post చేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : ఈలోపలే వేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : No. తరువాత Ramgopal Mills గురించి ఒక motion ఉన్నది. అది కూడ 6-12-58 కి post చేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : దీనిని గురించి వెంటనే చర్చిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : అయితే 4-12-58 కి post చేస్తున్నాను.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు : నేను కృష్ణా డెల్టాలో రెండవపంట గురించి మంత్రిగారి attention draw చేస్తూ motion యిచ్చాను అది ఎప్పుడువస్తుంది?

మిస్టర్ స్పీకర్ : ఎప్పుడు వస్తుందో నేను చెప్పలేను. తరువాత
D B. R. Mills గురించి యింకొకటి ఉంది. అదికూడ లేబరుకి సంబంధించిందే కాబట్టి దానిని కూడ 4-12-58 కి post చేస్తున్నాను. ఎల్లారెడ్డిగారు యిచ్చిన అడ్జార్న్‌మెంటు మోషన్ గురించి హోం మంత్రిగారు ఎప్పుడు చెబుతారు ?

శ్రీ పి. వి. రాజేశ్వరరావు (సిద్దిపేట): ఏ విషయంలో !

## *Adjournment motion re : Failure of Police to give protection to the Public meeting held at Toopran on 19-11-1958 and the harassment and arresting of the organisers of the meeting*

*Mr. Speaker*: I have received an adjournment motion from Sri B. Yella Reddy regarding the failure of the Police to give protection to the public meeting held at Toopran of Gazwel taluk, Medak district, on 19-11-1958 and the harassment and arresting of the organisers of the meeting.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి: అధ్యక్షా, ఇలాంటి ప్రశ్నలన్ని question hour క్రింద యిచ్చిన, జవాబులు తెప్పించి యివ్వడానికి బాగుంటుంది. Question hour అయిపోయిన తరువాత వీటికి జవాబు చెప్పడంకన్న ఆ విధంగాచేస్తే బాగుంటుంది దీనికి time కావాలి.

శ్రీ బసవ మానయ్య (ఆంధోల్). On a point of information, Sir. తమరు హోంమంత్రిగారిని పిలిస్తే, రాజేశ్వరరావుగారు మాట్లాడ తున్నారు.

మిస్టర్ స్పీకర్ : తమరు దయచేసి కూర్చోండి దానినికూడ 5 12-58 కి వాయిదా వేశాను ఇక రూలు 74 క్రింద లాండు అసైన్‌మెంటు రూల్సు మీద ఉన్న మోషన్ గురించి రెవిన్యూ మంత్రిగారు ఏమంటారు ?

రెవిన్యూమంత్రి (శ్రీ కె. వెంకటరావు): తమకు మనవిచేశానుకదా ! లాండు అసైన్‌మెంటు రూల్సుగురించి ఎలాగు మనం చర్చచేయబోతున్నాము. మధ్యమధ్య విషయాలు చర్చించేకన్న అప్పుడే చర్చించడం బాగుంటుంది.

*Mr. Speaker*: I am disallowing this motion in view of the statement made by the Hon. Revenue Minister.

*Sri K. Venkata Rao*: Yes, Sir

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

*Test Audit Note on the accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 1957-58 together with the reply of the Corporation*

*Sri N. Sanjeeva Reddy*: Sir I beg to lay on the Table under Section 37 (7) of the State Financial Corporations Act, 1951, 13 copies of the Test Audit Note on the accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 1957-58, together with copies of the replies of the Corporation.

(*Copies placed in the Library)

*Mr. Speaker:* Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: టేబిలుమీద పెట్టినామని చెప్పారు. ఇక్కడ లేదండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: 18 కాపీలే ఉంటే లైబ్రరీలో పెట్టామని చెప్పాను.

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్: ఊరికే ప్రతి తడవ opposition parties వారు పోలు అడుగుతున్నారు 222 వ రూలు క్రిందకు దీనిని మనం ఎందుకు తీసుకోకూడదు? ప్రతిదానికి ఓట్లు లెక్కపెట్టాలంటే కష్టంకదా!

"If in the Speaker's opinion a division is unnecessarily or frivolously claimed, he may call upon the members who challenged the division to rise in their places and may after counting them declare the result of the division."
అని ఉన్నది.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి): ఇప్పుడు మనం చేస్తున్నదికూడా అదే.

మిస్టర్ స్పీకర్: ముఖ్యమైనవాటిమీద వైస్-ఛాన్సలర్ మొదలైన వాటిమీద పోలు తీసుకోవచ్చు. అవసరమైతే పేర్లుకూడ తీసుకోవచ్చు.

*Sri P. Sundarayya*: "Method of taking votes: (1) On the conclusion of the debate on the motion, the Speaker shall put the question to the vote of the Assembly and shall decide it by voices. If the opinion of the Speaker as to the decision of the Assembly is challenged, he shall take the votes of the Assembly by division.

(2) The Speaker shall determine the method of taking votes by division.

(3) The result of a division shall be announced by the Speaker and shall not be challenged.

(4) Before the Speaker has announced the result of a division, he may, if satisfied, that any mistake has been committed in the recording of the votes, allow the same to be corrected.

(5) If, in the Speaker's opinion, a division is unnecessarily or frivolously claimed, he may call upon the members who challenged the division to rise in their places, and may, after counting them, declare the result of the division.

(6) No member is entitled to vote upon any question in which he has a direct pecuniary interest and the vote of any member so entered will be disallowed.

Walk into the 'Ayes' or 'Noes' Lobby: that is the normal division, the normal recording of votes. So, whenever we call for a division, the normal process should take place. However, we are not insisting on many things. But if the speaker feels that we are calling for a division unnecessarily or frivolously, then you need not record the names. There is no other way except asking the members to stand in their seats and count their numbers and record them. Counting the numbers is inevitable, under our Rules. All the names must be recorded, though we are not demanding it, because we are too insignificant at least in the House as compared to the vast majority of the Treasury Benches.

మిస్టర్ స్పీకర్: సరే.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం - జనరల్): అధ్యక్షా! ఓటింగ్ పద్ధతిలో కూడా ఒక సాంప్రదాయము వుంది.

మిస్టర్ స్పీకర్ : నేను వచ్చి 2 సంవత్సరములు అయినది. ఇంతవరకు ఒక సాంప్రదాయ ప్రకారమే నడుస్తోంది. మీ క్రొత్త సాంప్రదాయమేమిటో సెలవివ్వండి.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : పార్లమెంటరీ సాంప్రదాయ ప్రకారం Opposition Leader ముందుగానే తాను press చేసేవి తెల్పటం, వాటికి పోల్ తీసుకోవడం, మిగిలినవి Voice Vote ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. ఆ విధంచా చేస్తే త్వరగా పని పూర్తిచేసుకోవచ్చు. మన పద్ధతి ప్రకారంమైతే 365 రోజులు కూడా చాలవు. అందుచేత ఆ పార్లమెంటరీ సాంప్రదాయాన్ని అనుసరిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ పి. సుందరయ్య : సెలెక్టు కమిటీలో మేము చేసిన reasonable sugestions ను అంగీకరించకుండా మెజారిటీవుందనే ధీమాలో అధికార పక్షం వారు యిష్టంవచ్చునట్లు ప్రవర్తిస్తే, Constitution ప్రకారం మాకు వున్న హక్కును అక్షరాల అమలుజరిపే అధికారం మాకు ఉన్నది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అధ్యక్షా !

"If, in the Speaker's opinion, a division is unnecessarily or frivolously claimed, he may call upon the members who challenged the division to rise in their places, and may, after counting them, declare the result of the division." అని ఉంది.

దీనిప్రకారం అంతే. Count చేయవలసిన అవసరంలేదని, ఛాలెంజి చేసిన వారిని మాత్రమే count చేసి మిగిలినవారు ఎక్కువ మంది ఉన్నారో, తక్కువ మంది వున్నారో మీకు తెలుస్తుంది కనుక మీరు అందరిని count చేయకుండానే result ను announce చేయవచ్చు.

శ్రీ పి. సుందరయ్య : ఛాలెంజి చేసినపుడు అందరిని count చేయాలి. కొందరిని count చేయకపోతే 'O' అవుతుంది. కనుక తప్పక count చేయాలి.

మిస్టర్ స్పీకర్ : నాకు అంతా కనిపిస్తూ వుంటారు కనుక, ఎవరు ఎక్కువగా వుంటారో నాకు తెలుస్తుంది. అంతా నా అభిప్రాయాన్ని నమ్మవలసి వుంటుంది.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, లెక్కపెట్టటానికి కూడా ఎక్కువ time తీసికోవటం లేదు. సభ్యులు లేచి లేవకముందే ఇక్కడ వున్న staff ముందే count చేసేస్తోంది. మీరు announce చేయటం తప్పితే count చేసే అవసరం మీకు లేదు. Count చేయకపోతే, ఓటింగ్‌లు రికార్డు చేయకపోతే, court కు

వెళ్ళే అధికారం వారికు వుంటుంది కాబట్టి count చేయటం మంచిదని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్ : సరే.

## GOVERNMENT BILL

## *The Osmania University Bill, 1958 (As Reported by the Joint Select Committee)*

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, Vice-Chancellor ను ప్రభుత్వ సూచన ప్రకారం నామినేట్ చేయకూడదని నిన్నటినుండి మేము వాదిస్తున్నాము. దానికి గల అనేక కారణాలను మీ ద్వారా మంత్రిగారికి తెలిపాము.

ఎన్నికల విధానం అమలులో వున్న విశ్వవిద్యాలయములు నేడు ఎంత అభివృద్ధిచెందినవి, ప్రపంచములో వాటికి ఏ విధముగా రికగ్నిషన్ యిచ్చినదీ తెలియచేశాము. ఇంతవరకు ఎన్నికల విధానము అమలులోవున్న ఆంధ్రా యూనివర్శిటీ పరువు ప్రతిష్టలకు ఏ విధంగానూ భిన్నము కలుగలేదనే విషయాన్ని విద్యామంత్రిగారు గుర్తించకపోయినా, సెనేటులో వున్నపుడు పట్టాభి రామారావుగారు గుర్తించివుంటారు ఈ నాడు ఎన్నికలవల్ల అంతా తలక్రిందు లవుతుందని భావించి ఆ పద్ధతిని రద్దుచేయడం మంచిదికాదని మీ ద్వారా ప్రభుత్వానికి మరోసారి మనవిచేస్తున్నాను.

సిండికేటు ఇద్దరిని నామినేట్ చేయటము, ఛాన్సలర్ ఒకరిని నామినేట్ చేయటము, ఈ ముగ్గురూ కలిసి ముగ్గురికి తక్కువ కాని పానెల్‌ను ఏర్పరచటం- ఈ పానెల్ ఛాన్సలర్‌కు నచ్చకపోతే మరల త్రిప్పి క్రొత్తవారిని పంపమని కోరటం జరుగుతుంది కనుక ఇప్పుడు ప్రవేశపెడుతున్న విధానము ఎన్నికల, నామినేషనుల పద్ధతికి రాజీమార్గమని చెబుతున్నారు. ఈ రాజీమార్గం ప్రకారం సిండికేటు ఇద్దరిని నామినేట్ చేస్తే వారిద్దరు ఛాన్సలర్‌కు నచ్చకపోతే, వారిని cancel చేయవచ్చు. అందుచేత ఆ అధికారం ఛాన్సలర్‌కు ఇవ్వటం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఎన్నికల మీద విశ్వాసం లేకనే ప్రభుత్వం ఈ క్రొత్త విధానాన్ని అనుసరిస్తున్నది. పంచాయతీలలో గాని, teachers లో గాని - షెడ్యూల్డు కాస్టువారిలో గాని ఎన్నికలు లేక అన్నీ ఛాన్సలర్ ఇష్టప్రకారం చేయటం అనేది మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఈ విధంగా మార్పులు తెస్తూ, ౕ సంవత్సరాలకు మారే ప్రతి కాబినెట్ ఏవో మార్పులు తేవటంవల్ల విద్యార్థులలో అనేక అభిప్రాయములు కలుగుతున్నవి. ఈ విషయాలన్నింటిని ఆలోచించి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంపై గోవిందరాజులు

నాయుడుగారు, రంగనాదరావుగారు కలసి చక్కని రిపోర్టును ఒక దానిని **submit** చేశారు. దానిలో వారు నామినేషనుల పద్ధతి పనికిరాదని, మద్రాసు **pattern** దానికి అనుగుణ్యమైనదని తెలిపారు. ఈ విషయా లన్నింటిని పరిశీలించి ముందు కార్యక్రమానికి పూనుకోవాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం) : అధ్యక్షా, ఇది **elective post** గా వుండాలని, దీనిని అంగీకరించమని **Select Committee** లో చాల ప్రయత్నము చేశాము. ఐనప్పటికి విద్యామంత్రి అంగీకరించలేదు. వారు అపుడు చెప్పిన మామూలు కారణాలే ఇప్పుడు తిరిగి చెప్పుచున్నారు. ఏవో **Political groupings** వుంటాయని, పోటాపోటీలు వస్తాయని యీ **election** లేకుండావుంటే బాగుంటుందని చెప్పుచున్నారు. వెంకటేశ్వర్లుగారు దానికి సమాధానము చెప్పారు. **Nomination** పద్ధతిద్వారానే ఇంకా ఎక్కువ పోటీలు రావడానికి అవకాశముంది. **Election** పద్ధతిద్వారా **Vice-Chancellor** ఏర్పాటు అవిద్యావేత్తలకు వదలిపెట్టినట్లయితే, ఆ విధంగా రావడానికి అవకాశములేదు. సిండికేటు, సెనేటు మెంబర్లు చక్కగా ఆలోచించుకొని, ఎవరు **Vice-Chancellor** గా ఉన్న **University** సక్రమమైన పద్ధతిలో నడుస్తుందని వాండ్లకు విశ్వాసముంటుందో, వారిని పెట్టినట్లయితే అది సవ్యంగా నడువడానికి అవకాశముంటుంది. అది తప్ప వేరే మార్గమే లేదు. ఆ విద్యావేత్తల విశ్వాసములేనిది, యూనివర్శిటీలోవున్న **Teaching staff** కు విశ్వాసములేనిది, అతడు ఎలా సక్రమంగా నిర్వహించగలడో నాకు అర్థముకావటములేదు. కాబట్టి పైనుంచి తీసికొచ్చి వారినెత్తిన రుద్దినట్లయితే ఎప్పటికీ కూడా సవ్యంగా జరగదు. కాబట్టి రుద్దినట్లు కాకుండా వారి ఆమోదానికి వదలిపెట్టినట్లయితే అది సక్రమంగా జరుగుతుంది. అది సరియైన పద్ధతి. అదే ప్రజాస్వామిక పద్ధతి. దానిని అనుసరించాలని చెప్పి యీ సవరణను ఆమోదిస్తారని విశ్వసిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అధ్యక్షా, ఎన్నికల విధానము అసలు లోపభూయిష్టంగావుందన్నారు. పరిణామము బాగా లేకపోవచ్చునన్నారు. బహుశః అట్లా వుండవచ్చును కూడా. కాని నిజానికి మన దేశంలో ప్రజాస్వామ్యము ఒక లేత మొక్క. దానికి నీరు, గాలి, ఎరువు ఎందుకు అందించకూడదు. చుట్టూవున్న దేశాలలో వ్యాపిస్తున్న పరిణామము మనకు తెలుసు. ఈ పరిణామము మనకు ఒక సమస్యగా పరిణమించినది. ఈ సమస్యను మనము పరిష్కరించుకోడానికి ప్రతి నిమిషము ప్రజా జీవితంలో ప్రజాస్వామిక వెలుగును మనము అందించవలసిన అవసరముంది. ఈ అంధకారంలో ప్రస్తుతం ఉన్న అధికారానికి ఆకారంకన్న వికారమే హెచ్చుగా కనబడుతుంది.

ఈ రోజు వున్న పరిస్థితి మనము చూచుకుందాము. ఎన్నికల విధానము బాగులేదని వారుచెప్పారు. ప్రస్తుతము పాలిస్తున్న ప్రభుత్వ విధానమువల్ల కలిగే దుష్ఫలితాలను అన్నింటిని కూడా వారసత్వంక్రింద మూడు తరాలవాండ్లకు చేరునని నేను చెప్పుచున్నాను. ఎందుకంటే ఎవరు ప్రజల దగ్గరకు పోయినప్పటికీ రేపు ప్రొద్దున మీరు కూడా అధికారములోనికి వచ్చినట్లయితే అదే రకంగా చేస్తారేమోనని ప్రశ్న వేయడను ప్రారంభించారు. ప్రస్తుతంవున్న ప్రభుత్వ విధానము చూచి ప్రతివారిమీద కూడా అనుమానము కలుగవచ్చును. తెనాలి రామలింగని పిల్లి, పాల కథవలె ఉంటుంది. ఒక్క విషయము మాత్రం మనవి చేసి విరమిస్తాను. ఒక కథవుంది. భూస్థాపితమైన విక్రమార్కుని గద్దెమీద గొర్రెల కుర్రవాడు కూర్చుంటే వాని బుర్రలో సత్యము, న్యాయము, ధర్మము ప్రవేశించాయట. ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు కూర్చున్నటువంటి కుర్చీ ఖాళీ అయిన తర్వాత కూడా యీ బిల్లులోని అవినీతి, స్వార్థచింతన, ఆదర్శవంచన ఇవన్నీ ప్రజల మనస్సులో ప్రవేశించడానికి వీలువుంది. ఇప్పుడు మీరు సృష్టించిన వాతావరణము ఎంతవరకూ పోతుందో మీరే ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, ఇందులో కొన్ని విషయాలున్నవి. Delhi pattern 1952 లోనే ఢిల్లీలో పెట్టారు. 1954 లో వెంకటేశ్వర విశ్వవిద్యాలయము పెట్టినపుడు ఎందుకు యోచించారుకాదు ? ఇంతకాలము ఎందుకు తీసికొన్నారన్నారు. 1955 లో మరల ప్రభుత్వమువారు కొన్ని amendments తీసుకొచ్చినపుడు ఎందుకు యీ pattern తెచ్చారుకారని ప్రశ్నించారు. ఐతే దానికొక్కటే సమాధానము. 1952లో ఢిల్లీలో పెట్టడము నిశ్చయమే. కాని అది ఎలా పనిచేస్తుందో చూడందే మనము తొందరపడడము మంచిదికాదు. ఇది ఒక కారణం. రెండవది—వారే మాకు చుక్క ఎదురయ్యారు. అపుడు మీ పార్టీ మాతో సమానంగావున్న సంగతి తమకు తెలుసు. ఏ మాట వచ్చినా కొంతవరకు అభ్యుదయకార్యానికి అడ్డుతగిలినమాట నిజమే. అందుకై ఎందుకీ risk తీసికోవడమనే ఉద్దేశంతో మేము మానివేశాము. ఒక్కటే కారణము. ఛాన్సలర్ గవర్నర్ వుండాలని Select Committee లో ఒప్పుకున్నవాండ్లు గభాలున అక్కడ మాకు మెజారిటీ లేదు కదా అని చూచి ఎవరో ఒకరు ఒక "ఛాన్సలర్‌గా Chief Justice వుండాలని" amendment పెట్టేసరికి అటు వోటు చేశారు. వారు చూచినది ఏమిటంటే మా ప్రభుత్వము పడిపోవడం తప్ప మరొక లక్ష్యం వున్నట్లు లేదు. అందుకొరకే ఎందుకీ పద్ధతి

పెట్టడము. ఇంకా కొంతకాలము వేచిచూస్తామనే ఉద్దేశంతో నేవుండిపోయాము. మంచిగా వున్నదికనుక, ఎపుడువడితే అపుడు ప్రజానీకం ఒప్పుకుంటుందికనుక, చేస్తామని ఊరుకున్నమాట వాస్తవమే. 1955లో ఒక amendment తీసికొచ్చి నపుడు కూడా ఏదో ఒక term అయిన తర్వాత కాని ఢిల్లీ యూనివర్శిటీ ఎలా పనిచేస్తుందో తెలియదు కాబట్టి ఆ pattern ను తర్వాత చేసుకునే అభిప్రాయంతో ఆ వేళ వున్న విద్యామంత్రిగారు మూనివుండవచ్చును. Results ను watch చేస్తామనే ఉద్దేశంతోనే ఆగడం జరిగింది. ఇపుడది బాగుం దనుకొన్నాం. దీనిని రాధాకృష్ణన్ పండితులవంటివారు నడిపిస్తునారు. అది సరిగా వుండకపోతే ఆ విద్యావేత్త ఎలా నడిపిస్తారనే అభిప్రాయముతో, తర్వాత దేశ్‌ముఖ్‌లాంటి ప్రముఖ విద్యావేత్త దీనికి అంగీకారము యిచ్చారు కనుక, దీనిని తీసికొచ్చాము. అది ఏదో election కాదని, అది nomination అని అన్నారు. బద్దం యల్లారెడ్డిగారు మాట్లాడుతూ election అయితే బాగుం టుంది అన్నారు. అది nomination కాదని మనవి చేశాను. అది nomination కాదు; election కాదు. మధ్యేమార్గములో వెళ్ళుచున్నాము. ఇది మంచి మార్గమని పెద్దలు నిరూపణ చేసినతర్వాత Educationists ను ఆహ్వాన పద్ధతిలో మీరు దయచేయండి, యీ విశ్వవిద్యాలయానికి మీరు అధ్వర్యము వహించి నడిపించండనే పద్ధతిలో వెళ్ళుతుంది కాని voters divide చేసేపద్ధతి కాదు. ఇంకొక విషయం. Educationists లో Election అనే పద్ధతిపెట్టి రెండు మూడు రకాలుగాచేసి విడగొట్టడము మంచిదికాదనే యోచనకు వచ్చిన తర్వాత యీ పద్ధతి చేయడం జరిగింది. ఇంకొక విషయం. నిన్నగాక మొన్న బెనారస్ యూనివర్శిటీలోని పెద్దల report లోని రెండు విషయాలు చదవడానికి రెండు నిమిషాలు permission యివ్వాలి.

"All the members of the Enquiry Committee have been connected with Universities in one capacity or other.

x x x x

and are staunch supporters of the view-point that the University should be an autonomous body; but this very phrase 'University Autonomy' implies other obligations which are sometimes forgotten. In the very interests of University autonomy, therefore, it would be necessary to remove the canker wherever it exists in the body politic of the University, to purify the administration and so to say bring about a revolution which will never allow the destructive forces to creep in again. It is therefore with a strong sense of our

responsibility and with a great desire to see that the University which was launched with great hopes and which is known all over the world does not slip back into the unfortunate trend as it has in recent years, that most of our recommendations have been made. We may state that we have no intention of trying to make out that there are not very many good elements in the University which have been under depressing and unfavourable circumstances trying to carry on the good work as befits good academicians. To those members of the teaching staff who have stood loyally by their academic standard, we wish to pay our meet of praise; but even as a few unruly and perverse elements could ruin the whole tone of the University, it is necessary to apply remedies which will root out such group politics."

అంతేకాకుండా "We note that the Chancellor and the Pro-Chancellor are to be elected by the Court." Courtఅంటే Senate. మనం Senate అంటాము. వారు Court అంటారు.

"This has resulted in a very great deal of canvassing and naturally persons who ought to be thought of for those posts are most disinclined to accept such an honour. An instance has been brought to our notice where in the time of the previous Vice-Chancellor two eminent persons were suggested for this high office, but the Court turned it down on the ground that it could not well be understood and this was largely due to the predominance of group politics within the Court. We feel that such exalted offices as that of the Chancellor and Pro-Chancellor should not be filled by election by the Court."

Sir, the same principle applies to the Vice-Chancellor also.

ప్రతిపక్షంవారు appointment of Vice-Chancellor గురించి మాట్లాడుతూ "Syndicate చేత ఎన్నిక చేయించకూడదా? ఎందుకు మళ్ళా ముగ్గురు ప్రవీణులు?" అని చెప్పుకువచ్చారు.

మిస్టర్ స్పీకర్ : Senate చేత అంటున్నారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : లేదు. Senate ఒకటి. Syndicate ఒకటి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : Complete గా Syndicate వారికే ఆ అవకాశం యివ్వండి కాని మధ్య యింకొకరు ఎందుకు? అని ప్రతిపక్షసభ్యులు వాదిస్తున్నారు. ఇంతవరకు Vice-Chancellor యొక్క ఎన్నిక Syndicate చేస్తూ వచ్చింది. Experience ను బట్టి ఢిల్లీ యూనివర్శిటీ తన పద్ధతులను మార్చుకొని వుంటుంది. అది మంచిదిగా కనిపిస్తున్నది.

"The appointment of Vice-Chancellor has led to a great deal of comment at all times. This office is to be filled by persons selected from among the panel of at least 3 persons recommended by the Executive Council (Syndicate) unless the Executive Council is so composed that it can avoid group politics and come to right decisions. This at once puts the Vice-Chancellor into a very unfortunate position. If the name has been included by a majority vote as is likely to be the case or if one of those persons who even the minority, the vociferous minority, has been backing is not appointed as vice-chancellor, the person who assumes office is at once heavily handicapped with the result that attempts are made to suggest that there are rival parties, — the Vice-chancellor's party and the party opposed to the Vice-chancellor. This has been the bane of the Benares Hindu University for several years. It would therefore be well for the Vice-chancellor to be selected."

Sir, that is the impression given by Educationists in the country.

మిస్టర్ స్పీకర్ : ఎవరు వ్రాసినది ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : డాక్టరు లక్ష్మణస్వామి మొదలియారుగారు వ్రాశారు. అందులో యితర మెంబర్ల పేర్లు చదువమంటారా ?

మిస్టర్ స్పీకర్ : చదవండి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : డాక్టరు లక్ష్మణస్వామి మొదలియారు, ఛైర్మన్; శ్రీ యం. సి. మహాజన్; డాక్టర్ పి. సుబ్బరాయన్, శ్రీమతి సుచేతా కృపలానీ; శ్రీ యన్. జె. వాడియా సభ్యులు.

అందుచేత యింతకంటె దీర్ఘంగా చెప్పవలసిన అవసరం లేదు. పెద్దల అభిప్రాయాన్ని బట్టి యీనాడు appointment of Vice-Chancellor ను గురించి compromise గా- a happy blending of the two గా - యీ పద్ధతి introduce చేస్తున్నామని మనవిచేస్తున్నాను. వికారంగా ఏదో కనిపిస్తున్నదని శ్రీరామ మూర్తిగారన్నారు. ఆయన యెప్పుడూ యేదో వికారంగానే చెబుతూ వుంటారు. దానికి నేను యేమీ చెప్పనక్కరలేదు. వికారంగా కనిపించేవారిని గురించి నేనేమిచేయను చెప్పండి!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. అధ్యక్షా, దాంట్లో డాక్టర్ సుబ్బరాయన్ గారు minute of dissent వ్రాశారు. అది కూడా కాస్త చదివి వినిపిస్తారేమో!

మిస్టర్ స్పీకర్ : అక్కరలేదు. Whatever he likes, he can read. Whatever he does not want to read, I cannot compel him.

*Mr. Speaker*: The question is :

"For the existing Clause 12, substitute the following: (a) 'The Vice-Chancellor shall be the academic head and the principal elective officer of the University and shall exercise general control over its affairs and he shall be the wholetime officer of the University.

(b) The Vice-Chancellor shall be appointed by the Chancellor from a panel of three names selected by the Senate at a special meeting held for this purpose' ".

The amendment was negatived.

*Sri P. Sundarayya*: I demand a division.

The House then divided.

Ayes: 40 Noes: 86.

The amendment was negatived.

*Sri P. Narsinga Rao (Huzurabad-General)*: I beg to move:

"Delete the proviso to sub-clause (1) of clause 12."

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా, ఈ క్లాజు చాలా derogatory గా వుందని చెప్పవచ్చును. సాధారణంగా Syndicate nominate చేసిన యిద్దరు సభ్యులు, ఛాన్సలరుగారిచే nominate చేయబడిన సభ్యుడు, వీరు ముగ్గురూ విద్యావేత్తలుగను, అనుభవముగలవారుగను, మరియు పెద్ద academicians గానూ వుంటారు. అటువంటివారిచే సూచింపబడిన ముగ్గురిలో నొకరిని select చేసే అధికారము ఛాన్సలర్ గారికి వుండనేవుంది. ఛాన్సలర్ గారు ఆ ముగ్గురిలో ఎవ్వరినీ nominate చేయకుండా త్రిప్పి పంపితే అది ఆ ముగ్గురు వ్యక్తుల integrity నో, లేకపోతే వారి honesty ని, మరియు discretion ను question చేసినట్లే కాగలదు. ఇప్పుడు ప్రభుత్వము అవలంబించబోతున్న election cum nomination పద్ధతికి substitute గా checks and counter checks వుండనేవున్నాయి. ఆ panel of three names నుంచి కూడ select చేయకుండా త్రిప్పి వేయవచ్చనే provision చాలా హాస్యాస్పదంగా వున్నది. కనుక ఈ provision ను delete చేయాలనేది నా amendment యొక్క తాత్పర్యము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు మనవిచేసినట్లు ముగ్గురిపేర్లతో panel ను తయారుచేసిన వ్యక్తులు విద్యావేత్తలు, అనుభవము గలవారు అయివుంటారు. ఆ panel నుంచి కూడ ఎవ్వరినో ఒకరిని select చేయకుండా, ఆ panel ను return చేసే అధికారము ఛాన్సలర్ గారికి యివ్వడమన్నది, యిప్పుడు ఏకోశానైనా ప్రజాస్వామిక మన్నది ఈ బిల్లులో వుంటే దానిని suppress చేసి, ఆ panel ను recommend చేసిన ముగ్గురు విద్యావేత్తల గౌరవమునకు భంగము కలిగించడమే అవుతుంది. అందుచేత ఆ provision ను పూర్తిగా బిల్లునుంచి తొలగించివేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, ఢిల్లీ యూనివర్సిటీలో వున్న provisions, in toto సిలబస్ అయినా మార్చకుండా ఈ బిల్లులో copy చేయబడినది.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు. Copy చేసిన బిల్లు మనము పెట్టుకోవచ్చునా? విద్యార్థులు కాపీలు కొట్టకూడదని పోలీసులను కూడ వినియోగించుచున్నారు. అటువంటప్పుడు విద్యామంత్రిగారు కాపీ గొట్టడము సమర్థనీయమా ?

మిస్టర్ స్పీకర్ : మీరంతా పెద్దలు. మీరంతా Select Committee లో కూర్చొని తయారుచేసినదే ఇది.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, కాపీలు కొట్టవద్దని మేము సెలెక్టు కమిటీలో సూచించినాము. సిండికేటులో వున్న 14 మంది సభ్యులలో 8 మంది సభ్యులు గవర్నరుగారిచే (అంటే ఛాన్సలర్) నామినేట్ చేయబడిన ex-officio మెంబర్లుగా వుంటారు. ఎన్నుకోబడినవారికంటె ఈ ex-officio మెంబర్లు అధికముగా వుంటారు. కాబట్టి యేవిధముగా చూచినా వారిదే మెజారిటీ అవుతుంది. సిండికేటు నామినేట్ చేసిన యిద్దరు సభ్యులు, ఛాన్సలర్ గారిచే నామినేట్ చేయబడిన సభ్యుడు, వీరు ముగ్గురు కలిసి ఒక panel ను తయారుచేసినా ఆ panel లో ఛాన్సలర్ గారికి అంటే మంత్రివర్గమునకు యిష్టములేని వ్యక్తి వుంటే, ఛాన్సలర్ ఆ panel ను veto చేయవచ్చునని వున్నది. ఈ provision అధమాధమమైనదని అనక తప్పదు. ఈ provision లేకపోతే Chancellor గారు ఎవరినయినా తన యిష్టమువచ్చినవారిని ఆ పేనల్‌నుండి Vice-Chancellor గా నామినేట్ చేయవచ్చును. ఆ వ్యక్తి మంత్రివర్గమునకు యిష్టుడు కాకపోవచ్చును. అప్పుడు ఈ provision వారికి ఆయుధముగావుపయోగిస్తుంది. వచ్చిన panel లోనుంచి Vice-Chancellor గా ఒకరిని నామినేట్ చేసినా Chancellor గారిపై నమ్మకము లేదు.

Panel ను తయారుచేసిన ముగ్గురిపైనా నమ్మకములేదు. ఈ ముగ్గురు వ్యక్తులను Selection Commission కు ఎన్నుకున్న Syndicate పైనా నమ్మకములేదు. ఇంత నమ్మకము లేని బ్రతుకు ఎందుకో నాకర్థము కాలేదు. పనికిమాలిన క్లాజును ఇప్పుడు విద్యామంత్రిగారు తెచ్చి, ఈ క్లాజు ప్రకారము తనకు ఇష్టమయిన వారిని Vice-Chancellor గా నియమించే అవకాశము కలిగించుకొనడానికి యిన్ని డొంక మార్గాలు వెదికేకంటె సూటిగా విద్యామంత్రిగారే Vice-Chancellor ను nominate చేయవచ్చనే క్లాజువుంటె చాలా బాగావుండును. ఈ విధంగా చేయకుండా Chancellor మీద, Selection Committee మీద, syndicate మీద విశ్వాసరాహిత్య తీర్మానాలెందుకో నాకర్థము కాలేదు. ఇటువంటి పనికిమాలిన క్లాజునుతెచ్చి, పైపెచ్చు డీలీని ఢిల్లీనుండి కాపీ చేశామని చెప్పుకుంటున్నారు. అందుచేత ఈ provisionను అయినా delete చేయమని నేను విద్యామంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, ఈ provision చాలా ఆలోచించిన తరువాతనే ఈ బిల్లులో పొందుపరచినాము. ఒక్క విషయము తమకు నేను మనవి చేయదలచుకున్నాను. ఎన్నిక అన్నది educationists లో వుండకూడదు. రెండవది exigencies of circumstances అప్పుడప్పుడూ వస్తూ వుంటుదన్న సంగతి తమకు తెలుసును. అవి ఎటువంటివో మనవిచేస్తున్నాను.

Selection Committee ముగ్గురు సభ్యుల panel నొకదానిని పంపిస్తారు. ఆ panel Chancellor గారికి వెళ్లుతుంది. ఆ ముగ్గురికి Chancellor గారు రహస్యముగా వ్రాస్తూ "మీరు యీ Position ను accept చేస్తారా?" అని అడగవచ్చు. వాళ్లు accept చేయకపోవచ్చును. అప్పుడు ప్రొవిజన్ మీద Vice-Chancellorను నియమించాలి ? అందుచేత Chancellor may ask the Selection Committee to give a fresh pannel. ఈవిషయమును కొద్దిగాఆలోచించమని నేను ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఆ ముగ్గురుకూడ ఆ పదవిని అంగీకరించకపోతే ; "అప్పుడు" అని సవరించవలసి ఉంటుంది.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, Suppose ఆ ఒప్పుకున్న వ్యక్తి మరణించినారనుకోండి. అప్పుడేమి చేయాలి ?

శ్రీ పి. సుందరయ్య : మరణిస్తే యింకొకరు వస్తారు.

శ్రీ యస్. బి పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, నేను యిదివరకేచెప్పినాను, exigencies of circumstances చాలా వస్తాయని.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఇంతకూ మన విద్యామంత్రిగారికి ఎన్నుకున్న వ్యక్తులు అవసరములేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, అదికాదు. Exigencies of circumstances చాలా వస్తూవుంటాయి.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఒకవేళ Chancellor గారిచే appoint చేయబడిన వ్యక్తిచస్తే ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, ఈ బిల్లు మేము Delhi University Pattern లో తయారు చేసినాము. Exigencies of cicumstances చాలా వస్తూవుంటవి. వాటన్నింటిని గమనములోనికి తీసుకున్న తరువాతనే ఈ ప్రొవిజన్ వుండాలని అనుకున్నాము.

*Mr. Speaker*: The question is :

"Delete the proviso to sub-clause (1) of clause 12."

The amendment was negatived.

*Sri P. Sundarayya* : I demand a division, Sir.

The House divided.

Ayes : 35 Noes : 76

The amendment was negatived.

*Sri Pillalamarri Venkateswarlu* : Sir, I beg to move:

"For sub-clause (2) of clause 12, substitute the following :

'The Committee referred to in sub-clause (1) shall consist of three persons who will be elected by the Senate' "

*Mr. Speaker* : Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఈకమిటీలో ముగ్గురు Vice-Chancellor ను Select చేయవలసినవారు. వీరు ఏ విధముగా అవతరించాలి అనేది ఈ సవరణ ఉద్దేశము. సెనేటుకు అవకాశమిద్దాం అని మేము చెపుతున్నాము. ఎవరో report వ్రాశారు అన్నారు. అది ఇవ్వమంటే ఇవ్వనన్నారు. మా వాదనను అంగీకరించజాలకపోయినా, యీ కమిటీని ఎలా constitute చేయాలనుకొన్నప్పుడు ఈ ముగ్గురిని Senate ఎన్నుకుంటే బాగుంటుందని మా అభిప్రాయము. మంత్రిగారికి majority వుండడంవల్ల elective principle సాధ్యమయినంత వరకు తొలగించాలని అంగీకరించాడు. కాబట్టి Senate ఎన్నుకొనే అవకాశము యిస్తాము. ఆ విధముగా చేస్తే ఏ అవకతవకలు వుండవని ఈ బిల్లు ద్వారా వచ్చే ప్రమాదాన్ని తగ్గించడానికి ఈ సవరణ ప్రతిపాదిస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇది ఆఖరు ప్రయత్నము. ఇది కూడ త్రోసిపారవేయడమంటే Senate కు అసలు ప్రాణములేకుండా చేయడమన్న మాట. ఆ రోజున పట్టాభిరామారావుగారు చెప్పినదే. "Vice-Chancellor ఎన్నికలో Senate అనేది pictureలో లేకుండాపోతోంది. Senate కు కొంతఅయినా అవకాశముండాలి" అన్నారు. ఇప్పుడు వారిఅంతరాత్మను మార్చుకొన్నప్పటికి Senate కు కొంతఅయినా picture లో అవకాశము ఇవ్వడానికి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఒప్పుకొనము. తగవులు లేకుండా వుండాలి అని నా అభిప్రాయం.

*Mr. Speaker*: The question is:

"For Sub-clause (2) of clause 12, substitute the following:

'The Committee referred to in sub-clause (1) shall consist of three persons who will be elected by the Senate'."

The amendment was negatived.

*Sri Pillalamarri Venkateswarlu*: I demand a division, Sir.

The House divided.

Ayes: 36    Noes: 87

The amendment was negatived.

*Sri B. Yella Reddy*: Sir, I beg to move:

"For sub-clause (2) of clause 12, substitute the following:

'The Committee referred to in sub-clause (1) shall consist of three persons elected by the Syndicate'."

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ బి. ఎల్లారెడ్డి: Senate ఎన్నుకొనడానికి ఒప్పుకొనలేదు. కనీసము Syndicate ఎన్నుకొనే పద్ధతికైనా ఒప్పుకొంటారనే ఆశతో ఇది ప్రతిపాదించడము జరిగింది. రాధాకృష్ణన్ రిపోర్టులో ఈ పద్ధతినే సూచించారు. గొప్ప విద్యావేత్తలయినవారు ఈ రిపోర్టువ్రాస్తే దానిని అంగీకరించని దుస్థితి ఇపుడు ఏర్పడింది. చాల ఆశ్చర్యంగా వుంది. ఇది చాల విపరీతమైన విషయం. "విద్యావేత్తలకు ఎన్నిక హక్కు ఇస్తే వారిలో వారు పోట్లాడుకుంటారు. వ్యతిరేకవర్గాలు చాలా వస్తాయి. చాల విపరీతమైన పరిస్థితులు ఏర్పడతాయి" అని మనం ఈ రోజు తీర్పుయిస్తున్నాము. దీనిని బట్టి ఎన్నిక విద్యావంతులకు కాదు, అది కేవలము పామరులకు మాత్రమే అని అర్థం చేసుకోవలసి వస్తున్నది. దానిని చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థము కాకుండావున్నది. ప్రజలకు, మన శాసనసభ అపహాస్యం పాలుకాకుండా వుండాలంటే దీనిని ఒప్పుకోవాలి. విద్యావంతులకు కూడ ఎన్నిక హక్కు ఇవ్వాలి. కనుక Syndicate

కయినా హక్కు ఇవ్వాలి. Syndicate లో 6 గురు ఎన్నికైనవారు వుంటారు. మిగిలినవారు nominated సభ్యులు వుంటారు. దానిలో విద్యావేత్తలు వుండి ఎక్కువ ఆలోచించడానికి అవకాశముంటుంది కనుక ప్రభుత్వమును ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఇపుడు University autonomy కి చరమగీతి పాడుతున్న మంత్రిగారు చిట్టచివరయినా ఏమయినా చేయడానికి వీలు అవుతుందేమో ఆలోచించగోరుతాను. ఏ యే ప్రమాదాలనుంచి బయట పడడానికి ప్రయత్నించారో ఆ ప్రమాదాలే ప్రభుత్వవిధానంవల్ల సంభవింపవచ్చు. మాటకుముందు ఢిల్లీ యూనివర్శిటీ అంటారు. 6 సంవత్సరములయినా కాలేదు. రాధాకృష్ణన్‌లాంటి వారు అక్కడ కూర్చొని నడుపుతున్నారని వారే చెప్పుతున్నారు. Nomination పద్ధతి అమలుజరిపినట్లయితే ఉస్మానియా యూనివర్శిటీకి వచ్చిన పరిస్థితియే దానికికూడ వచ్చివుండెడిది. ప్రమాదపరిస్థితులకు దారితీసే యీ nomination విధానాన్ని ఎవరెవరో విద్యావేత్తలు చెప్పారని రిపోర్టుచదివారు. దానిమీద commentary కి మేముసిద్ధమే. మావద్ద ఆ కాపీ లేదు. వారు దానిలో వున్న ప్రమాదాన్ని గుర్తించక ఢిల్లీ యూనివర్శిటీ అని అంటూవుంటారు. ఢిల్లీ యూనివర్శిటీని రాధాకృష్ణన్ వంటివారు వుండి నడుపుతున్నంతవరకు ఏమీ ఇబ్బంది లేదు. ఇలాంటి దురవస్థలో వున్నప్పుడు Banares యూనివర్శిటిని కాపాడారు. Personality ని బట్టి నెట్టుకొని పోతున్నారు కాని, యీ proposal రాధాకృష్ణన్‌గారు చేయగలిగారు అనేది చాల పొరపాటు. అందువల్ల యీ distinction మంత్రిగారు దృష్టిలోపెట్టుకొని జాగ్రత్తగా ఆలోచించాలి. యూనివర్శిటీ ఆటానమీ కాపాడుటకు దీనిని మేము అంగీకరించే, maximum compromise గా తీసుకోమని (maximum compromise which we can accept) మంత్రిగారికి తిరిగి విజ్ఞప్తి చేస్తున్నాను. Let us try even this method atleast.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, వెంకటేశ్వర్లుగారు ఎన్నో ఉద్గ్రంథాలు తెచ్చారు. ఇతర దేశాల గ్రంథాలు కూడ వారివద్ద ఉన్నవి. మరి ఈ గ్రంథం తెచ్చుకొనకపోతే, ఆ తప్పు నాదా ? నా వద్ద ఒకటే కాపీ ఉన్నది. అందువల్ల వారికి ఇవ్వలేకపోయాను.

ఇప్పుడు వారు చెప్పిన దాంట్లో - రాధాకృష్ణ పండితులు గొప్పవారని, పెద్దవారని ఒప్పుకొంటున్నారు. ఆయన ఈ పద్ధతి అక్కడ ఆచరణలో పెట్టారని కూడ ఒప్పుకొంటున్నారు. అయితే అది వారి personality వల్ల నిలబడి ఉన్నదని అంటున్నారు. అది ఎంతవరకు విద్యావేత్తలు నమ్ముతారో నాకు

తెలియదు. అక్కడ వారు ఏది ఆచరిస్తున్నారో, అదే యిక్కడ యధాతథంగా పెట్టినామని చెప్పాను. అంతకంటె నేను చెప్పినది వేరే ఏమీ లేదు.

శ్రీ పి. సుందరయ్య: అక్కడ రాధాకృష్ణన్‌గారు ఉన్నారు. ఇక్కడ ఎవరు ఉంటారు?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: ఎవరు ఛాన్సలరయితే వారు ఉంటారు. ఛాన్సలర్ పనికిరాడనే దృక్పథంతో ఉంటే నేను ఏమి చేయగలను?

*Mr. Speaker:* The question is:

For sub-clause (2) of Clause 12, substitute the following:

"The Committee referred to in sub-clause (1) shall consist of three persons elected by the Syndicate.

The amendment was negatived.

A poll was demanded and the House divided.

Ayes: 35    Noes: 79

The amendment was negatived.

*Mr. Speaker:* The question is:

"That Clause 12 do stand part of the Bill."

The motion was adopted.

A poll was demanded and the House divided.

Ayes: 89    Noes: 39

The motion was adopted.

Clause 12 was added to the Bill.

*Clause 13*

*Sri B. Sriramamurti*: Sir, I beg to move:

"For the existing sub-clause (1) of Clause 13, substitute the following:

'The Vice-Chancellor shall hold office for a term of three years and shall be eligible for reappointment for not more than two terms."

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ ఓ. శ్రీరామమూర్తి: అధ్యక్షా, ఆంధ్రా యూనివర్సిటీలో వైస్-ఛాన్సలరు ఎన్నిక మూడు సంవత్సరములకొకసారి జరుగుతూ వచ్చింది. మూడు సంవత్సరముల గడువు యిచ్చినందున ఏవిధమైన అరిష్టము, మాకు కనపడలేదు. ఎలక్షన్సు జరుపుటకు మూడు సంవత్సరముల గడువు యిచ్చి ఇప్పుడు నామినేషన్స్ కాలానికి అయిదు సంవత్సరములు ఎందుకో అర్థం కావడంలేదు. 3 సంవత్సరముల గడువు సవ్యముగానే ఉన్నదని, 5 సంవత్సరములు వద్దని మనవిచేస్తున్నాను. ఇంకా ఈ నామినేషన్ విధానంవల్ల ఒకే మనిషి శాశ్వతంగా ఆ పదవిలో ఉండుటకు అవకాశం ఉన్నది. Any number of times he may be appointed. ఎన్ని మార్లయిన reappoint కావచ్చును. దీనివల్ల వైస్‌ఛాన్సలరు, కేవలం గవర్నమెంటు ఉద్యోగిగా శాశ్వతకాలం తయారవవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. Chancellor కు discretionary power ఉంటుందికదా, సరిగా చేయరా ? అని ప్రశ్నిస్తారు రాధాకృష్ణ పండితుని ఉదాహరణగా తెస్తారు. రాధాకృష్ణ పండితులు ఎన్నిక విధానం మాత్రమే కావాలని కోరారు. Appointment ఎంత మాత్రం పనికిరాదని చెప్పారు. కాని ప్రస్తుతము appoint చేస్తున్నారు కదా అంటారు. అది నిజమే కావచ్చును. ఇక్కడ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడకూడదని మేము ఖండించినా, అది ఏర్పాటయినప్పుడు మా తాలూకు ప్రతినిధులను కూడ కౌన్సిలుకు పంపాము. ఇది ప్రజాస్వామ్యమని మాట్లాడటమే కాదు. అది అమలు చేయుట నేర్చుకొన్న మనుష్యులు, వారి అభిప్రాయాలు ఏవైనప్పటికి ఆచరణలో limitations నిర్ణయం చేసుకుంటారని అర్థం చేసుకోవాలి. ఎన్నికల విధానం నచ్చలేదు అని అంతే కార్యాచరణలో కూడ ఆ మాటకు కట్టుబడి నిరంతరం ఖండిస్తూ ఆందోళన చేస్తూండాలనేది సరైన విధానంకాదు. రాధాకృష్ణన్ పండితునకు ఎన్నికల విధానం కావాలనే అభిప్రాయం ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితులలో తన పరిమితిని పాటిస్తూ, అక్కడ నియామకం చేయటం జరుగుతోంది. కాబట్టి ఆ విషయం గమనించాలి.

ఇంతవరకు ఉన్న 3 సంవత్సరముల period బాగానే ఉన్నది. దానివల్ల ఏమీ నష్టం రాలేదు. ఇప్పుడు కేవలం నామినేషన్ పద్ధతి తెస్తున్నారు. దాని ద్వారా శాశ్వతంగా ఒకే మనిషిని ఉంచే అవకాశం ఉన్నది. శాశ్వతంగా ఉంచుతారా, లేదా అనే ప్రశ్న నాకు అవసరం లేదు. ఆ అవకాశం తీసివేయండి.

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు (చీపురుపల్లి జనరల్): అధ్యక్షా, వైస్-ఛాన్సలర్, కేవలం గవర్నమెంటు నామినేట్ చేసేవ్యక్తి. ఈయన సిండికేట్, సెనేట్‌లయొక్క confidence ఎంతవరకు gain చేయగలుగుతారో పరీక్ష చేయు

లకు మూడు సంవత్సరముల గడువుచాలు. ఆ విధంగా confidence gain చేయకపోతే ఆటానమస్ బాడీఅయిన యూనివర్శిటీకి చాల ప్రమాదస్థితి వస్తుంది. కాబట్టి మూడు సంవత్సరములు చూచిన తరువాత మళ్ళీ కావాలంటే ఆయననే ఉంచవచ్చును. ఆ అవకాశం ఉన్నది. అందువల్ల 5 సంవత్సరములకు, 3 సంవత్సరములని తెచ్చిన యీ సవరణను అంగీకరించమని కోరుచున్నాను.

శ్రీ యస్. బి. పి పట్టాభిరామారావు : ఇది బాగా యోచించే చేశాను. మూడు సంవత్సరాలు అయితే, వైస్-ఛాన్సలర్ సెటిల్ అయి, పనిచేయటానికి ఆ కాలం చాలదు. కనీసం అయిదు సంవత్సరాలు అయినా ఉండాలి. సెలక్టు కమిటీ స్టేజ్‌లో, అంతకుముందు ఎక్స్‌పర్ట్స్ కమిటీ స్టేజ్‌లోకూడ "ఒక టరమా, టూ టరమ్సా, లేక టు టరమ్స్‌దాటి ఇవ్వాలా" అన్న విషయం క్షుణ్ణంగా ఆలోచించి చేశాము. ఎవరో ముగ్గురు పెద్దలకు వేసి, వారిని ఒక నిర్ణయానికి వదలిపెట్టినపుడు, ప్రతి వైస్-ఛాన్సలర్ ఎన్ని టరమ్స్ ఉండాలి, ఎన్ని టరమ్స్ ఉండకూడదు, అన్న విషయాలుకూడా వాళ్ళకు వదలిపెడితే మంచిది. అవసరం కాదనుకొన్నప్పుడు, వారు పంపించే పేనల్‌లో ఆ పేరు ఇన్‌క్లూడ్ చేయరు. ఎక్‌స్ట్రార్డినరీ వైస్-ఛాన్సలర్స్ చాలాకాలం ఉన్నవారుకూడా ఉన్నారు. కట్టమంచి రామలింగారెడ్డిగారు 15 ఏళ్ళు వైస్-ఛాన్సలర్‌గా చేశారు. ఇవాళ మద్రాస్‌లో లక్ష్మణస్వామి మొదలియార్‌గారు 17 ఏళ్ళనుండి ఉన్నారు. ఒక వేళ, ఏదైనా అలాంటి పరిస్థితిలో, 'పెద్దవాళ్ళను' అని పెట్టుకొని, ఆ ఎక్స్‌పర్ట్సు ముగ్గురను యోచనచేసి పెట్టుకొంటే, మనం వారి పవర్‌ను ఎందుకు రెస్ట్రిక్టు చేయాలి? అందుచేత ఆ విషయం వారికి వదలిపెట్టాము. ఇప్పుడు రెండు టరమ్స్ కాదు. ఒక టరమే అయాక ఈయన పనికిరాడని మరొక పేరు వారు రెకమెండ్ చేసినా, మేము అనేది ఏమీలేదు. ఈ ఫ్రీడమ్ వారికి ఉన్నది.

*Mr. Speaker :* The question is :

For the existing sub-clause (1) of clause 13, substitute the following :

"The Vice Chancellor shall hold office for a term of three years and shall be eligible for reappointment for not more than two terms."

The amendment was negatived.

A poll was demanded and the House divided.

Ayes : 39. Noes : 94

The amendment was negatived.

*Mr. Speaker*: Amendment No. 47 does not arise.

*Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move:

"Delete proviso to sub-clause (1) of Clause 13.

*Mr. Speaker*: Amendment moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

"Delete proviso to sub-clause (1) of Clause 13.

The amendment was negatived.

A poll was demanded andthe House divided.

Ayes: 37 Noes: 92

The amendment was negatived.

*Sri Pillalamarri Venkateswarlu:* Sir, I beg to move:

In the proviso to sub-clause (1) of Clause 13, for the words "six months", substitute the words "three months".

*Mr. Speaker:* Amendment moved.

(Pause)

*Mr. Speaker:* The question is:

In the proviso to sub-clause (1) of Clause 13, for the words "six months", substitute the words "three months".

The amendment was negatived.

A poll was demanded and the House divided.

Ayes: 37 Noes: 89

The amendment was negatived.

*Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move:

For sub-clause (2) of Clause 13, substitute the following:

"The Vice-Chancellor shall be paid a salary of Rs. 500 and an allowance of Rs. 150 per mensem."

*Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move:

For sub-clause (2) of Clause 13, substitute the following:

"The Vice-Chancellor shall be paid a salary of Rs. 1000 and an allowance of Rs. 150 per mensem."

*Sri Vavilala Gopalakrishnayya:* Sir. I beg to move:

For sub-clause (2) of Clause 13, substitute the following:

"The Vice-Chancellor shall be paid a salary of Rs. 1000 and an allowance of Rs. 150 per mensem and he shall pay the standard rent or 10 per cent of his salary whichever is higher, if he occupies the house provided by the University."

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, జీతాల విషయంలో ఒక సీలింగ్ అన్నది ఉంచకపోతే చిక్కువస్తుంది. ఈ రోజున నిరాడంబరంగా ఉండాలి, జీవితంలో మార్పు రావాలి అని పైనుంచి క్రిందవరకు జనం చెబుతున్నారు. "ఇంగ్లండు ప్రభుత్వం పోయినా, ఆ సామ్రాజ్యవాదం పోయినా, ప్రభుత్వంలో ఆడంబరం ఎక్కువైంది, ప్రభుత్వం ప్రజలను మర్చిపోతోంది, ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి" అని ప్రజలు అంటున్నారు జీతాల సంగతి వచ్చినపుడు "చాలా భారం అవుతున్నది, ప్రతి తడవా పన్ను వేయాల్సి వస్తున్నది" అని ప్రభుత్వం చెబుతున్నది ఈ రెండింటికి మధ్యేమార్గంగా ఉండగల పరిస్థితి ఏమిటంటె— డెమాక్రసీకి, నామనేషన్‌కు మధ్యేమార్గంగా ఏర్పాటు చేస్తున్నామని మంత్రిగారు అన్నట్లుగా — ప్రజలకుండే ఇబ్బందులకును ఉన్నతమైన ప్రాత సామ్రాజ్యవాదపు ఆడంబరానికిని మధ్యగా ఉండేటట్లు 500 రూపాయలు జీతం నిర్ణయిస్తే చాలా బాగా ఉంటుందని చెబుతున్నాను కరాచీ ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్ తమకు జ్ఞాపకం ఉండే ఉంటాయి. 500 రూపాయలకు మించి ఎవరికీ ఎక్కువ జీతం ఉండరాదని,

ఎవరైన ఎక్స్‌పర్ట్స్ ఉంటే, వారికి ఎక్కువ జీతం ఇమ్మని అనాడు అన్నారు. 500 రూ. లకు మించి ఏ అధికారికి జీతం ఉండకూడదు; కాని ఎవరైనా పెద్ద ఎక్స్‌పర్ట్స్, సైంటిస్ట్స్ ఉంటే వాళ్ళకివ్వవచ్చునని అన్నారు. కాని ఇప్పుడు, వైస్-ఛాన్సలర్ సైంటిఫిక్ ఎక్స్‌పర్ట్ కాడు. ఇదంతా సైంటిస్ట్‌వ్యవహారం కాదు. పైగా యిది డెడ్‌పోస్టు. ఆ నామినేషన్ పద్ధతి ప్రకారం వైస్-చాన్సలర్‌గా ఎవరినైనా నామినేట్ చేయవచ్చును. కేవలం ఎక్స్‌పర్ట్స్‌నే వేయవలసిన అవసరం లేదు. మంత్రిగారి దయ ఉంటే ఆ రోజు ఛాన్సలర్ గారి అనుగ్రహం ఉంటే, (యీ లోగా ఎవరు చెప్పినప్పటికీ ఇబ్బందిలేని పరిస్థితిలో ఆ ముగ్గిరినే గనుక నామినేట్ చేసుకొంటే) ఎవరైనా వైస్-ఛాన్సలర్ కావచ్చు. కాబట్టి వారికి 500 రు. జీతం ఇస్తే సరిపోతుంది. ఆ విధంగా మనం చేయటం ద్వారా, దానిని ఒక ప్రాతిపదికగా తీసికొన్నట్లు అవుతుంది. అందువల్ల 500 రు. జీతంకన్నా ఎక్కువ ఉండకూడదని చెబుతు న్నాను. ఇది ఇవాళ నేను చెబుతున్న విషయం కాదు. "పెద్దవాళ్ళ జీతాలు తగ్గించండి" అని పెద్దలంతా చెబుతున్నారు. మన బడ్జెటులో చూసుకొంటే, అందులో టాప్ హెవీ లోడ్ అవుతున్నది. కాలేజీలలో రోజురోజుకు జీతాలు పెంచేస్తున్నారు. ఎందుచేత పెంచుతున్నారని అడిగితే, "మాకు ఓవర్ రేట్ చార్జెస్ ఎక్కువ అవుతున్నాయి" అని అంటున్నారు. అసలు చార్జెస్ ఎక్కువ అవుతున్నాయని ఎప్పుడూ వాళ్ళు చెప్పటంలేదు. మనం తలమీద బరువు పెట్టు కొంటే, అది బరువుకాక, బరువు తగ్గుతుందా ? కనుక మనం ఆ బరువు తగ్గించ టానికి ప్రయత్నించేస్తే బాగుంటుంది. పోనీ దానిని ఒప్పుకోకపోతే, వెయ్యి రూపాయల జీతం చేయండి. మంత్రులకు కూడ అంతకన్నా ఎక్కువ జీతం లేదు. మంత్రులకన్నా ఎక్కువ జీతం వారికి ఎందుకు ? మంత్రుల దయవల్ల వచ్చే వాళ్ళకు, మంత్రుల జీతాలకన్నా మించిన జీతం ఎందుకు ఉండాలి ? అందువల్ల వారికి వెయ్యి రూపాయలు జీతం ఇవ్వండి. అలెవెన్సు క్రింద 150 రూ. ఇవ్వండి. ఇంటి అద్దె ఎంత ఇవ్వాలనే సమస్య ఉంది. జీతంలో పది పర్సెంటుగాని, లేదా అసలు ఇంటి అద్దెగాని, ఇందులో ఏది తక్కువ మొత్తమో, ఆ మొత్తమును ఇంటి అద్దె ఎలవెన్సుక్రింద ఇమ్మనమని గవర్నమెంటు అంగీకరించిన సవరణ ఉన్నది. నేను ఎక్కువమొత్తం వారికి వస్తున్నదిగనుక ఎక్కువ మొత్తం ఇవ్వమని అన్నాను. ఏమైనా నా సవరణను గవర్నమెంటు ఒప్పుకొంటుందనే విశ్వాసం నాకు లేదు. ఎందు కంటే, వారి అంతరాత్మ ఇప్పుడు కాస్త అప్రత్యక్షంగా ఉన్నది. ఇక్కడ లేదు. అది వేరే ఎక్కడనుంచో అప్పుడప్పుడు అరువుకు వచ్చినపుడు, వస్తూ ఉంటుంది. కావాల్సినపుడు పనిచేస్తూ ఉంటుంది. ఉత్తప్పుడు పనిచేయదు.

అసెంబ్లీలో ఎవరేమిచెప్పినా పనిచేసేటటువంటి అంతరాత్మ మాత్రం కాదు అది. అది ఇంట్లో ఐరన్ సేఫ్‌లో పెట్టబడింది. అందువల్ల మేము దీనిని మీద్వారా ప్రజలకు మనవిచేస్తున్నాము. అంతే. అంతకన్నా, మా మాటలవల్ల ఇక్కడ ప్రయోజనంలేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామరావు : అధ్యక్షా, గోపాలకృష్ణయ్యగారి సవరణనుగురించి నేను చెప్పదగిన సమాధానము ఏమీలేదు. Vice-Chancellor కు జీతము అయిదువందలనో, వెయ్యి అనో నిశ్చితముగ ఇంత అని చెప్పడములేదు. Vice-Chancellor కు 60 సంవత్సరములు వచ్చినను మొదటి ఆశ్రమమే దాట లేదు. ఆ ఆశ్రమము దాటి ఉన్నవారు ఎవరైనా వస్తే జీతములేకుండా ఊరకనే పనిచేస్తే చేయవచ్చు. ఆ పదవిలో పనిచేయటానికి ఒక విధమైన Standard of Education కలిగినవారు రావాలి. అలాంటివారు మన ఇండియాలోనే లేరు. మన ఇండియాలో ఉన్న యూనివర్శిటీలలో Vice-Chancellor గా పనిచేసే వారు రెండు వేల రూపాయలకంటే తక్కువ జీతము తీసుకునేవారు లేనేలేరు. ఇంతవరకు Vice-Chancellor గా పనిచేసిన వారికి రెండు వేల రూపాయల జీతము మన యూనివర్శిటీలలో ఇస్తూ ఉన్నాము. అంత బాధ్యతగల పదవిలో పనిచేయటానికి సుప్రసిద్ధమైన విద్యావేత్త రావాలి. ఆయనకు అన్ని విషయ ములలోను ఆర్థిక చిక్కులు ఉండకూడదు. వారు University Institutions లో examinations ను conduct చేయవలసియున్నది. అది ఎంతో బాధ్యతతో కూడిన విషయము. చులకనగా పరిగణించటానికి వీలులేదు. ఇలాంటి బాధ్యతలు వహించి యూనివర్శిటీవ్యవహారాలు జరుపవలసియున్నదిగనుక high standard of Education ఉన్నవారే ఆ పదవిలో ఉండాలి గనుక అందువలన ఆయనకు రెండు వేలు యివ్వాలని అనుకున్నాము. కాబట్టి జీతమును మార్చటానికి అవకాశము కన్పించడములేదు.

*Mr. Speaker*: The question is:

"For sub-clause (2) of Clause 13, substitute the following:

'The Vice-Chancellor shall be paid a salary of Rs. 500 and an allowance of Rs. 150 per mensem."

The amendment was negatived.

*Sri Vavilala Gopalakrishnayya*: I demand a division, Sir.

The house divided.

Ayes: 34 Noes: 84

The amendment was negatived.

*Mr. Speaker*: The question is:

"For sub-clause (2) of clause 13, substitute the following:

'The Vice-Chancellor shall be paid a salary of Rs. 1000 and an allowance of Rs. 150 per mensem'."

The amendment was negatived.

*Sri Vavilala Gopalakrishnayya*: I demand a division, Sir.

The House divided.

Ayes: 34 Noes: 84

The amendment was negatived.

కాంగ్రెసుపార్టీ ఒక్కటే బాధ్యత వహించవలసివుంటుంది తప్పితే మిగిలిన ఏ ఒక్క పార్టీ కూడా బాధ్యత వహించడానికి సిద్ధంగాలేదనే సంగతి స్పష్టం చేస్తున్నాను కాంగ్రెసుపార్టీకి శక్తిసామర్థ్యాలు ఉన్నాయి, బాధ్యత వహించ గలదనుకోండి. ఈ బిల్లుమీద మొదటినుంచి చివరివరకు ప్రతి క్లాజులో కూడ, ప్రతి సమస్యపైన కూడ మేము డివిజన్ కోరినాము. ఇది కాంగ్రెస్‌పార్టీ చీఫ్ విఫ్ అయిన రంగారెడ్డిగారికి చిలిపితనంగానే వుండవచ్చు, మెజారిటీలో వున్న కాంగ్రెస్ పార్టీకి కూడ చిలిపితనంగానే కనపడవచ్చు. కాని, యీ రికార్డు జాగ్రతగా చదివిన ఏ ఒక్కరైనా సరే మేము ప్రతిపాదించిన, మేము డివిజన్ కోరిన ప్రతి సవరణ వెనుక వున్న విద్యావిషయాన్ని దృష్టిలో పెట్టు కొని నిజాన్ని గ్రహించగలరు. మేము ఏదో డివిజన్‌కోసమే డివిజన్ కోరలేదు. మంత్రిగారు తమ పార్టీకి వున్న మెజారిటీని ఆసరాగా తీసుకొని మేము ఇచ్చిన ప్రతి సవరణను వ్యతిరేకించినప్పుడు ఇక్కడ ప్రతిపక్షమైన — కమ్యూని స్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, ఇతర ప్రజాతంత్రవాదులు, ఇండిపెండెంట్ సభ్యులు—మేమంతా మా పూర్తి అసమ్మతిని డివిజన్ కోరడం ద్వారా తెలియ జేయడం తప్ప మరొకటేమీకాదు. మేము ప్రతి సవరణ విషయంలోనూ, ప్రతి క్లాజులోనూ ఇంచుమించు 100 సార్లు అయినా డివిజన్ కోరియున్నామను కుంటాను. దానికి కారణం మా పూర్తి అసమ్మతిని తెల్పడం తప్ప మరొకటి కాదు. కాంగ్రెసుపార్టీవారు బయటకు వెళ్ళి, యీ విశ్వవిద్యాలయం బిల్లుకు సంబంధించినంతవరకు ప్రతిపక్షాలు బాధ్యతారహితంగా చిలిపితనంగా ప్రవర్తిం చాయని ప్రచారం చేయడానికి సాహసం చేయవచ్చు; ప్రచారం చేయవచ్చు కూడ. నేను యీ విషయం గురించి మరొకసారి స్పష్టంగా చెబుతున్నాను. మేము ప్రతిపక్షపార్టీలవారందరమూ యీ బిల్లును బాధ్యతగా తీసుకొని, శ్రద్ధగా అన్ని విషయాలను పరిశీలించి, బిల్లు యొక్క ప్రతి క్లాజును కూడ విద్యాభివృద్ధిని, విశ్వవిద్యాలయాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, చర్చించి తగువిధంగా సవరణలు ఇచ్చాము. ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయాలను నడపడానికి ఇది నష్టదాయకమైన బిల్లు. ఏటివల్ల విద్యావిధానాన్ని బాగుచేస్తా మనుకోవడం వట్టి భ్రమ తప్పితే మరొకటికాదు. ఇప్పుడున్న విశ్వవిద్యాల యాల నిర్వహణ పద్ధతికి యివి నష్టం కలిగించడానికి మాత్రమే తోడ్పడతాయి. కేవలం పార్టీ రాజకీయాలకు నిలయంగా చేసుకొనే రీతిగా యీ బిల్లు తెచ్చి పెట్టారు తప్ప మరొకటి కాదని స్పష్టంగా తెలుస్తున్నది. మన విశ్వవిద్యాల యాలు పార్టీరాజకీయాలకు ఆలవాలం అవడానికి యీ బిల్లు పునాది వేస్తోంది. ఏనివల్ల మన విద్యావిధానం అన్నిరకాలైన అనర్థకాలకు దారితీస్తుంది తప్ప మరొకటి కాదని మరొకసారి స్పష్టంచేస్తున్నాను.

సెనేటులో మూడవవంతు నామినేటెడ్ మెంబర్స్, సిండికేటులో మూడింట రెండుపాళ్ళు నామినేటెడ్ మెంబర్స్ ఉంటారు. వైస్-ఛాన్సలర్‌ను ఎన్నుకోడంలో, నామినేటెడ్ సభ్యులచేత నామినేట్ చేయబడినవారు తిరిగి నామినేట్ చేసినవారిచే వైస్-ఛాన్సలర్ నామినేట్ చేయబడతాడని చెబుతున్నారు. ఇప్పటికి నాలుగు నామినేషన్స్ అయినాయి. నాలుగు వడపోతలు చేస్తేనేగాని వారికి వైస్-ఛాన్సలర్ పదవిదొరికేటట్లు కనబడడంలేదు. ఇటువంటి పరిస్థితులలో అది ప్రజాతంత్ర విధానానికి పూర్తిగా విరుద్ధమైనది విద్యా విషయంలో ఎన్నికలు పనికిరావు అని మంత్రిగారు చెబుతున్నారు. అక్కడ చదువుకున్నవారు ఓట్ చేస్తారుకదా. టీచర్స్, ప్రొఫెసర్స్, లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్ ఇటువంటి విద్యావేత్తలంతా వున్నటువంటి సెనేటుకు ఎన్నికలకు అధికారం ఇచ్చినట్లయితే పనికిమాలిన వారిని ఎన్నుకొంటారు. విశ్వవిద్యాలయాన్ని నాశనం కావించడానికి దోహదం చేస్తారు అంటే సెనేటు సభ్యులమీద, ప్రొఫెసర్స్‌మీద; ప్రిన్సిపాల్స్‌మీద యీ ప్రభుత్వానికీ, యీ విద్యామంత్రిగారికి ఎంత గౌరవం ఉన్నదో నాకు అర్థంఅవుతోంది. ఒక వేళ అటువంటివారే సెనేటులో వున్నారనే అభిప్రాయం మంత్రిగారికి వుంటే ఆ సెనేటు మెంబరులు టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్స్, ప్రిన్సిపాల్స్ విధ్యావిధానాన్ని ఏ రకంగా అభివృద్ధిచేస్తారని, ఏమూలకంగా అభివృద్ధి అవుతుందని మంత్రిగారు ఊహించగలుగుతున్నారో నాకు అర్థంకావడంలేదు.

ఇదివరకు బ్రిటిషువారు చదువలేనివారికి ఓటు ఎందుకు ? అన్నారు. ఈనాడు విద్యాశాఖా మంత్రిగారు యింకొక అడుగు ముందుకువెళ్ళి చదువుకున్నవారికి గనుక ఓటు యిచ్చి, ఎన్నుకునే హక్కు నిచ్చినట్లయితే మన విశ్వవిద్యాలయాలు, దేశం నాశనమయిపోతాయి అనే కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నారు. ఈ కొత్త సిద్ధాంతం యింతటితో ఆగుతుందో లేదో తెలియదు. విశ్వవిద్యాలయాలలో చదువుకున్నవాళ్ళు, ప్రొపెసర్లకు, ప్రిన్సిపాల్సుకే మేము ఓటు హక్కులేకుండా చేసినప్పుడు మామూలు ప్రజానీకానికి యింక ఓటు హక్కు ఎందుకు; ఈ శాసనసభ యీ గొడవంతా ఎందుకు ? అనే విధంగా నియంతృత్వ సిద్ధాంతాలను ప్రవేశపెట్టే వాతావరణం సృష్టించేందుకు మంత్రిగారు యీ బిల్లును తెస్తున్నారేమో తెలియదు. అంతేకాదు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రజాతంత్రంగా ఎన్నిక జరపడం పోనిచ్చి, చేసిన తప్పును దిద్దుకొనడానికి ఈ విధంగా చేస్తున్నారు. వైస్-ఛాన్సలరుయొక్క **nomination** వలన వచ్చిన ఆందోళనను ఎదుర్కొనడానికి, **nomination** పద్ధతిని మిగిలిన రెండు యూనివర్శిటీలకు వర్తింపజేసేదానికొరకు ప్రయత్నించడం

పరకంగా విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందో మాకు మాత్రం (ప్రతిపక్షాలకు) అర్థంకావడంలేదు.

పదేపదే కేరళ విశ్వవిద్యాలయం గురించి చెప్పారు. కేరళ విశ్వవిద్యాలయపు బిల్లులో యిటువంటి కొన్ని ప్రతిపాదనలు వున్నమాట నిజమే. మొన్న మదరాసులో అక్కడిసభ్యులను కలుసుకొన్నప్పుడు నేనీ విషయం కనుక్కోవడం జరిగింది. "మా బిల్లులో కొన్ని పొరబాట్లు జరిగాయి, వాటినిగురించి పునరాలోచించవలసివున్నది. మేము అధికారంలోకి వచ్చిన తొందరలోనే ఈ బిల్లు ప్రవేశపెట్టవలసివచ్చింది. అందువలన దీనిని మేము సరిగా తయారుచేసివుండక పోవచ్చు. మా పరిస్థితులకు యిది అనుగుణంగా వుంటుందో, లేదో అనుభవం ద్వారా మేము దానిని తిరిగి మార్చుకోవలసి వుంటుంది." అని వారు చెప్పారు. ఆ బిల్లులో పొరపాట్లు లేవని మా పార్టీ యిక్కడ చెప్పడంలేదు. దానిని పునరాలోచించాలని వారు చెబుతున్నారు. కేరళలో వుంది కాబట్టి యీ విధంగా పెడుతున్నాం - ఢిల్లీలో ఉంది కాబట్టి ఇక్కడ పెడుతున్నాం. అనే కారణాలు చెప్పడం అనవసరం. అలా కాకుండా మన విశ్వవిద్యాలయాలను బాగుచేయడానికి ఏరీతిగా చేస్తే బాగుంటుంది? అనేది అన్ని పార్టీలవారు కలసి ఆలోచిస్తే బాగుంటుంది. రెండుపక్షాలకు సిద్ధాంతాల్లో కొంత భేదం వుండవచ్చు. అనేక యితర విషయాలలో భేదం వుండవచ్చు. ఆ విషయాలు అంగీకరిస్తారని మేము అనుకొనడం లేదు. కనీసం చిన్నచిన్న సవరణలు కూడ అంగీకరించకుండా "మాకు మెజారిటీ వుంది - యిష్టం వచ్చినట్లు చేస్తాం" అనే దృక్పథంతో ఆలోచించడం మంచిదికాదు. మేము **nominate** చేసిన వైస్-ఛాన్సిలరుకు అదేరకంగా **nominate** చేసే హక్కు ఇవ్వడాన్ని మాచేతుల్లోనే పెట్టుకోవాలి, అనే దృష్టితో యీ బిల్లు తీసుకోవడం జరిగింది. ప్రజాతంత్రవ్యతిరేకమైన, విద్యావిధానానికి భంగకరమైనయీ బిల్లులో ముఖ్యం అనుకున్న ప్రతి అంశానికి సవరణలు ఇవ్వడం జరిగింది. అనేక సవరణలు యిచ్చాము. ఒకటి కాకపోతే ఒకటి అయినా అంగీకరిస్తే, కొంతవరకైనా మెరుగవుతుందనే వుద్దేశంతో 137 సవరణలు యివ్వడం జరిగింది. ఊరికే సరదాకోసం యివ్వలేదు. ఛీఫ్ విప్ రంగారెడ్డిగారికి మాత్రం మేముచేసేది చిలిపితనంగా వుంటోంది. ఆవిధంగా అయితే - కాంగ్రెసు చేసేది కొంటెతనంగాను, పిల్లచేష్టలుగాను వుంటున్నదని నేను చెబుతున్నాను

శ్రీ కె. వెంకటరావు : **Amendments** గురించికాదు. డివిజనును గురించి వారావిధంగా అన్నారు

***Mr. Speaker*** **: Not necessary.**

శ్రీ పి. సుందరయ్య: మా సవరణలు ముఖ్యమైనవని మేము ప్రతి దానికి డివిజను కోరాము. వారి దృష్టిలో మావన్నీ చిలిపి సవరణలు. విశ్వ విద్యాలయాల అభివృద్ధికొరకు మేము చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. నిరంకుశ ఛాయలు ప్రతిబింబిస్తున్న, నియంతృత్వ ధోరణిలో ప్రవేశపెడుతున్న ఈ బిల్లుకు మేము పూర్తిగా వ్యతిరేకించక తప్పదు. మాకు యింకొక మార్గంలేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చేసిన ప్రసంగాన్ని కడు శ్రద్ధతో విన్నాను. పెద్దలు 'ఇంటగెలిచి రచ్చగెలవ' మన్నారు. వారు కేరళ చేసిన దానిని సమర్థించడానికి ప్రయత్నించారు. ఆ బిల్లును గురించి నేనేమీ ఆక్షేపించడంలేదు. India లో సత్సాంప్రదాయా లతోకూడిన విశ్వవిద్యాలయాల నిబంధనలన్నీ యోచనచేసే వారక్కడ పెట్టారని నేననుకొంటున్నాను. వారు చేసింది తప్పు అని నేను అనడంలేదు. నిన్నవారు చేశారు. మేము యివాళ మా విశ్వవిద్యాలయాలను కట్టుదిట్టం చేసుకొని, సరియైన స్థాయిలో పెంచుకోవాలని అనుకుని, అన్నిచోట్లనుండి మంచినే తీసుకున్నాం అని మనవిచేస్తున్నాను. ఈనాడు ఏఏ విశ్వవిద్యాలయాలలో అయితే మంచి సాంప్రదాయాలున్నాయో, వాటన్నింటిని మన బిల్లులలో పెట్టుకున్నాం. అది చట్టం కాబోతోంది. అయితే మంత్రిగారు దీనిని సంకుచిత దృష్టితో, నిరంకుశత్వంతో చేశారని అరోపించడంలో నాకేమీ అర్థంకనబడడం లేదు, కేరళలో వారేదృష్టితో చేశారో, మేముకూడా ఆ దృష్టితోనే యిది చేశాం. విశ్వవిద్యాలయాలస్థాయి పెరగాలి. విశ్వవిద్యాలయాలలో ఈనాడున్న defects అన్నీ తీర్చి మనం సరిచేసుకోవాలి. ఈ దృష్టితోనే ఈ బిల్లు తీసుకు రావడం జరిగిందని మనవిజేస్తున్నాను.

అధ్యక్షా! మళ్ళీ ఉదహరిస్తున్నందుకు తమరు క్షమించాలి. సుప్రసిద్ధ విద్యావేత్త లక్ష్మణస్వామి ముదలియార్‌గారు చెప్పిన విషయాలలో రెండు ముక్కలు చదువుతాను.

"The enquiry has revealed in no uncertain terms that the greatest menace to the proper functioning of the University is not the student population (Notice Sir, it is not the student population), but the teacher-politicians and the groups, particularly the dominant section in this University."

అది avoid చేయాలని మా అభిప్రాయం. (interruption) లేకపోతే— రెండు పక్షాల క్రింద teachers ను విడగొట్టి ఒకపక్షం మేము పట్టుకుంటాము.

యింకో పక్షాన్ని మీరు పట్టుకోండి; అక్కడ కవ్వం పెట్టి చిలుకుదామని కాదు మా అభిప్రాయం.

శ్రీ పి. సుందరయ్య : ఒకే పక్షం వుండాలనేగా మీ వుద్దేశం!

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : Educationists అంతా politicians గాకుండా educationists గా వుండాలనే మా అభిప్రాయం.

"The Banares Hindu University Teachers' Association, the University Old Boys' Association, the Banares Hindu University Union and the University Code which, in turn, sends four or five members to the Executive Council and who gather round them some of the Principals of the Colleges and thus acquire very dominant voice in the Executive Council make it impossible for the Vice-Chancellor to effect any changes or reforms and force the Vice-Chancellor to play to their tune."

This is what is happening in other Universities. We want to avoid it. We do not want the false steps that have been responsible for the present position of the Banares University, which is such a famous University, to happen here. So, I would say, Sir, that with the best of intentions and to the best of our conscience, this Government has acted with one voice and the Congress party has completely supported this measure. I am sure, this Bill is in the interest of the people, in the interest of the growing students and in the interest of the University.

Thank you.

శ్రీ పి. వరసింగరావు : On a point of order, Sir. ఈబిల్లును గురించి క్లాజువారీ చర్చలో ఒకటి, రెండు amendments అంగీకరించడం జరిగింది....

మిస్టర్ స్పీకర్ : Point of order ఏమిటో చెప్పండి.

శ్రీ పి. వరసింగరావు : అందువలన యీ third reading ను వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

*Mr. Speaker:* Please sit down. Unless the Speaker allows, you can't speak.

శ్రీ పి. నరసింగరావు : అసెంబ్లీ రూల్సులో "If any amendment be made when a Bill is submitted clause by clause, any member may object to the Bill being read a third time and such objection..."

మిస్టర్ స్పీకర్ : Unless the Speaker in exercise of the power to suspend this provision disallows the objection. అదే. (నవ్వు)

శ్రీ పి. నరసింగరావు : ఆ విషయం నాకు తెలుసు. ఇది చాలా ముఖ్యమైన బిల్లు గనుక కనీసం ప్రతిపక్ష నాయకులు మాట్లాడే దానికి అవకాశం యిస్తారని point of order raise చేశాను.

మిస్టర్ స్పీకర్ : It is not fair. Leader of the Opposition అందరి తరఫునా మాట్లాడినారు, చాలా టైము యివ్వడం జరిగింది. ఎన్ని పోలింగ్సు యివ్వమన్నా యిచ్చాను. మీరుకూడా తోచినది చెప్పారు. It is not fair. I have been fair to you; I sympathise with you.

The question is:

"That the Osmania University Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a third time and passed."

The motion was adopted.

*Sri P. Sundarayya*: I demand a division, Sir.

The House divided.

Ayes: 64 Noes: 35

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ : మళ్ళీ మధ్యాహ్నం 4 గంటలకు సమావేశమౌదాము.

శ్రీ కె. సుబ్బారావు : ఈ పొద్దు రాత్రి Session పెడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : నాలుగు గంటలనుంచి కూర్చుందాము, ఎంతసేపు పడుతుందో.

శ్రీ కె. సుబ్బారావు : రాత్రి అంతా కూర్చోవచ్చు. ఉదయంనుంచీ ఇక్కడ పదు గంటలు కూర్చోవడ మైపోయింది. కనుక ఎనిమిది గంటలనుంచి 12 గంటల వరకు పెడితే బాగుంటుంది.

శ్రీ జె. వి. ముత్యాలరావు : ఈ రోజున దేశంమొత్తంమీద ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ఉన్న ప్రతిపక్షం వారు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ record break చేశారు. అందుకని వారిని నేను అభినందిస్తున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి : ప్రభుత్వం కూడా record break చేసింది.

*Mr. Speaker* : The House now stands adjourned till 4.00 p.m.

The House then adjourned to meet again at Four of the Clock.

The House re-assembled at Four of the clock

(*Mr. Speaker in the Chair*)

## THE ANDHRA UNIVERSITY (ANDHR PRADESH AMENDMENT) BILL, 1958 (AS REPORTED BY THE JOINT SELECT COMMITTEE)

*Sri S. B. P. Pattabhi Rama Rao* : Sir, I beg to move :

"That the Andhra University (Andhra Pradesh Amendment) Bill 1958 (as reported by the Jont Select Committee) be read a second time."

*Mr. Speaker*: Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ ఆంధ్ర యూనివర్శిటి అమెండుమెంటు బిల్లు మన అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు యూనివర్శిటీ వారి అభిప్రాయాలను కూడ అడిగారు. ప్రధానంగా ఈ మూడింటికి uniformity అవసరమా అనే ప్రశ్న ఉదయించినప్పుడు, "uniformity అక్కర లేకుండానే దానిని అమలుచేయవచ్చు" అని ఆంధ్ర యూనివర్శిటి ఒక తీర్మానం ద్వారా—"Resolved that there is no need nor it is desirable to have a uniform constitution for the three Universities in the State, although there is need for academic co-ordination." అని తెలియపరచింది.

ఆ విషయం పట్టాభిరామారావుగారికి జ్ఞాపకం ఉంటుంది అనుకుంటాను ! కాని "The Senate is of the view that a uniform constitution for all Universities or for each type of University is not desirable and that the constitution should be framed with reference to local conditions and traditions built up but that the academic element may be strengthened."

అని ఈ రోజున చెప్పారు. Academic Element ను strengthen చేయుడం తప్పితే, యూనివర్శిటీల constitution అంతా ఒకే మాదిరిగా వుండ నవసరములేదన్నారు. Academic Element ని strengthen చేయడం అంటే యిక్కడ యూనివర్శిటీలో ఉండే కోర్సులు, అక్కడ యూనివర్శిటీలలో ఉండే కోర్సులు అన్నిటిని ఒకే పద్ధతిలో ఉంచాలి. అలా ఉంచకపోతే విద్యార్థులకు

నష్టం కలుగుతుంది. రాధాకృష్ణగారి రిపోర్టును ఉదహరించారు. మేము కూడ ఉదహరిస్తున్నాము. మొట్టమొదట యిచ్చిన రిపోర్టులో సర్వీస్ కమీషన్‌వారు, వైస్-ఛాన్సలర్‌ను appoint చేస్తే బాగుంటుందేమో అనే సలహా వస్తే దాని గురించి ఈ విధంగా చెప్పారు.

"After careful consideration, we reject this idea, i.e., appointment of Vice-Chancellor by the Public Service Commission, feeling in the first place, that a Vice-Chancellor, for whose appointment, the University is responsible, will find it easier to gain the respect and confidence of his colleagues; and secondly, that it is really a part of a University's duty to learn how to choose its own Vice- Chancellor wisely and that therefore to deprive it of this duty would be a counsel of despair."

ఇప్పుడు University Bill లో మార్పులు తీసుకొని రావాలని చెబుతూ మంత్రిగారు Benares University యొక్క పరిస్థితినిగురించి ఒక paragraph చదివారు. వారు తమహస్తాలతోనే ఆంధ్రయూనివర్సిటీని పెంచామనీ, అభివృద్ధి చేశామనీచెబుతున్నారు. అక్కడ ఇప్పటివరకూ కూడ ఎన్నికలపద్ధతే అమలులో వుంది. ఆ ఎన్నికలలో ఎన్ని రాజకీయ తంత్రాలు వుపయోగించినప్పటికీ రాధాకృష్ణన్, సి. ఆర్. రెడ్డి, కృష్ణాగార్లవంటి outstanding personalities గెలుపొందటం జరిగింది. ఈ విశ్వవిద్యాలయంలో. లక్కరాజు సుబ్బారావు గారు చాలా ప్రధానపాత్ర వహిస్తున్న సంగతి అందరికీ తెలిసినదే. Uniformity గురించి మీ అభిప్రాయమేమిటని అడిగితే వారు ఈ విధంగా చెప్పారు.

"Sri Subbarao informed Mr. Rao that the object of the Bill in question was to bring uniformity in the constitution of the three Bills. x x x My hands are tied up. As soon as I received the Bill from the Secretary to Government, I was asked to keep the proceedings of the Committee confidential. I would rather give the opinion of the present Education Minister expressed in the year 1950 when the same question was raised."

* * *

"That was a resolution put forward by him and the Senate accepted it in toto. So the question of having a uniform constitution for all the Universities was discussed in the Senate threadbare about 7 years

back. It is left to you to consider whether we would have a uniform constitution or not."

* * *

Here he read some portions, as I have already read.

* * *

"8 years have passed since then. The Annamalai and Andhra University Acts were different from the Madras University Act but all the three Universities in the composite Madras State were functioning freely under one Government and the question of having a uniform constitution for the three Universities did not arise then. So, as I happened to be a member of the Special Committee, I leave it to the House to come to its own conclusion."

Integrity ని, వ్యక్తిత్వాన్ని maintain చెయ్యటానికి ఇప్పుడున్న Constitution ప్రకారమే వ్యవహారం జరగాలని వారు చెప్పారు. Experts గా చేసుకొన్న Committee లో వారు సభ్యులని అందరికీ తెలుసు. 35 సంవత్సరాలనుండి ఏ చిక్కూ లేకుండా democracy తో పెరిగి Science లో అంతర్జాతీయంగా ఎంతో అభివృద్ధిచెంది విజ్ఞానంలో, జాతీయ ఉద్యమంలో, ముందుగా ఉన్న Andhra University ని గొంతు పిసికి చంపే ప్రయత్నం చేయవద్దనీ, ఏకాధిపత్యంగా, నియంతృత్వంగా తమ విధానాన్ని అమలు జరుపవద్దనీ, ఉన్న విషయాలను శ్రద్ధగా ఆలోచించమనీ, దయాపూర్వకంగా, వినయపూర్వకంగా విద్యామంత్రిగారిని ప్రార్థిస్తున్నాను.

రంగారెడ్డిగారు ముందు democratic sentiments కావాలని కోరిన తరువాత, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పద్ధతిలోనైనా చేయమని కోరారు. వారిని సంతృప్తిపరచటానికి Constitution లో మార్పు తీసుకొనిరావటం జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సంబంధించి ఏమీ లేకపోయినా "పక్కనే శిక్షా ఉన్నావుగనుక నీముక్కు కూడా కోస్తాను" అన్నపద్ధతిలో దానిని కూడా నాశనంచేయటానికి ప్రయత్నిస్తున్నారు. Academic Qualifications లో ఉన్నతస్థాయిలో నున్న ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గొంతుపిసికి చంపవద్దనీ దానిలోవున్న elements ని హరించవద్దనీ దయచేసి ఈ ఒక్క University నైనా తమ కబంధహస్తాలనుండి వదలమని పట్టాభిరామారావుగారిని ప్రార్థిస్తూ ఈ బిల్లును oppose చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రాజేశ్వరరావు : అధ్యక్షా! ఉదయం బిల్లులో ఆమోదించని విషయాలను ఇప్పుడు ఈ బిల్లులో మంత్రిగారు అంగీకరిస్తారనే విశ్వాసం నాకు లేకపోయినా మరోసారి వారిని అంగీకరించమని కోరక తప్పటంలేదు.

ఒక్కొక్క University కి ఒక్కొక్క tradition ఉన్నది. ఈనాడు వాటికి భంగంకలుగకుండా వాటి గౌరవాన్ని నిలుపుతారనే ఆశతో ఈ విషయాలను వారిదృష్టికి తీసుకొనివస్తున్నాను.

పంచాయితీ బోర్డులనుండి, మున్సిపాలిటీలనుండి ఎన్నుకోబడే ప్రతినిధుల విషయంలో రాష్ట్రమంతటా ఒకే విధానాన్ని అవలంబించాలని పొద్దున చెప్పాను. మరలా అదే విషయాన్ని మరోసారి మంత్రిగారికి చెపుతున్నాను.

Honorary Degrees ఇచ్చేవిషయంలో Principal Act, Section 16 లో Senate కి అధికార మివ్వబడింది. ఇప్పుడు దానిని మార్చకుండానే Syndicate కి కూడా ఆఅధికారాన్నే ఇస్తున్నారు. Senate తో సంప్రదించకుండానే Syndicate motion మీద Honorary Degree ఇవ్వాలని Vice-Chancellor, Chancellor కి సిఫారసు చెయ్యవచ్చు. అంటే ఒకే అధికారాన్ని two bodies independent గా ఉపయోగించటానికి అవకాశం ఏర్పడుతున్నది. మిగతా విశ్వవిద్యాలయాల బిల్లులలో Section 16 లో "Senate is the Supreme Governing body of the University" అని స్పష్టంగా వ్రాశారు. గౌరవంగా ఈ Degree ని ఇవ్వాలని అనుకొన్నప్పుడు, ఆ విషయాన్ని గురించి సెనేటులో పది మంది కలిసి discuss చేస్తే, ఆ వ్యక్తికి గౌరవం దక్కుతుందనే ఉద్దేశంతో Syndicate కే ఆ అధికారాన్ని ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. అదే నిజమైతే ఆ అధికారాన్ని Senate నుండి తీసివేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Annual Reports విషయంలోనూ, Financial Estimates విషయంలోనూ, Senate కి ముఖ్యమైన powers వున్నాయి. ఆ powers ప్రకారం Syndicate, Annual Report ని తయారుచేసి Senate కి పంపితే, Senate వాటిని పరిశీలించి, Resolutions pass చేసి, వాటిని తిరిగి Syndicate కి, Chancellor కి పంపించాలి. ఆ Resolutions ప్రకారం Syndicate వారు action తీసుకొని, ఏ action తీసుకొన్నదీ Senate వారికి report చెయ్యాలి. ఇప్పుడు ఆ రెండు powers ను Senate నుండి తీసివేయడం జరిగింది. Financial Estimates విషయంలో Government కి inform చేస్తే చాలనీ, Annual Reports ను గురించి ప్రభుత్వానికీ, Senate కి information పంపిస్తే చాలని చెప్పబడింది. ఇటువంటి పరిస్థితులలో Senate వుండవలసిన అవసరమేమిటో

నాకు తెలియటంలేదు. ఆ రోజులలో ఉండే Legislative Council మాదిరి గానే నేటి Senates ను రూపొందించారు. ఈ పరిస్థితులలో Senate ని రద్దు చేస్తే కొంత నష్టం అయినా మిగులుతుందని మనవి చేస్తున్నాను.

ఇదివరకు Senate లో Chief Languages కి representation వుండేది. ఇప్పుడు అది లేదు. ఈ Chief Languages కు కనీసం Academic Council లో కూడా representation లేదు. Academic Council నామినేట్ చేయవలసిన 20 మందిని nominate చేయటానికి బదులు ఆ సంఖ్యను పదిహేనుకు తగ్గించి దానిలో Chief Language కి, Oriental Language కి representation లేకుండా చేశారు. హరిజనులకు సంబంధించినంతవరకూ, యిదివరకు నలుగురికి representations వుంటే, ఇప్పుడు ముగ్గురికే ఇచ్చారు. గోపాలరెడ్డి గారి time లో ప్రాతినిధ్యాన్ని మూడు నుండి నలుగురికి పెంచారు. Syndicate లో కూడా మాకు ప్రాతినిధ్యం ఇవ్వమని కోరాము. ఏ Highest Academic Bodies లో కూడా హరిజనులకు ప్రత్యేక representation లేదు కాబట్టి మన యూనివర్సిటీ సిండికేటులోమాత్రం అలా ఇవ్వడం మంచిదికాదని వారు చెప్పారు. మేము అంగీకరించాము. మన constitution ప్రకారం హరిజనులకు Cabinet లో ప్రత్యేక స్థానం ఇవ్వాలని లేకపోయినా అన్ని రాష్ట్రాల Cabinet ల లోనూ వారికి స్థానాలు ఇవ్వబడుతూనేవున్నవి గనుక బిల్లులో హరిజనులకు సిండికేటులో ప్రాతినిధ్యం ఇవ్వాలనే statutory provision ను create చెయ్యకపోయినా, సత్సాంప్రదాయాలను పురస్కరించుకొని హరిజనులకు తప్పక ప్రాతినిధ్యం ఇవ్వటానికి ప్రయత్నం చేస్తామన్ని ఆనాటి ముఖ్యమంత్రి, విద్యామంత్రి అయిన గోపాలరెడ్డిగారు చెప్పారు. వారి అభిప్రాయాన్ని ఈ ప్రభుత్వం పాటిస్తుందనే విశ్వాసం మాకుంది. ప్రొద్దున వచ్చిన బిల్లులో యిలా చెయ్యలేదు కాబట్టి యీ బిల్లులోను చేయకూడదనే ఉద్దేశాన్ని మంత్రి గారు పెట్టుకోకుండా, Annual Reports, Financial Estimates విషయాలలో Senate కి ఇదివరకు వున్న అధికారాలను అలాగేఉంచే విషయంలోనూ, హరిజనులకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలోనూ, Chief Language కి సెనేటు, అకడమిక్ కౌన్సిల్సులో representation ఇచ్చే విషయంలోనూ ప్రస్తుతం వున్న ప్రాతినిధ్యాన్ని ఎక్కువ చెయ్యకపోయినా తగ్గించకుండా వుంటారని, అందుకు తగిన విధంగా ఈ బిల్లును రూపొందిస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

*శ్రీ బి. వి. శివయ్య: అధ్యక్షా, స్థానిక సంస్థలకు representation యివ్వడము గురించి ఆంధ్ర యూనివర్సిటీ చట్టంలో కూడా వున్నది.

యం. యల్. ఎ. ల Constituency నుంచి వచ్చినవారు యం. యల్. ఎ. లై వుండాలి. కౌన్సిల్ నుంచి వచ్చినవారు దాని సభ్యులుగానే వుండాలి. Registered Graduates Constituency నుంచి వచ్చినవారు Registered Graduate అయి వుండాలి. కానిజిల్లా స్థానిక సంస్థల విషయంలో మాత్రము స్థానిక సంస్థల సభ్యులు Graduates గా ఉండనవసరంలేదు. కావున స్థానిక సంస్థలనుంచి ఎన్నుకొనేటపుడు స్థానిక సంస్థల సభ్యులనే ఎన్నుకోడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను. తర్వాత రెండవ విషయం ఏమిటంటే, రాజేశ్వరరావుగారు చెప్పినదానిలో ఒక ముఖ్యసమస్య ఉన్నది. Senate is the supreme body of the University అని ఒప్పుకొన్నపుడు Senate కు వున్న అధికారమే Syndicate కు యీ కొత్త బిల్లులో యిచ్చారు.

అదేవిధమైన అధికారం Senate కు వున్నది. ఇద్దరికి ఆ విధమైనఅధికారాలున్నపుడు Syndicate ఏ విధంగా recommed చేసినప్పటికి Senate "మేము కదా supreme body" అని ఇంకొక విధంగా తలచడానికి అవకాశమున్నది. అలాంటిది రాకుండా వుండడానికి "with the concurrence of the Senate" అనేది పెట్టినట్లయితే బాగుంటుంది. ఈ తీర్మానము ఓగిపోతుందన్న భయము వుండనవసరములేదు. కావున ఆ ఉభయ సంస్థలు అంగీకరిచే విధముగా ఉండాలి. Uniformity నిమిత్తమే యీ సవరణ బిల్లు తీసికొని వచ్చినట్లు కనబడుచున్నది. అందువల్ల కనీసము 'with concurrence of the Senate' అనేమాట దానిలో చేర్చినట్లయితే Degrees ను confer చేసేటపుడు యీ తీర్మానానికి అనుకూలంగా చేసినవారమౌతాము. ఈ విధంగా రెంటికి మధ్య gulf ఉండదని నేనీ సందర్భములో మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ యమ్. సత్యనారాయణరాజు : అధ్యక్షా! 1926 వ సంవత్సరములో చట్టం పాసై రమారమి 32 సంవత్సరములనుంచి అతి దివ్యంగా నడుస్తున్న యీ University ని ఒక నియంతృత్వ విధానంతో మార్చడానికి ప్రభుత్వం సిద్ధపడింది. కాని మార్చడానికి ఏమి కారణము కనబడలేదు. అప్పటినుంచి కూడా బాగా విలసిల్లుచుండిన యీ ఆంధ్రా యూనివర్శిటీయొక్క చట్టాన్ని యీనాడు మార్చడానికి కారణం ఏమిటి? వారు చెప్పినదానినిబట్టి ఢిల్లీ University, ప్రక్కనవున్న Kerala University లను బట్టి దీని పద్ధతిని మారుస్తున్నామని అన్నారు. మార్చవచ్చును. మార్చవలసిందే. ఎపుడు ? ప్రస్తుతము అమలులోవున్న Act వల్ల పురోగమనము లేకపోతే మార్చవలసిందే. అటువంటి కారణమేమి లేకుండా కేవలము Osmania University ని దృష్టిలో పెట్టుకొని

బాగా నడుస్తున్నటువంటి University ని కత్తిరించడమనేది చాల అసందర్భము. అది ఆలోచవలసిన విషయం కాదు. వారు చెప్పే సాకు ఒక్కటే. వేంకటేశ్వర యూనివర్సిటీని మార్చి, దానితో సమానంగా ఉస్మానియా యూనివర్శిటీని మారుస్తూ దానితో సమానంగా ఆంధ్ర యూనివర్సిటీని కత్తిరిస్తామని చెప్పడము ఏమీంసు సమంజసంగా లేదు. కాని ఆంధ్రులకు ఒక సుసాంప్రదాయం వుంది. మనకొక చరిత్ర వున్నది. మనమొకరిని కాపీ చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే జాతీయ ఉద్యమంలో నైతేనేమి, ఖద్దరు ఉత్పత్తిలో నైతేనేమి దేనిలో చూచినా ఆంధ్రులకు ఒక సుసాంప్రదాయం వుంది. అనగా ముందు మనము అడుగు వేయడం, ఇంకొకరిని మన వెనుక నడిపించుకోవడం జరుగుచున్నది. కాని ఒకరిని చూచి మనము కాపీ చేసుకొనే పద్ధతి ఇప్పటివరకూ లేదు. అదేవిధంగా మన ఆంధ్రరాష్ట్రం సాధించుకోవడంలో కూడా మనముచేసిన త్యాగాన్నిబట్టి మనకొక ఔన్నత్యం వుంది. కాని ఇంకొక యూనివర్సిటీ బిల్లును కాపీ చేయడం తిరోగమనానికి దారితీస్తుంది. ఆ సుసాంప్రదాయాన్ని అనుసరించకపోవడము చాల విచారకరము. దీనిని మార్చుటలో ప్రజాస్వామికానికి విరుద్ధము లేదని దానికి ఏవో కొన్ని సాకులు చెప్పుచున్నారు. పంచాయితీబోర్డు Presidents కు మునిసిపల్ కౌన్సిల్ మెంబర్లకు దానిలో ప్రాతినిధ్యము యిస్తున్నామన్నారు. అసలు విద్యావేత్తలు విజ్ఞానవంతులు Syndicate లోను Senate లోను vote చేసే Election పద్ధతి లేకుండా యీ పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లను అక్కడ పెట్టినంతమాత్రాన ప్రజాస్వామ్యమెటులౌతుందో నాకు అర్థము కావడము లేదు. అసలు చేయవలసిన పని చేయలేదు. ఉస్మానియా యూనివర్శిటీ బిల్లు పాస్ అయినది. అధమపక్షం దానిని ఒకటి రెండు సంవత్సరాలు మామూలుగా పనిచేసిన తర్వాత యీ రెండు యూనివర్సిటీలను పోల్చి చూచి, ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్ర కంటే బాగుగా నడిస్తే ఆంధ్ర యూనివర్శిటీ బిల్లును మార్చి యీ సాంప్రదాయం అక్కడ పెట్టినట్లయితే బాగుంటుంది. అది లేకుండా శుభ్రంగా నడుస్తున్న యూనివర్శిటీని— టెక్నాలజీలో అయితేనేమి, సైన్సులో నైతేనేమి మన భారతదేశం అంతటిలోను పేరుపొందిన దానిని— ఏ కారణం లేకుండా ప్రజాస్వామ్యముతో కూడుకొన్న శాసనాన్ని మార్చివేస్తూ ఒక నియంతృత్వ బిల్లును పెట్టి— పాడుచేయడం బాగులేదు. ప్రస్తుతము దీనిని వాయిదావేసి రెండుసంవత్సరములు చూచిన తర్వాత అవసరమైతే మారిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, ఆంధ్రా యూనివర్సిటీ బిల్లులో, ఉస్మానియా యూనివర్సిటీ బిల్లులో మనం యిందాక చేసిన సవరణనలన్నిటినీ మళ్ళా సమానత్వం కోసం ప్రవేశపెడుతున్నారు. అది అనవసరం. పోనీ తెలంగాణానుంచి వచ్చిన మంత్రివర్యులు, మిగతావారంతా తెలంగాణాకు యిటువంటిది కావాలని చెబితే ఆ సౌభాగ్యాన్ని అంతవరకే పరిమితం చేయండి. దానిని ఆంధ్రా యూనివర్సిటీ Senate వారు వద్దన్నారు. తిరుపతి యూనివర్సిటీ Senate వారు వద్దన్నారు. కనుక దానిని తీసికొని అక్కడ పెట్టాల్సిన అవసరం లేదు. కాబట్టి తక్కిన రెండు బిల్లులను ఉపసంహరించుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి పర్యాయం మంత్రిగారు సభావేదికముందు కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం చేసినది యేమిటి; మేము చేయనిది యేమిటి? అని కేరళప్రసక్తి తెస్తూవచ్చారు. కేరళ బిల్లులో కొన్ని విషయాలు మేము అంగీకరించలేదు. అది వారి దృష్టికి తీసుకొని వచ్చాము. వారు సమయం తీసుకొని ఆలోచిస్తామన్నారు. అంగీకరించిన విషయాలేమిటో మేము చెప్పాము. పోనీ, ఉన్నవరకైనా మీరు చేశారా? అని అడుగుతున్నాను. నిన్న మంత్రిగారు విద్యాబోధన మాతృభాషలో జరుగాలని కేరళ బిల్లులో లేదని అన్నారు. ఆ బిల్లులోని preamble ను చదువుతున్నాను.

"Whereas it is necessary to reconstitute the University of Travancore into a teaching affiliated University for the whole State of Kerala and in order to enable it to provide for the conservation, promotion and development of Kerela Art and Culture and the Malayalam Language and for the gradual change of the medium of instruction into Malayalam in all the educational institutions of the State and to provide greater facilities for post-graduate study..."

బిల్లుయొక్క ఉద్దేశ్యం preamble లో చెప్పబడింది. అన్ని educational institutions లోనూ మళయాళం బోధనభాషగా పెడతామన్నారుగాని ఇంగ్లీషులో పెడతామని కానేకాదు. స్పష్టంగా తన ఆశయాన్ని ప్రకటించడం జరిగింది. ఇక్కడ మేము 10 ఏండ్లలో మాతృభాషలో విద్యాబోధన పెట్టాలన్నాము. పోనీ పదిఏండ్లలో కాకపోతే యింకో అయిదేళ్ళు తీసుకొని అయినా, ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పెడతామని అంగీకరించారా? లేదు. ఉస్మానియా యూనివర్సిటీలో యిదివరకున్న సాంప్రదాయాన్ని కూడా తీసివేశారు. మన బిల్లుకు కేరళ బిల్లుకు ఆశయాలలో వున్న మొదటి భేదాభిప్రాయ

మన మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను. రెండవది Vice-Chancellor ను ఎన్నుకునే పద్ధతి కేరళబిల్లుతో వున్నదానిని ఆంధ్రా యూనివర్సిటీలో pass చేయాలని కోరుతున్న దానికి వున్న భేదంకూడా చూపిస్తున్నాను.

"The Vice-Chancellor shall be appointed by the Chancellor on the unanimous recommendation of a Special Committee. consisting of three members."
అంతవరకూ ముగ్గురు అనేది అక్కడా, యిక్కడా సమానంగా వుంది.

One elected by the Senate; one elected by the Syndicate; One nominated by the Chancellor.

"In case the Committee is unable to recommend a name unanimously, the Vice-Channcellor shall be appointed by the Chancellor fiom among the Panel of three names submitted to him by the Special Committee."
అందుచేత అక్కడ ముగ్గురుతో కూడిన Select Committee యిక్కడ లాగనే వుంటుంది. ఆ ముగ్గురిలో ఒకరిని Senate ఎన్నుకుంటుంది ఒకరిని Syndicate ఎన్నుకుంటుంది. మూడవవారిని Chancellor ఎన్నుకుంటారు. వారు ముగ్గురు unanimous గా select చేసిన వారిని వేయాలి. వారిలో భేదాభిప్రాయం వచ్చినప్పుడు వారిలో ఎవరినైనా వేసుకోవచ్చు. దానిలో యేమీలేదు కాని యీ ముగ్గురిలో Senate ఒకరినే ఎన్నుకోవాలని మా సూచన. దానితరువాత యింకో ప్రతిపాదన చేశాము. Select Committee లో ముగ్గురిని Senate ఎన్నుకొనేటట్లు చూడమన్నాము. దానికి ఒప్పుకోలేదు. పోనీ Syndicate చేత ఎన్నుకొనేటట్లు చూడమని అంటే దానికి ఒప్పుకోలేదు. దీనికి మనం చూసినదానికి కొంత భేదం వుందని మంత్రిగారు అంగీకరిస్తారనుకుంటాను.

కేరళలో మేము కోరిన నూటికి నూరు పాళ్ల ప్రజాతంత్రం లేకపోయినా మంత్రిగారు చెప్పినదానికన్న యింధాక పాస్ చేసిన ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుకన్న, యిప్పుడు పాస్ చేయాలని కోరుతున్న ఆంధ్ర యూనివర్సిటీ బిల్లుకన్న చాలా మెరుగుగావుందని మంత్రిగారు అంగీకరిస్తారనుకుంటాను. కేరళలోకూడా Syndicate లో 14 గురు వుంటారు. Vice-Chancellor, Director of Education, Secretary of Education, ex-officio గా ముగ్గురిని వేస్తారు. మిగిలిన 11 మంది elected members. మన ఉస్మానియా యూనివర్సిటీలో, 14 మందిలో 8 మందిని ex-officio గా nominated members గా వేస్తారు. అక్కడ ex-officio వారు కాకుండా మిగిలినవారంతా ఎన్నుకొనబడిన సభ్యులు.

Four members elected from among themselves by the Principals of Colleges ;

Five members elected from among themselves by the Senate, of whom three shall be persons not connected with the profession of teaching ;

Two Deans elected by the Deans of Faculties.

Ex-Officio గా వున్న Vice-Chancellor, Secretary of Education, Director of Public Instruction కాక మిగిలిన 11 గురు elected bodies అయినప్పుడు వారు ఎన్నుకున్న ప్రతినిధి elected members యొక్క ప్రతినిధి అవుతాడు తప్పితే nominated సభ్యులు ఎన్నుకునేవాడు కాదు. Senate సంగతి తీసుకున్నా Chancellor గారు nominate చేసే పరిస్థితి యిక్కడ ఎక్కువ చేయబడింది

Three members shall represent recognised cultural organisations, associations or societies ;

Two members shall represent authors ;

Three members shall represent Chambers of Commerce in the State........

ఈ రకంగా 12 మందిని nominate చేయాలని, మిగిలినవి అన్ని elected posts గాను చేశారు. Elections కూడా simple majority తో కాకుండా proportional representation తో single tranferable vote ప్రకారం Graduates Cunstituency నుంచి, High Schools నుంచి Colleges నుంచి ప్రతి జిల్లాకు యిద్దరు సభ్యులచొప్పున ఆ జిల్లాలోని, జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, పంచాయతీల సభ్యులు అందరూకలిసి జిల్లాకు యిద్దరుచొప్పున single transferable vote పద్ధతిని ఎన్నిక వుంటుంది. అందుచేత కేరళ బిల్లుకి మనం యింతకుపూర్వం pass చేసిన ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుకీ, యిప్పుడు pass చేయాలంటున్న ఆంధ్రా యూనివర్సిటీ బిల్లుకిన్నీ ప్రధానమైన భేదం ఉన్నది అక్కడ ఎక్కువ వాటిలో elective principle, propotional representation by means of single transferable vote ను main principle గా తీసుకోవడం జరిగింది. Nomination యొక్క అవకాశాలున్నమాట వాస్తవమే. ఏ ఒక్క పార్టీకూడా dominate చేయకుండా విద్యావిధానాన్ని ముందుకు తీసుకొని పోవడానికి మునిసిపాలిటీలనుండి, విద్యాసంస్థలనుండి అందరి తరఫున రావడానికి వీలుగా propotional representation ప్రకారం అన్ని పార్టీలుకలిసి విశ్వవిద్యాలయాలను బాగుచేయాలనే basic principle పెట్టుకుని, ఆ బిల్లు తెచ్చారు తప్పితే, ఏ పార్టీ

majorty లో వుంటుందో, ఆ party dominate చేయాలనే ఉద్దేశంతో చేసిన బిల్లు కానేకాదది. Senate చేసిన ordinances కూడా 2/3rd majority తో తీసి వేయాలని వుంది. అది సరియైనది కాదని మా అభిప్రాయం. వారికి పంపినప్పుడు పునరాలోచన చేస్తామని వారు అంగీకరించడం జరిగింది. కేరళబిల్లులో elective principle కు వున్న trend ను మంత్రిగారు గుర్తించాలి. లోపాలను కాపీ చేయాల్సిన అవసరం లేదు. కేరళ బిల్లులోవున్న ముఖ్యోద్దేశము యేమిటి? అన్ని పార్టీలుకలిసి, విద్యావేత్తలంతా కలిసి, రాజకీయ భేదాభిప్రాయాలు యేమివున్నాసరే విద్యావిధానాన్ని ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంలో ఎవరికీ అనుమానం లేకుండా వుండేరీతిగా elective principle మీద proportional representation ప్రకారం Senate ని Syndicate ని ఏర్పాటు చేయాలి. Vice-Chancellor ని Chancellor nominate చేయడంకూడా ఎన్నుకోబడిన Senate నుంచి ఒకరు, ఎన్నుకోబడిన Syndicate నుంచి యింకొకరు ఉన్న కమిటీ వారి majority అభిప్రాయంప్రకారం నిర్ణయించేరీతిగా చేయడం జరిగింది కాని మంత్రిగారు చెప్పినట్లు కాదు.

కేరళ బిల్లులోకూడ మార్పులు చేయవలసివస్తే మనము సూచించ వచ్చును. ఉస్మానియా యూనివర్సిటీకి నామినేషన్ పద్ధతిలో Vice-chancellor నియామకం జరుగును. కాబట్టి ఇదేపద్ధతిని ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీలకు కూడ వర్తింపజేయాలని మంత్రివర్గమువారు ఈ బిల్లును ప్రవేశపెట్టడం చాలా విచారకరము. ఉస్మానియా యూనివర్సిటీ గురించి ప్రభుత్వము ఒక మొండిపట్టుదలతో బిల్లును తెచ్చి, దానిని శాసనసభచేత ఆమోదింపజేసినారు. ఈ బిల్లుపై మేమెంత వ్యతిరేకత కనబరచి, ఎన్ని సవరణలు ప్రతిపాదించినా ప్రభుత్వము మా సవరణలను అంగీకరించలేదు. ఎంతో సుసాంప్రదాయముతో నడుస్తున్న ఆంధ్ర యూనివర్సిటీకి ఈ బిల్లును వర్తింపజేసి ఆ విశ్వవిద్యాలయముయొక్క పవిత్రతను కలుషము చేయవద్దని కోరుతున్నాను. మంత్రివర్యులు ఉస్మానియా యూనివర్సిటీ విషయంలో కోరుకున్న సౌభాగ్యమును యింతటితో ఆపుచేయాలని కోరుచున్నాను. ఢిల్లీ యూనివర్సిటీ pattern లో ఈ బిల్లు తయారుజేసినట్లు మంత్రిగారు చెప్పినారు. ఉస్మానియా యూనివర్సిటీకి ఈ పద్ధతి ఎంతవరకు ఉపకరించి, దాని అభివృద్ధికి తోడ్పడుతుందో చూసిన తరువాత ఈ పద్ధతి మంచిఫలితములు యిచ్చినట్లయితే మేమే రేపు మంత్రివర్గమునకు ఈ పద్ధతిని ఆంధ్ర యూనివర్సిటీకి కూడ వర్తింపజేయమని కోరగలము. ఇందాక యమ్. సత్యనారాయణరాజుగారు మాట్లాడుతూ ఆరు సంవత్సరములవరకు ఆగి ఈ బిల్లువల్ల ఉస్మానియా యూనివర్సిటీలో ఎటువంటి ఫలితములు జరుగునో experiment చేసి చూడమని చెప్పారు. ప్రభుత్వము

కనీసము 8 సంవత్సరములవరకయినా ఆగితే చాలా బాగుండును. 1982 వ సంవత్సరమునుంచి ఆంధ్ర యూనివర్సిటీ కార్యకలాపాలలో ఎటువంటి అక్రమాలూ జరుగలేదు. చాలా efficient గా నడుస్తూంది. శ్రీ రంగారెడ్డిగారు తెలంగాణా మంత్రులయివుండికూడా ఈ nomination పద్ధతినే అంగీకరించినారు. వారు వారి ముక్కును కోసుకుంటే కోసుకొనవచ్చును. కాని అదే కత్తితో యితరుల ముక్కులనుకూడ కోయవద్దని చెప్పుతున్నాను. అచ్చటనున్న సెనేట్ సభ్యులు అంతా ఈ పద్ధతిని వ్యతిరేకించినారు. ఇప్పటికయినా ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకొనడానికి ప్రయత్నించగలదని ఆశించుచున్నాను.

శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి): అధ్యక్షమహాశయా, ఈ బిల్లుపై కొందరు గౌరవ సభ్యులు మాట్లాడినారు. నేను ఒకటి రెండు విషయములు మనవిచేయదలచుకున్నాను. మన మంత్రిగారు 'తా పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు' అన్నట్లు పట్టుదలతో వున్నందుకు వారిని ప్రశంసించవలసి వున్నది. ప్రస్తుతము ఆంధ్ర యూనివర్శిటిలో ఎన్నిక పద్ధతి కలదు. వెంకటేశ్వర యూనివర్సిటీలో కూడ యిదే పద్ధతి గలదు. ఎన్నిక పద్ధతిలో Vice-Chancellor నియామకము జరుగడమువల్ల ప్రొఫెసర్లు గాని, మేధావులుగాని, రాజకీయ నాయకులుగాని, రాజకీయ భేదాభిప్రాయాలు, ముఠా తగాదాలు పెరిగి యూనివర్శిటిలో విద్యాప్రమాణాలు పడిపోయినాయని ఇంతవరకు వెల్లడించలేదు.

విద్యామంత్రిగారు కూడ రెండు రోజులనుంచి ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భములో, ఆంధ్ర యూనివర్శిటీ, వెంకటేశ్వర యూనివర్శిటీలలో ఈ ఎన్నిక పద్ధపై Vice-Chancellor నియామకము జరుగడమువల్ల రాజకీయ తగాదాలు హెచ్చయినవనీ విద్యాప్రమాణాలు దిగజారిపోతున్నవనీ చెప్పనే లేదు. ఇటువంటి పరిస్థితులలో ఎక్కడనో ఢిల్లీలో వున్న పద్ధతిని ఈ యూనివర్శిటీలకు వర్తింపజేయడానికి ప్రయత్నించడను అవివేకము అనిపించుకుంటుంది. ఎన్నిక పద్ధతివల్ల వచ్చిన అనర్థము ఏమిటో కూడ ఉదాహరణ కయినా మంత్రిగారు వివరించకపోవడము చాల విచారకరమైన సంగతి. అందుచేత ఈ బిల్లును వారే విధముగా సవరించుకొనదలచుకున్నారో తెలియదు. అంతే కాకుండా ప్రజాభీష్టాన్ని లెక్కించకుండా తమకు మెజారిటీ వుందని మంత్రులు మూర్ఖముగా పోతున్నట్లే కనిపిస్తున్నది. ఈ బిల్లును ఆంధ్ర యూనివర్శిటీకి వర్తింపచేస్తే uniform గా వుంటుందని మంత్రిగారు అన్నారు. ఇటువంటి వుద్దేశముతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టినారు. శ్రీ రాధాకృష్ణ కమిషన్‌వారు తమ రిపోర్టులో ఒక పేరాలో uniformity కావాలని

వివరించడము జరిగినది. అయితే ఆ రిపోర్టులో ఈ రెండు యూనివర్శిటీలలో విద్యాబోధన ఒకే స్థాయిలో జరుగవలెననియు, ఉద్యోగస్థుల వేతనములు, పరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి డిప్లొమాలు యిచ్చుటలోను uniformity వుండ వలెనని వ్యక్తపరిచినారే గాని Vice-Chancellor నియామకము ఒకే స్థాయిలో జరుగవలెనని ఎక్కడా వివరించియుండలేదు. అంతే కాకుండా ఇప్పుడు మనము రెండు పద్ధతులు (divergent methods) ను అనుసరిస్తే రెండింటిలో వున్న తారతమ్యమును అనుభవములో తెలుసుకొనడానికి అవకాశము ఏర్పడుతుంది. అప్పుడే పద్ధతి విశిష్ఠంగా వుండి, మనకు మేలుకలుగచేస్తుందో ఆ పద్ధతినే మనం కోరుకొనవచ్చును. అప్పుడు మన పిల్లలకు విద్యారంగములో ప్రోత్సాహ మిచ్చినట్లవుతుంది. అందుచేత administrative affairs లో uniformity లేక పోయినా వచ్చిన నష్టములేదు. ఇదే అభిప్రాయాన్ని రాధాకృష్ణ కమిషన్, ఆంధ్ర యూనివర్సిటీ సెనేటువారు వ్యక్తపరచడము జరిగింది. అందుచేత నేను మంత్రిగారిని యీ నూతనపంథాను అవలంబించి, యీ బిల్లును ఆంధ్ర యూని వర్సిటీకి వర్తింపజేయవద్దని వినయపూర్వకముగా కోరుచున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయము భాషను గురించి. ఈ విషయ మును గూర్చి చాలామంది పెద్దలు మాట్లాడినారు. ఇప్పుడు మాతృభాషలో విద్యాబోధన కావాలని అనడానికి కారణాలు వున్నవి. ప్రస్తుతము మెట్రిక్యు లేషన్ వరకు తెలుగులోగాని, ఉర్దూలో గాని మన రాష్ట్రములో విద్యాబోధన జరుగుతున్నది. కాలేజికి వెళ్ళేసరికి విద్యాబోధన ఆంగ్లములో జరుగుతున్నది. ఉస్మానియా యూనివర్సిటీలో B. A. గాని, M. A. గాని లేక సాంకేతిక విద్య గాని ఉర్దూలోనే యే కష్టనష్టములేకుండా జరుగుచుండెను. పూర్వము మనము మదరాసులో చదువుకున్నప్పుడు మెట్రిక్యులేషన్ వరకు ఆంగ్లములోనే చదువు చుండేవారము కాబట్టి తరువాత కాలేజీలలో ఉన్నత విద్య సులువుగా నభ్య సించెడివారము. కాని మన ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలలో ఆంగ్లములో విద్యాబోధన జరుగడమువల్ల, హైస్కూలులో మాతృభాషలో విద్య నభ్యసిం చిన విద్యార్థులు కాలేజీలలో చాలా యిబ్బందిపడుచున్నారు. అందుచేత యీ పద్ధతి మూలముగా standards పడిపోవడానికి అవకాశమున్నది. నిజముగా యింగ్లీషు అంతర్జాతీయ భాష కావచ్చును. ఇంగ్లీషు భాషలోనే విజ్ఞానము ఎంతో అభివృద్ధిచెందినదన్న సంగతి మనకు తెలుసును. ఆ విజ్ఞానాన్ని సంపాదించుకొనడానికి ఇంగ్లీషును మనము నేర్చుకొనవలసినదే. ఈ క్షణములోనే ఆ భాషను తీసివేయమని నేను చెప్పను. కాని జాతీయభాష నొకటి కావాలను కున్నప్పుడు యీ విషయమును దృష్టిలో పెట్టుకొనకతప్పదు. మెట్రిక్యులేషన్

వరకు మాతృభాషలో విద్య గరపి ఆ తరువాత ఉన్నతవిద్యను ఆంగ్లములో గరపడము మంచిపద్ధతి కాదనే మన కందరకు తెలుసును. ఈ విషయమును చాలా జాగ్రత్తగా పరిశీలించవలసివుంటుంది. మన ఆంధ్ర యూనివర్సిటిలో యిప్పుడు ఆంగ్లములో విజ్ఞానము సంపాదించ లేరా అని మంత్రిగారు అడుగవచ్చును. వారు చదువుకున్న రోజులలో మొదటినుంచి కూడ ఆంగ్లములోనే విద్య నభ్యసించినారు. ఏదో సెకండరీ ఎలిమెంటరీ స్థాయిలలో ఆంగ్లమును తీసివేసి మాతృభాషను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పవచ్చును. గాని అది చాలదు. వాస్తవముగా సెకండరీ పాఠశాలలో మాతృభాషలో విద్యనేర్చిన విద్యార్థులు అప్పుడు కాలేజీలలో ఆంగ్లములో విద్య నేర్చుకొనవలెనంటే చాలా యిక్కట్లకు లోనగుచున్నారు. మనలో కూడ కొంతమంది ధనవంతులు తమ పిల్లలకు ఇంగ్లీషులోనే విద్యాభ్యాసము నెరపుతూ medium of instruction ఇంగ్లీషులోనే వుండాలని చెప్పుచున్నారు. కాని వాస్తవముగా అధిక సంఖ్యాకులు మాతృభాషలోనే వుండాలని చెప్పుచున్నారు. కాని వాస్తవముగా అధిక సంఖ్యాకులు మాతృభాషలోనే విద్య నేర్చుకుంటూ ఉన్నతవిద్య నభ్యసించడానికై కాలేజీలకు పోతూ వున్నారు అందుచేత పరిస్థితులను దృష్టిలో నుంచుకొని యీ మార్పును అంగీకరించవలసి వుంటుంది. దీనిని సాధ్యమయినంత త్వరలో చక్కబెట్టకపోతే మనము మనపిల్లలకు ద్రోహము చేసిన వారము అవుతాము అసలు సిద్ధాంతములో మంత్రిగారికి భిన్నాభిప్రాయ ముండదనే భావించుచున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, ప్రతిపక్షనాయకులతో సహా ఆరుగురు యింతవరకు మాట్లాడినారు. ముఖ్యముగా వారు చెప్పిన విషయ మేమంటే వైస్-ఛాన్సలర్‌ను నియమించేటప్పుడు నామినేషన్ పద్ధతిలో కాకుండా యిప్పుడున్న ఎన్నికపద్ధతిలోనే నియమించాలని కోరినారు. ఏమయి నప్పటికి, తెలిసినవారికి చెప్పనక్కరలేదు. తెలియనివారికి చెప్పవచ్చును. తెలిసిన వారు తెలుసుకొనదలచుకొనక, వారి కెంత చెప్పిన వినిపించుకోకుండా వుంటె ఏమిచేయాలో నాకేమీ అర్థము కాలేదు. అయితే మరొకసారి ఒక ముఖ్యమైన విషయమును చెప్పదలచుకున్నాను. మన జాతి, రాష్ట్ర పురోభివృద్ధిని, మన పిల్లల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విద్యాస్థాయి పెరుగవలెననే కాంక్షతోనే యీ శాసనములు తయారు చేయబడినవి. ఒక యూనివర్శిటీలో మంచి పద్ధతిని ప్రవేశపెట్టి, దానిని తతిమ్మావాటికి వర్తింపజేయకూడదంటే అర్థమేమిటో నాకు తెలియదు. ఒక పద్ధతిలో మంచిదనే అభిప్రాయముతో మనం పోతూ వున్నప్పుడు అదే పద్ధతిని అన్ని యూనివర్శిటీలకు వర్తింపచేయడము న్యాయ

మనిపించుకుంటుంది ఢిల్లీ యూనివర్శిటీ పాటర్న్‌లో administration నడిపిస్తే శాగా వుంటుందనే మనము ఆ పద్ధతిని యిక్కడ అనుకరించబోతూ వున్నాము. ఇందులో తప్పేమీ లేదనే నా అభిప్రాయము.

ఢిల్లీ పద్ధతి మంచిదని తెలుసుకొన్న తరువాత ఆ pattern ను 3 విశ్వ విద్యాలయాలకు వర్తింపచేయాలని అనుకొన్నాము. ఆ విధముగా పెట్టాము. Election పద్ధతి లేదు. మీకు ముందే చెప్పాను. ఈ Election పద్ధతి విద్యా వేత్తలను విడదీయునదిగా వుండకూడదు. అందుచేత మధ్యేమార్గమును అవలం బించవలెననే ఉద్దేశముతో పెట్టాము. వారు చెప్పినట్లు కేరళవారు మధ్యే మార్గము త్రొక్కారు. Senate కూడ ఒకరిని ఎన్నుకొని పంపించాలని, Syndicate ఒకరిని ఎన్నుకొని పంపించాలని, Chancellor ఒకరిని ఎన్నుకొని పంపించాలని, ఈ ముగ్గురిలో ఒకరిని elect చేయాలని వుంది. "మేము Senate, Syndicate లతో ఎన్నుకొంటాము, Chancellor తో మాకు సంబంధములేదు. Chancellor కేవలం నామమాత్రమని చెప్పారుకదా. Chancellor కు సంబంధం లేకుండా వారు చేశారా? లేదు. ఎందుకు అట్లాచేశారో నాకు అర్థముకాలేదు. వారిచేత వీరు మార్పిస్తారట అది వేరేసంగతి. ఏమి మార్పిస్తారో చూద్దాము. ఒక్క పద్ధతి తీసుకొని అనుకరించదలచినపుడు, అది మంచిదనుకున్నపుడు, విజయవంతముగా నడుస్తున్నదని తెలుసుకొన్నపుడు experiment చేయవలసిన అగత్యము లేదు. ఈ మంచిని 3 విశ్వవిద్యాలయాలకు కలుగచేద్దాము అనే దృష్టితో, 3 విశ్వవిద్యాలయాలను సమముగా అభివృద్ధిచేయాలనే వుద్దేశముతో 3 విశ్వవిద్యాలయాలకు ఒకే పద్ధతిని పెట్టాము. దీనిలో ఇంక మార్పేమీలేదు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అక్కడ Senate Composition, Syndicate Composition గురించి చెప్పారు. Senate లో nomination తప్పనిసరిఅన్నారు. వారు ఏ పద్ధతిలో nomination చేశారో చదివారు. వారు 12 మందిని nominate చేస్తారు. మనము 10 మందినే nominate చేసి పంపిస్తాము.

"Not more than 12 members nominated by the Council, of whom not less than 3 members shall represent recognised Cultural Organisations, Associations and Societies."

వీరిని ఎన్నుకొని పంపించడములేదు. ఎవ్వరో కొందరు వారిదృష్టిలో వుండివుండవచ్చును. అందులోనుంచి represent చేయడానికి వీరిని nominate చేస్తారు. వారు election పెట్టలేదు. వారి principle ను వారే apply చేసు కొనలేదు. Chancellor కు nomination పద్ధతి పెట్టారు. నేను ministry

చేస్తోందని అనను. Vice-Chancellor nomination చేసుకోనీయండి. Ministry of Education Chancellor నెత్తిమీద కూర్చోని చేయిస్తోందని వారి దృక్పథము. అది సరికాదు. ఇద్దరు మెంబర్లు authors నుంచి representation అని వుంది. 'పువ్వులరాణి' 'నవ్వులతోట' వ్రాయు authors నుంచికూడా అంతా గ్రంథకర్తలే. వారిలోనుంచి ఇద్దరిని nominate చేస్తారట. ముగ్గురు మెంబర్లు Chambers of Commerce నుంచి represent చేస్తారట అది Kerala Chambers of commerce అవుతుందో లేక మరో Chamber of commerce అవుతుందో. 5 మందికలిసి ఒక Chamber of commerce పెట్టామంటే అందులోనుంచిఒకరికి representation ఇస్తారన్నమాట. అదికూడ nomination యే. ఇద్దరు మెంబర్లు industries of states అని వుంది. ఇది మరీ vague గా వుంది. మన Chancellor 10 మందిని nominate చేస్తారు. ఇందులో Scheduled Castes కు, tribes కు ప్రాతినిధ్యము ఇచ్చాము. బాగా చదువుకొనిన ఘనులు election కు నిలబడడానికి యిష్టపడనపుడు మనకు వారి services అవసరమనుకుంటే ఎందుకు ఈ పద్ధతి అనుసరించకూడదు? అనుసరించవలసినదే. Senate యొక్క Composition వారు ఒక పద్ధతిలో పెట్టుకొనివుండవచ్చును. Ideals are the same. మేము Senate తో చర్చించినతరువాతనే యీ చర్యలు తీసుకొన్నాము. Senate Composition గురించి కూడ వారు చదివారు. అందులో Heads of University యే కాదు. Chief Justice of Kerala; Secretary to Government, Education Department; Secretary to Finance Department; Director of Public Instructions; Heads of reccognised institutions, Director of Technical Education మొదలైన వారు అందరూ వున్నారు. దీనిలో ఎవ్వరూ తగ్గలేదు. 1,2 హెచ్చు తక్కువగా అంతా సమానమే. మొత్తముమీద Delhi Pattern మంచిదనుకొన్నపుడు ఆపద్ధతినే అనుకరించడానికి పూనుకొన్నాము. ఏదోప్రమాదమువచ్చి గొంతుకపిసికేసినట్లుగా వావిలాల గోపాలకృష్ణయ్యగారు తమ సహజ ధోరణిలోనే మాట్లాడారు. 'Prevention is better than cure' అన్నది మనకు తెలుసు. బెనారెసు యూనివర్సిటీవంటి పెద్ద యూనివర్సిటీకి చిక్కులు వచ్చిపడుతున్నప్పుడు, మంచిపద్ధతివుందని తెలిసినపుడు, రాధాకృష్ణపండితునివంటివారు ఆపద్ధతిలో నడిపిస్తున్నప్పుడు మనము ఎందుకు అనుకరించకూడదు? ఒకచోట కాదు. మూడు చోట్ల అనుసరించవచ్చును. ప్రమాదమువస్తే తప్పించడము మాట వేరుసంగతి. ప్రమాదములేకుండానే ముందుజాగ్రత్త పడుతున్నాము. Senate ను అడిగాము, త్రోసిపారవేశారు అని ఏదో చెప్పారు. బెనారసు

హిందూ విశ్వవిద్యాలయము ఇంత అల్లరి పడినతరువాత వారిని అడగండి ఏమిచెపుతారో. "మేము అంతా చక్కగా వున్నాము. మాలో మేము సర్దుకొంటాము" అని చెపుతున్నారు. ప్రజాశ్రేయస్సును కాంక్షించిన వారము మంచిదనుకొన్నపుడు దానిని తప్పక చేయవలసినదే. దీనికి ప్రతిపక్షము వారి సహకార మిస్తుందని ఆశిస్తున్నాను. రాజేశ్వరరావుగారు, శివయ్యగారు చెప్పినవి ఇదివరకే accept చేశాము. వారిలోనుంచి elect చేసుకొనడములో ఆక్షేపణ ఏమీ లేదు. రాజేశ్వరరావుగారు చెప్పిన ఇంకొక ఆక్షేపణ వుంది. కొన్ని Honorary Degrees ను Senate కొన్నిటిని Syndicate, confer చేస్తున్నవి. ఒక దాని కొకటి పోటీగా conflict of interest వచ్చినట్లు మాట్లాడారు అది సరి కాదు. Finalగా degrees ని గాని titles ని గాని confer చెయవలసినది Senate చే Syndicate initiative తీసుకొని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చాలి. అది normal procedure. దానిలో మార్పు ఏమీలేదు. అందుచే వారి సహకార మిచ్చి యీ బిల్లును support చేయించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

*Mr. Speaker*: The question is :

"That the Andhra University (Andhra Pradesh Amendment) Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a second time."

The motion was adopted.

A poll was demanded and the House divided.

Ayes : 68 Noes : 36

The motion was adopted.

*Clause 2*

*Mr. Speaker*: The question is:

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

*Clause 3*

*Mr. Speaker*: The question is :

"That clause 3 do stand part of the Bill".

The motion was adopted.

Clause 3 was added to the Bill.

### *Clause 4*

*Sri Vavilala Gopalakrishnayya*: I beg to move:

"For clause 4, substitute the following:

'The Vice-Chancellor shall be elected by the Senate.'

*Mr. Speaker:* Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఇందాకటినుంచి చెబుతున్న కథే ననుకోండి, వారి ధోరణి వారిది, మా ధోరణి మాదిగా ఉన్నది. ఇప్పుడు వారి ధోరణిలో మార్పువచ్చింది. ఆనాడు వారు ప్రభుత్వంలో లేకుండా సెనేట్‌లో ఉండి, సెనేట్‌ను రక్షించవలసిన బాధ్యత వారి మీద ఉన్నందున, దానిని ప్రజాస్వామికంగా రక్షించుటకు ప్రయత్నించారు. ఈనాడు వారి ధోరణి మారింది. ఇప్పుడు గవర్నమెంటులో ఉన్నందున ఆ దృష్టితో వ్యవహారం చేయుట ఎట్లాగని వారు ఆలోచించుకోవలసివచ్చింది. అందువల్ల సహజంగా వారి హృదయం మారవచ్చును, అంతరాత్మ ప్రకోపించవచ్చును. తరువాత యూనివర్శిటీని వదిలిపెట్టవచ్చును. అందువల్లనే యీ పరిస్థితులన్నీ వస్తున్నాయి. ఆంధ్ర యూనివర్శిటీలో వారు ఉన్నప్పుడు అడిగితే, "మాకు ఎలెక్షనే ఉంచండి" అని స్పష్టంగాచెప్పారు. కాబట్టి ఆంధ్రయూనివర్శిటీలోయింత వరకు ఉన్న ట్రెడిషన్ ప్రకారమే యిప్పుడుకూడ జరిగేటట్లు ప్రయత్నిస్తే బాగుంటుంది. మేము కోరేది ఒక్కటే. ఆంధ్రయూనివర్శిటీలో ఏతప్పులూజరగ లేదు. తప్పులు జరిగాయని గాని, స్టేండర్డ్సు దెబ్బతిన్నాయని గాని, స్టూడెంట్సు అల్లరిచేశారని గాని, లేక ప్రొఫెసర్సు, లెక్చరర్సు పోట్లాడుకొన్నారని గాని— ఇటువంటి అల్లకల్లోలాలు ఏవైనా జరిగినవా—చెప్పండి. యూనివర్శిటీయొక్క integrity లో గాని, ఎకడమిక్ స్టాండర్డ్సులో గాని, organisation యొక్క efficiency లో గాని యింతవరకు ఎక్కడా దెబ్బతినలేదని పట్టాభిరామారావు గారు మొట్టమొదట స్పీచ్‌లో చెప్పారు. ఆంధ్ర యూనివర్శిటీ చాల ప్రఖ్యాతి వహించింది. ఆ గౌరవం వారికికూడ దక్కింది కాని యివాళ యీ అగౌరవం కూడ వారు దక్కించుకుంటున్నారే అని మేము బాధపడవలసివస్తున్నది. అయితే "మీరు ఏడవరాదా" అని యిందాక ఎవరో అన్నారు. ఏడిస్తే బాగుండదని వారిని చూచి ఏడవటం బదులు నవ్వుతున్నాము. ఆంధ్ర యూనివర్శిటీ బిల్లు pass అయినప్పుడు తమరుకూడ ఉన్నారని నాకు బాగా జ్ఞాపకం. మీరంతా పోట్లాడి ఏవిధంగా డెమాక్రటిక్ పద్ధతిగా ఉండాలనేది ఆలోచించి C. R. రెడ్డి

గారి నాయకత్వాన ఆనాడు ఈబిల్లు ప్యాస్‌చేశారు. C. R. రెడ్డిగారు కౌన్సిల్ నుంచి కూడ బయటకు వచ్చి "ఆంధ్ర యూనివర్శిటీని నేను ఆదర్శంగా నడిపి చూపిస్తా"నని ఆనాడు పూర్తిబాధ్యత వహించి, నడిపించి చూపించారు. ఉన్నత మైన బీజాలు వేశారు, అది ఉన్నతమైన వటవృక్షం మాదిరి తయారైంది. సైన్సులో ఉన్నత స్థాయికి పోయింది. అధ్యక్షా, ఆనాడు మీ అందరి చేతులతో వేసిన పునాదిని ఈనాడు పట్టాభిరామారావుగారు మిమ్ములను అధ్యక్షులుగా కూర్చోబెట్టి, వోటు కూడ యిచ్చే అవకాశం లేకుండచేసి, కూకటివేళ్లతో పెకిలించి పారేస్తున్నారని మీకు నేను మనవిచేసుకొంటున్నాను. (హర్షము). దయచేసి యిప్పటికైనా మా తరఫున రికమెండ్ చేసి యూనివర్సిటీని డెమాక్ర టిక్‌గా ఉంచేందుకు తోడ్పడమని ప్రార్థిస్తున్నాను. అధ్యక్షులుగా ఉండి మీరు అడిగటానికి వీలులేదు గనుక మీ ద్వారా వారిని నేను కోరుతున్నాను. Undemocratic గా మాత్రం నడిపించకండి. ఆంధ్ర యూనివర్శిటీ గొంతుకును పిసుకుతన్నారంటున్నారు ఆంధ్ర యూనివర్శిటీ గొంతుక కాదు. ఆంధ్ర యూనివర్శిటీ ఒక composite body. దాని వైటాలిటీఅంతా ఆర్గనైజేషనులో ఉన్నది. అది election basis మీద ఉన్నది. జనం అంతా ఆనాడు డబ్బు యిచ్చారు. జల్లాబోర్డ్సు డబ్బు యిచ్చాయి. వాటి తరఫున ఎన్నికల ద్వారా ప్రతినిధులను పంపించారు అందరూ పాల్గొన్నారు. ప్రతివారు 'ఇది నా యూనివర్శిటీ' అనే ఆత్మవిశ్వాసంతో వచ్చి పనిచేశారు. ఇక అఫీషియంగా అను కోరు. వైస్‌ఛాన్సెలరుగారి దయాదాక్షిణ్యాలు ఉంటేనే మన బ్రతుకు ఉందని, లేకపోతే అధోగతి బ్రతుకేనని, అందువల్ల వైస్ ఛాన్సెలరును పట్టుకోవాలి, వైస్ ఛాన్సెలరు ద్వారా ఛాన్సెలరును పట్టుకోవాలి ఛాన్సెలరును పట్టుకుంటే చాలదు గనుక ఎడ్యుకేషన్ మినిస్టరుగారిని పట్టుకోవాలి, ఎడ్యుకేషన్ మినిస్టరు గారిని పట్టుకునేందుకు యింకొకరిని పట్టుకోవాలి. ఇదివరకు రాజరికంలో ఎవరు గొప్పవాడు అనే ప్రశ్న వచ్చినప్పుడు రాజుగారు గొప్పవాడు అంటే ఆయన కంటె మంత్రి గొప్పవాడు అన్నారు. ఛీ - ఇప్పుడు యిది ఎక్కడికి పోతుందో మాకు తెలియదు. అందువల్ల యీపద్ధతి కాకుండ ప్రజలమీద విశ్వాసం పెట్టుకోండి. మాకు ప్రజలమీద విశ్వాసం ఉన్నది. డెమాక్రసీమీద విశ్వాసం వున్నది. అందువల్ల యిది ఎన్నికలద్వారా జరగా లంటున్నాము. కాని ఎన్నిక తీసివేసి ఢిల్లీ పాటరన్ తీసుకువచ్చారు. ఆరోజున స్వాతంత్ర్యఉద్యమంలో పోట్లాడి చిరస్థాయిగా సాధించినటువంటి ప్రజా స్వామిక విధానమున్నూ, ఈ విధానమున్నూ — రెండూ చూద్దాం. ఈ రెంటితో రెండుమూడు సంవత్సరాలు నడిచిన తరువాత, అప్పటికి ఏ విధానం బాగుంటే

మిగతవారికి దానిని అనువర్తింపచేయవచ్చు. ఈ కబంధహస్తంనుండి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని తప్పించండి. ఆంధ్ర విశ్వవిద్యాలయాలపై అత్యంత ఆదరణ చూపి, చేసిన ఈ ధృతరాష్ట్రకౌగలి దానినుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం రక్షింప బడుగాక! కాబట్టి ఈ యూనివర్శిటీకి ఆ విధానం వద్దని, ఎలెక్షన్ విధానమే ఉంచమని మరొకసారి తమద్వారా వారికి మనవి చేసుకొంటున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, అప్పుడే వైస్-ఛాన్సెలరు ఎన్నిక విధానం పోయే పరిస్థితి సిద్ధంచేశారు. ఒక సామెత ఉన్నది. ఆచార్లుగారి చక్రాంకితం—భుజం తప్పినా, వీపు తప్పలేదట. ఎక్కడో ఒకచోట వేస్తారు. ఆంధ్ర యూనివర్సిటీకే కాదు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి కూడ వేయ బోతున్నారు. వెనకటికి ఒక ఇల్లాలు ఇంట్లో సూది పారవేసుకుందిట. కాని ఇల్లు చీకటిగా ఉందని, వీధిలోకి పోయి వెలుతురులో వెతుకుతోందిట! అదేమి టంటే, ఇంటిలో చీకటిగాఉందని వీధిలో వెతుకుతున్నానని అన్నదిట! అట్లాగే వైస్-ఛాన్సెలర్ ఎన్నిక విధానం పోనేపోయింది అయినప్పటికి మనము యింకా వెదకటానికి ప్రయత్నిస్తూనే ఉన్నాము. ఇంకా search చేయాలి కదా,— జీవితం అంటేనే search.

ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్న ఎన్నిక విధానంవల్ల మనకు ఏమినష్టం వచ్చిందో చెప్పలేదు. నష్టం వస్తుందని జ్యోతిషంచెప్పి, విరుగుడుమందు వేశారు "కొండనాలికకు మందువేస్తే ఉన్న నాలిక పోయిం"దనే సామెతగా తయా రైంది. పట్టాభిరామారావుగారు ప్రివెంటివ్ ఏదైనా తీసుకోవద్దా అన్నారు. వారి ప్రివెంటివ్ ఎలా ఉన్నదంటే 'నా చేతిమాత్ర వైకుంఠయాత్ర' అన్నట్లున్నది. ఈ ప్రజాస్వామ్యాన్ని వైకుంఠానికి తీసుకుపోతున్నది. (నవ్వు). ఇంకొక విషయం. ప్రజాస్వామ్యం తాలూకు బాల్యక్రీడలు చూచి తల నెరసిన పెద్దలు కొందరు వెగటుగా భావిస్తున్నారు. నిజమే. కాని పుత్రవాత్సల్యం చూపించుటకు ప్రయత్నంచేస్తే పనికిరాదు. ఎందుకంటే, భాతృవాత్సల్యానికే గాని, పితృవాత్సల్యానికి ప్రజాస్వామ్యం నోచుకోలేదు. ప్రజాస్వామ్యంలో తప్పుచేస్తే ఆ తప్పు దిద్దడానికి కూడ హక్కు ఉండాలి. తప్పు చేశారని చెప్పి వారిని సంరక్షించడానికి ప్రయత్నించడమే కాదు. శాసనసభలో ఉన్న మనము పరిపాలన కార్యక్రమాలలో ఏ రకమైన లోపాలు లేవని చెప్పుటకు సిద్ధముగా ఉన్నామా అని అడుగుతున్నాను. లేదు. ఎన్నికల సందర్భంలో అనేకరకాలైన లోపాలు వచ్చాయి. అందుచేత మనము ఎన్నిక విధానం తీసివేశామా అని అడుగుతున్నాను. శాసనసభ కూడ సిండికేట్, సెనేట్ లాగే ఉంటుంది. మీరు

రికమెండ్ చేసిన సభ్యులు యిద్దరు, రాష్ట్రపతి ఒకరు—ఈ ముగ్గురు కలసి మంత్రులను నామినేట్ చేస్తారని నిర్ణయం చేస్తే ఏ రకంగా ఉంటుందని నేను ప్రశ్నిస్తున్నాను.

అందువల్ల యీపద్ధతి మంచిది కాదు. ఒక మంత్రివర్గము బాగా చేయకపోతే, ఇంకో మంత్రివర్గం బాగా చేయవచ్చును. కనుక, ప్రజాస్వామ్యం ప్రధానంగా ఉండాలి. అటు ఎలక్షన్స్, ఇటు నామినేషన్స్ కలిపి పెట్టామని మంత్రిగారు చెప్పారు. ఈ రెండింటి తాలూకు డిస్ఎడ్వాన్‌టేజెస్ కంబైన్ చేశారని మాత్రం నేను మనవిచేస్తున్నాను. గాంధీగారిదగ్గర మూడు పటాలు ఉండేవి. ఒక కోతి చెవులు మూసుకొనేది, ఒకటి నోరు మూసుకొనేది. ఒకటి కండ్లు మూసుకొనేది — చెడు వినకూడదని, చెడు చూడకూడదని, చెడు మాట్లాడ కూడదని వాటి అర్థం. కాని ఇక్కడ మంచిని చేయటానికిచెవులు, కన్నులు, నోరు మూసుకున్న పరిస్థితి ఏర్పడితే, అది న్యాయంకాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఇప్పుడు "మనదేశంలో యూనివర్శిటీ విద్యావిధానానికి సంరక్షకుడుగా పట్టాభిరామారావుగారు అవతరించారని" వారు అనుకొంటూ మాట్లాడుతున్నారేమోనని నాకు అనిపిస్తున్నది. ఎందువల్లనంటే మాటకుముందు వారు "ఢిల్లీ యూనివర్శిటీ - దాని ఔన్నత్యము" గురించి మాట్లాడుతూ, ఎలక్షన్స్ రద్దుచేసేటటువంటి మంచి విధానాన్ని, ఉస్మానియా యూనివర్శిటీలో ప్రవేశపెట్టి, దానిని ఆంధ్ర యూనివర్శిటీకి తీసుకువెళ్ళి, అక్కడనుండి తిరుపతి యూనివర్శిటీకి వ్యాప్తం చేయటానికి ప్రయత్నించుచున్నారు. అది ఇక్కడితో ఆగిపోయే అవకాశం ఉంది. కాని లేకపోతే ఇంకా ఎక్కడికైనాసరే వ్యాపింపజేయడానికి పూనుకోవాలనే ఉద్దేశ్యం వారికి ఉన్నదేమోననీ నాకు అనిపిస్తున్నది. అదృష్టవశాత్తు యీ దురదృష్టము మద్రాసుయూనివర్శిటీకిగాని, కర్నాటకయూనివర్శిటీకిగాని, మరే ఇతర యూనివర్శిటీకిగాని పట్టలేదు. మద్రాసు యూనివర్శిటీలోకూడ ఎలక్షన్‌సిస్టము ఉన్నది. 1952 లో ఒక చట్టం పాసైై, ఢిల్లీయూనివర్శిటీ రాధాకృష్ణన్‌గారి నాయకత్వంక్రింద నడుస్తోందని వారికి తెలుసు. బెనారస్ యూనివర్శిటీ గురించి, అక్కడ కూర్చొని విచారణచేసిన లక్ష్మణస్వామి మొదలియార్‌గారు మద్రాసు యూనివర్శిటీలోకూడ ఆ పద్ధతి ప్రవేశపెట్టాలని ప్రయత్నించారా? లేదు. బెనారస్‌లో ఉన్న పరిస్థితులనుబట్టి, అక్కడ తగినటువంటి మందు వేశారో లేదో అన్నది వేరే విషయము. ఒకవేళ వేశారని అంగీకరించినా, ఆ మందే

తీసుకువచ్చి మద్రాసు యూనివర్శిటీకి వేసుకొన్నారా ? లేదు. జబ్బులేనిదానికి మందు పుచ్చుకొంటే ఏమి అవుతుంది ?

శ్రీ కె. సుబ్బారావు : రోగం ఉన్నప్పుడు మందు వేయవలెను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : రోగం ఉన్నప్పుడు మందు వేయాలంటున్నారు. కాని ఇప్పుడు మంత్రిగారు రోగం తీసుకురావటానికి మందు వేస్తున్నారు. మంత్రిగారు లక్ష్మణస్వామి మొదలియార్‌గారి పేరు చెప్పారు. వైస్-ఛాన్సలర్‌గా ఉన్నటువంటి ఆయన "మద్రాసు యూనివర్శిటీలో ఎలక్షన్ సిస్టమ్ రద్దుచేయబోతున్నాము ఈ సిస్టమ్ ఎక్కడా ఉండటానికీ పనికిరాదు"అని ఎప్పుడైనా చెప్పారా ? మద్రాసు ప్రభుత్వం యీ విధంగా యూనివర్శిటీని మార్చటానికి ప్రయత్నం చేయటానికి సాహసించిందా? ఆలోచించిందా? కాని, ఇక్కడ ఆంధ్రుల యొక్క మంచితనాన్ని మంత్రిగారు ఉపయోగించుకొని, యూనివర్శిటీల యొక్క అభిప్రాయానికి భిన్నంగా, వ్యతిరేకంగా యీ పద్ధతిని తీసుకువస్తున్నారు. ఆంధ్ర యూనివర్శిటీలో విద్యావేత్తలు లేరా? ఆంధ్ర యూనివర్శిటీ అభివృద్ధి కాంక్షించే వ్యక్తులు ఎవరూ ఆంధ్ర యూనివర్శిటీలో లేకుండా పోయారా ? ఆ భావాలన్నీ ఒక్క పట్టాభిరామారావుగారిలో గడ్డకట్టుకుపోయి ఉన్నాయా ? ఎందువల్ల యీ రకమైన అభిప్రాయాలు కేబినెట్‌కు వ్యాపించారో నాకు అర్థంకావటంలేదు. మనకన్నా తెలివైనవాళ్ళు, మనకన్నా అనుభవం ఉన్నవాళ్లు, అక్కడ యూనివర్శిటీలో కూర్చుని, వాళ్ళకు కావలసినది చెబితే, "వాళ్ళకు కావలసింది, వాళ్ళకు తెలియనిది, నాకు తెలుసును"అని చెప్పేదానిని ఏమి అనాలో నాకు బోధపడటంలేదు. అందువల్ల వారు కొంచెం నమ్రతతో ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని మాత్రం విద్యామంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర యూనివర్శిటి సెనేటు, తిరుపతి యూనివర్శిటీ సెనేటు "మాకు ఇది వద్దు"అని చెప్పినపుడు, మంత్రిగారు "కాదు, కాదు; మీకు జబ్బు ఉన్నది, మీకు జబ్బు రాబోతున్నది, ఎవరో 'prevention is better than cure' అన్నారు కనుక రాబోయే జబ్బు ముందే ఆలోచించి, యీ రకంగా పెట్టాము" అని చెబుతున్నారు.

బెనారస్ యూనివర్సిటీ పరిస్థితుల గురించైనా సాకల్యంగా చర్చించ దలచుకొన్నారా ? అక్కడ ఆ పరిస్థితులు ఎలా వచ్చినాయో ప్రభుత్వంవారు ఎప్పుడైనా ఆలోచించారా? అక్కడ సెనేటు కాంపొజిషన్‌లో (అక్కడ దానిని కోర్టు అని అంటున్నారనుకోండి) ఉన్న లోట్లను గమనించారా ? "అక్కడ పొలిటికల్ గ్రూప్స్, టీచర్స్ పొలిటీషియన్స్. వీరందరి డామినేషన్

వల్ల యూనివర్శిటీ నాశనం అయింది. ఇంకా నాశనం కాబోతుంది" అని రాధాకృష్ణన్ కమీషనువారు తమ రిపోర్టులో ఆనాడు ఉదహరించారు. మన యూనివర్శిటీలో ఆ పరిస్థితులు ఉన్నవా ? ఉంటే తీసిపారేయండి. ఎకడమిక్ ఇంటరెస్టు కాకుండా, నాన్ ఎకడమిక్ ఇంటరెస్టు డామినేట్ చేస్తున్నాయనుకొంటే, అంతవరకు సవరణ పెట్టి తీసివేయండి. అట్లాంటిది చేస్తే ఎవరైనా హర్షించటానికి వీలుంటుంది. అది ఏమీ లేకుండా. "1952 లో ఢిల్లీ పేట్రన్ పాస్ ఆయింది గనుక, నేను అన్ని యూనివర్శిటీలకు అప్లయి చేయబోతున్నాను" అని యీ విధంగా ఆలోచించటం, ఒక నిరంకుశ ధోరణికి అలవాటు పడేటటువంటి పద్ధతితప్ప మరొకటి కాదు. పోనీ, యీ విషయంలో మన సభ్యుల యొక్క భావాలు వదిలేయండి ఈనాడు అక్కడ ఉన్న విద్యావేత్తలు తమ భావాలు తెలియజేశారు. వాళ్లుచేసిన తీర్మానాలు మన కళ్ల ఎదుట ఉన్నాయి. మనచేత ఎన్నుకోబడ్డ శాసనసభ్యులు కూడ అందులో ఉన్నారు. ఆంథోనిరెడ్డిగారు తిరుపతి యూనివర్శిటీలో ఏ విధంగా ఓటుచేశారు? విద్యావేత్తగా, తిరుపతి యూనివర్శిటీ యోగక్షేమాలకోసమని అక్కడ ఎలక్షన్స్ కావాలని వోటు చేశారు. ఎందువల్ల ? ఆ ఎకడమిక్ ఎట్మాస్ఫియర్‌లో వారు ఆవిధంగా చేయవలసిన అవసరం వారికి కలిగింది. ఈనాడు అన్నిప్రాంతాలలోని ప్రజల అభిప్రాయం ఇప్పుడున్న పేట్రన్ ఏ పరిస్థితులలోను మార్చటానికి వీల్లేదని కేటగారికల్‌గా చెబుతున్నది. ఈ రోజున మంత్రిగారు తమ స్వంత ఇనీషియేటివ్‌తో, ఎవరూ, ఏ యూనివర్సిటీ కోరకుండానే ఒకరకమైన సవరణ తీసుకువచ్చి "ఆ యూనివర్సిటీ అభివృద్ధి కాంక్షిస్తున్నామని" చెప్పి, మంత్రిగారు యూనివర్సిటీకి నూరకుడుగా తయారవుతున్నారంటే, దాంట్లో ఏవిధమైన ఆశ్చర్యముగాని, అతిశయోక్తిగాని లేదని మనవిచేస్తున్నాను. పొలిటికల్ ఎలిమెంట్సు యొక్క జోక్యంవల్ల బెనారెస్ యూనివర్శిటీలో యీ నామినేషన్‌పద్ధతి అనే దురవస్థ ఏర్పడింది. ఇటీవల జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ నియామకంలో సక్రమమైన పద్ధతి అవలంబించినట్లయితే, యీరోజున పట్టాభిరామారావుగారు యీరకమైన పద్ధతిని ప్రవేశపెట్టటానికి సహకరించి ఉండేవారుకాదని ఖచ్చితంగా చెబుతున్నాను. ఇప్పటికైనా, యీ విషయాన్ని మూడేళ్ళకాలం వదలివేయండి. కావాలంటే 3 సంవత్సరాల తర్వాత మంత్రివర్గం రాజీనామా ఇచ్చేముందు మంత్రిగారు యీవిధంగా చేయదలచుకొంటే చేసుకోవచ్చును. ఈ ఎన్నుకొనే అవకాశం ఆంధ్ర యూనివర్శిటీవారికి ఇవ్వండి. ఈరెండు పద్ధతులు పేరలల్‌గా వర్కవుట్ చేస్తాయి. ఈ ఎలక్షన్ పద్ధతివలన యూనివర్సిటీ పాడైపోయే

పరిస్థితి ఏర్పడితే "పట్టాభిరామారావుగారు చెప్పింది మంచిది. రామారావు గారికి జై" అని జేజేలు కొడుతూ ఆ పద్ధతి అవలంబించాలని చెప్పటానికి అవకాశం ఉంటుంది.

పోనీ ఢిల్లీలో ఏమి జరుగుతోందో తెప్పించి ఆలోచించారా? మాటిమాటికి "రాధాకృష్ణన్‌గారు—ఢిల్లీ యూనివర్సిటీ" పేర్లు చెప్పటం తప్ప, ఏమి ఆలోచించారు? రాధాకృష్ణన్‌గారు అక్కడ ఛాన్సలర్‌గానో, విజిటర్‌గానో ఉన్నారు. వారిని మన యూనివర్శిటీకి పెట్టుకొంటామంటే ఉండమన్నారా ? వారిని ఛాన్సలర్‌గా ఉండమని మీరు కోరారా ? ఆయన ఉంటానన్నాకూడ మీరు అసలు ఒప్పుకొంటారా ? మీ చేతులలో కీలుబొమ్మగా పెట్టుకోటానికి యీ పద్ధతిని తీసుకొస్తున్నారు. ఇది ప్రభుత్వం యొక్క కుతంత్రం, కుయుక్తి తప్ప మరేమీకాదని నేను తెలియజేస్తున్నాను. ఇది పార్టీ సమస్యగా కాక, మొత్తం ఆంధ్రదేశరి యొక్క సమస్యగా తీసుకొని, ప్రతివారు ఆలోచించి, చేయాలని కోరుతూ, ధైర్యం ఉంటే, ఫ్రీడమ్ ఆఫ్ ఓటింగ్ ఇవ్వాలని మీ ద్వారా వారికి విజ్ఞప్తిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, త్రిమూర్తులు మాట్లాడారు. వారు మాట్లాడినతర్వాత, నేను ఇక మాట్లాడవలసిన అవసరం కనిపించలేదు. అసలు, వారి ధోరణిలోనే అర్థమయింది. భార్య, పిల్లలు అంటే ఏమిటో ఎరగని వావిలాల గోపాలకృష్ణయ్యగారు భార్యను గురించి, పిల్లలనుగురించి మాట్లాడేశక్తి వారికొచ్చింది. శ్రీరామ్మూర్తిగారు పిట్టకథలు చెప్పారు. ఒక్క కేరళ వదలిపెట్టి, ఇతర విశ్వవిద్యాలయాలదాకా, మద్రాసు యూనివర్శిటీదాకా పరుగెత్తారు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు. వారు చెప్పినదాంట్లో కొత్తవి ఏమున్నాయి ? ఇంతవరకు జరిగిన వాదములే అవి. వాటి అన్నింటికి నేను జవాబు చెప్పటము కూడ అయినది. నేను ఏదో, 1950 లో సెనేటులోమాట్లాడినానని కత్తిరించి కొంతపట్టుకొచ్చిపెట్టారు వావిలాల గోపాలకృష్ణయ్యగారు. దానికి నేను మొన్ననే చెప్పాను. ఇంకో విషయం కూడ చెప్పగలను. నేను మాట్లాడి ఉంటే, ఏదో విధంగా మాట్లాడి ఉండవచ్చును; కాదనలేను. ఎందుకంటే, వాదగ్గర, ఎదురుగుండా, మెటీరియల్ పూర్తిగా పెట్టకుండా సమాధానం చెప్పమంటే అర్థంలేదు. కాగా, నేను ప్రోగ్రెసివ్ సొసైటీలో నమ్మకం ఉన్నవాడిని. నేను పట్టుకొన్న కుందేలికి మూడే కాళ్ళు అనేవాణ్ణి కాను నేను. 1950 నాటికి, 1952 లో ప్రారంభించిన ఢిల్లీ పేట్రన్ దేశంలో ఎక్కడా లేదు. ఆనాడు రాధాకృష్ణ

పండితులు లాంటివారే అనుకొన్నారు. వారితో నేను పోల్చుకోవటంలేదు. అప్పుడు వారు వ్రాసిన రిపోర్టులో, వారికి కూడ ఢిల్లీ పేట్రన్ తోచలేదు. నాక్కూ తోచలేదు. నేను ఒకవేళ ఏదన్నా మాట్లాడితే, ఇవాళ నేను నా అభిప్రాయములను మార్చుకోటానికి నాకు హక్కు లేదా? ముఖ్యంగా నేను ఒక విషయము తమ ముఖతః సభకు మనవిచేస్తున్నాను. ఇవాళ ఆంధ్ర యూనివర్శిటీకి పార్ట్ అండ్ పార్సిల్‌ను నేను. కొంతకాలం నేను సేవ చేయటమే కాదు విశ్వవిద్యాలయంలో. ఇవాళ నేను దానిలో,—మినిస్టర్‌గా కాదు, పట్టాభిరామారావుగా నేను పార్ట్ అండ్ పార్సిల్ ఆఫ్ దియూనివర్శిటీ. అందుచేత నా ఎదురుకుండా, ఆ యూనివర్శిటీ అభివృద్ధికావాలని కాంక్షించే వాడినే కాని, ఊరికే రిక్తవాక్కులు చెప్పే పద్ధతిలో ఉన్నవాణ్ణికానని మాత్రం మనవిచేస్తున్నాను. మంచిది అని అనుకున్నప్పుడు, అది తప్పకుండా పెట్టుదామని అనుకున్నాను. కాని అది సాధ్యముకాలేదు. ఏమైనప్పటికినీ అది మార్చుకోటానికి మనకు అధికారముఉన్నది గనుక, అదిఎప్పుడు పడితే అప్పుడు మార్చుకోవచ్చు. మనకైములో వీలుకాకపోతే మన తరువాతవారు తప్పకుండా మార్చుకుంటారు. అది మంచిదేనని అనుకుని మార్చుకుంటారా, సంతోషిస్తాను. ఈ రోజున నేను ఏమాత్రము కూడ నియంతృత్వ ధోరణిలో లేను. పెద్దలు చేస్తున్న పనిని అనుకరించడమే నా ప్రధానలక్ష్యమని ఎంచి దానిని నేను చేస్తున్నానని మనవిచేస్తున్నాను. అందువల్ల సభ్యులు ఏమి చెప్పినను ఈ ఢిల్లీ pattern ను మనమం అనుకరించడము మంచిదేననే అభిప్రాయముతో ఉన్నాను. కనుక ఇక్కడ పెట్టిన యీ పద్ధతిని సభవారిని అంగీకరించమని మరల కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"For clause 4, Substitute the following:

'The Vice-Chancellor shall be elected by the Senate'."

The amendment was negatived.

*Sri P. Sundarayya*: Sir, I demand a division.

The House divided.

Ayes: 33; Noes: 73;

The motion was negatived.

*Sri Vavilala Gopalakrishnayya:* Sir I move:

"For clause 4, substitute the following:

'The Vice-Chancellor shall be elected by the Senate from the panel of three names recommended by the Syndicate and the Ex-Vice-Chancellors as that a uniform constitution for all Universities is not desirable and constitution should be framed with reference to local conditions and traditions built up and academic element be strengthened'."

*Mr. Speaker:* Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఈ రెండింటిలో నేను మొదటిది తప్ప రెండవది ప్రతిపాదించ దలచలేదు. మొదటిది నా కవిత్వము ఏమీ కాదు. అది పట్టాభిరామారావుగారి కవిత్వమే. నేను ఉపయోగించి ప్రతిపాదిస్తున్నాను. దీనికి వారు క్రిందటిసారి Resolution రూపములో పెట్టి చేసిన ఉపన్యాసము, దానిని బలపరుస్తున్నానని చెప్పిన ఉపన్యాసము, రెండు కూడ కలిపి నేను amendment గా ప్రతిపాదిస్తున్నాను. అంతకంటే ఏమీలేదు. ఆ విషయమును గురించి ఆనాడు చర్చ జరిగేటప్పుడు అప్పటికి వారు సిండికేటులో మెంబరుగా ఉన్నానని కూడ చెప్పారు. ఆంధ్ర సిండికేటు meet చేసి ముగిసిన తరువాతనే ఆంధ్ర యూనివర్సిటీయొక్క proceedings బైటికి వస్తాయి. వారు ఎసెంబ్లీలో ఉపన్యాసము చేసేసమయమునకు ఆంధ్ర యూనివర్సిటీ proceedings అచ్చు కాలేదు. అప్పటికి అవి అచ్చుకాకుండా పోతే అవి ఎక్కడైనా జారిపోయినవేమో నని అనుకున్నాను. అయినను ఇప్పుడు దానిని మీరు అడిగితే, నావద్దలేదు. నేను ఏమిచేసేది చెప్పండి? కాని వారి ఉపన్యాసములో అది clear గా వ్రాయబడి ఉన్నది. ఇప్పుడు దీనిని వారి ఎదుట పెట్టగా అది ఎదురుగ వచ్చి యాతములాగా నిలబడియున్నది. ఆనాడు resolution move చేసేటప్పుడు ఆ త్తతగా కన్పించిందిగాబోలు. ఈనాడు అదే ఇక్కడ ఒక భూతములాగా కనబడుతున్నది. కాబట్టి యిది ఒక చిక్కు సమస్యగా ఏర్పడింది. ఆ Resolution లో చెప్పబడినది ఏమిటో చదువుతున్నాను.

'Mr. Pattabhi Rama Rao, the Mover, by way of explanation said that while the University Commission has taken away the role of Senate in the Vice-Chancellor's election, the Syndicate has made an alternative suggestion and tried to retain the Senate in the picture."

"The Senate is of the view that a uniform constitution for all universities or for each type of university is not desirable and that the constitutions should be framed with reference to local conditions and traditions build up and academic element be strengthened."

దీనినే నేను నా amendment లో చేర్చియున్నాను. అంతే కాని దీనిని నేను కల్పించినది ఏమీకాదు, కాని ఇప్పుడు దీనిని vote down చేయమని అంటే, మాకేమి అభ్యంతరములేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: అధ్యక్షా, ఈ విషయమును గురించి నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన సవరణవల్ల వారు వెనుకకుపోతున్నారని నేను అనుకోనవలసివస్తున్నది. నేను కాస్త ముందుకు వెళ్ళుతున్నాను. అంతే మా యిద్దరిలో ఉన్న తేడా. ఆరోజున ఢిల్లీ యూనివర్సిటీలో అల్లరులులేవు. కాబట్టి మేము పురోగమిస్తూంటేవారు తిరోగమిస్తున్నారు. అంతేతేడా. కాబట్టి యీ సవరణకు నేను ఒప్పుకోవడము లేదు.

*Mr. Speaker*: The question is:

"For clause 4, substitute the following:

'The Vice-Chancellor shall be elected by the Senate from the panel of three names recommended by the Syndicate and the Ex-Vice-Chancellors as that a uniform constitution for all Universities is not desirable and constitution should be framed with reference to local conditions and traditions built up and the academic element be strengthened."

The amendment was negatived.

*Mr. Speaker*: The question is:

"That clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 was added to the Bill.

*Clause 5.*

*Sri B. V. Sivayya*: Sir, I move:

"In sub-clause (3) of clause 5, after the words 'one person elected', insert the words 'from among themselves'."

*Mr. Speaker* : Amendment moved.

*Sri S. B. P. Pattabhi Rama Rao*: I accept the amendment, Sir.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, నేను క్లాజు 5 (8) కు యిచ్చిన amendment ను వ్యతిరేకిస్తున్నాను. కారణమేమంటే, ఉస్మానియా యూనివర్శిటీ విషయములో కూడ యీలాంటి amendment ను ప్రతిపాదించడము పొరబాటు అని అంటున్నాను. ఎందుకంటే. దీనివల్ల పంచాయతీ బోర్డులు, మునిసిపాలిటీలు వారికి ఇష్టంవచ్చినవారిని ఎన్నుకోవటానికి అధికారము దొరుకుతున్నది. ఇది సరియైన పద్ధతి కాదు. ఇంతవరకు కూడ ఆంధ్ర యూనివర్శిటీలో లేనిది వెంకటేశ్వర యూనివర్శిటీలో లేనిది యీ ఉస్మానియా యూనివర్శిటీలో ఎందువల్ల పెట్టవలసివచ్చింది ? అందులో పంచాయతీ సభ్యులుగా ఉంటేనే దీనికి ఎన్నుకోవాలి అని క్రొత్త క్లాజును తెచ్చిపెట్టారు. అప్పటికి ఓటింగు టైములో డివిజన్ కోరకపోయినను, మేము "No" అని అన్నాము. దీనినిబట్టి చూస్తే మంత్రిగారి దృష్టి దీని విషయములో స్పష్టముగ కనబడుతూనే ఉన్నది. వారి పార్టీవారు వచ్చి ఏమి మాట్లాడారో గాని, Select Committee లో మంత్రిగారు ఏధోరణి చూపించారో, అదే ధోరణిని ఇక్కడ ఎసెంబ్లీలో చూపించుతున్నారు. ఆ సవరణ పెట్టగానే మాత్రం వెంటనే మంత్రిగారు అంగీకరించారు. కాని సెలెక్టు కమిటీలో మేము ప్రతిపక్ష సభ్యులముగా ఉన్నప్పుడు మా తరపున మేము ఏ సవరణ ప్రతిపాదించినను అవి అన్నీ త్రోసివేశారు. ఒక్కటి కూడ మా సవరణలు అంగీకరించలేదు. జిల్లాబోర్డులు ఉండబోవు, అవి రద్దు అయిపోతున్నవి. అందువల్ల యీసవరణ ఉపయోగించదు అని చెప్పిననుకూడ, వారిపార్టీ వారిని తృప్తిపరచడానికి యిప్పుడు ఉన్న జిల్లాబోర్డు మెంబర్లు అందరు nominated అయినను, వారిలోనుంచి ఎన్నుకోవచ్చుననే ఉద్దేశ్యముతో, వారి పార్టీవారు రావటానికి యీ సవరణను అంగీకరించారు. ఇలాంటి ధోరణి ప్రజాతంత్ర ధోరణి అని అనిపించుకోదు. ఉన్నహక్కును తీసివేసి, యింకా పరిమితముచేసే హక్కు యివ్వడము అవుతున్నది. కాబట్టి యీ సవరణను మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఈ amendment ను accept చేయడములో నష్టము ఏమీ లేదుగనుక accept చేస్తున్నాము. కాని Leader of the Opposition అయిన సుందరయ్యగారు నామీద uncharitable charge ఒకటి ఆరోపించారు. ఇది న్యాయముకాదు. Select Committee లో వారు చెప్పిన సూచనలు కూడ నేను గౌరవించి అంగీకరించాను.

శ్రీ పి. సుందరయ్య : ఏవి అంగీకరించారో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : వారు చెప్పినవి అన్నీ అంగీకరించేటట్లయితే, యిది విశ్వవిద్యాలయము కాబోదు. కోతిగా మాత్రము తయారు అవుతుంది. అంతకంటే ఏమీలేదు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, సెలెక్టు కమిటీలో గాని, ఇక్కడ గాని మేము అంటే, నా ఒక్కడిదే కాదు. మా పార్టీ తరఫున చేసిన సవరణలు ఏ ఒక్కటి అయినా మంత్రిగారు అంగీకరించారేమో చెప్పమనండి? వారి పార్టీతరఫున వచ్చినవి తప్పితే, మా పార్టీవారు చేసిన సూచనలు ఒక్కటి అయినా అంగీకరించలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : 'ఒక్క పార్టీయొక్క సవరణలు అని కాదు. అందులో ఏది న్యాయముగా ఉంటే దానిని మంత్రిగారు అంగీకరించారు.

*Mr. Speaker*: The question is:

"In sub-clause (3) of clause 5, after the words 'one person elected', insert the words 'from among themselves'."

The amendment was adopted.

*Sri P. Sundarayya :* I demand a division, Sir.

The House divided.

Ayes : 74 ; Noes : 33.

The amendment was adopted.

*Mr. Speaker* : The question is :

"That clause 5, as amended, do stand part of the Bill."

The amendment was adopted.

Clause 5, as amended, was added to the Bill.

*Mr. Speaker* : The question is :

"That clauses 6 to 15 do stand part of the Bill."

The amendment was adopted.

Clauses 6 to 15 were added to the Bill.

*Mr. Speaker* : The question is :

"That clause 1 do stand part of the Bill."

The amendment was adopted.

Clause 1 was added to the Bill.

*Mr. Speaker*: The question is:

"That the Preamble do stand part of the Bill."

The motion was adopted.

The Preamble was added to the Bill.

*Sri S. B. P. Pattabhi Rama Rao*: Sir, I thank the hon. Members. I now move, Sir.

"That the Andhra University (Andhra Pradesh Amendment) Bill, 1958 be read a third time and passed".

*Mr. Speaker*: amendment moved:

శ్రీ పి. సుందరయ్య: ఇంతాక చెప్పిన కారణాలవల్లనే మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం.

*Mr. Speaker*: The question is:

"That the Andhra University (Andhra Pradesh Amendment) Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a third time and passed."

The amendment was adopted.

*Sri P. Sundarayya*: I demand a division, Sir.

The House divided

Ayes 75; Noes 35;

The amendment was adopted.

## SRI VENKATESWARA UNIVERSITY (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1958 (AS REPORTED BY THE JOINT SELECT COMMITTEE)

*Sri S. B. P. Pattabhi Rama Rao*: Mr. Speaker, Sir, I beg to move;

"That the Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 (as reported by the Joint Select Committee), be read a second time."

*Mr. Speaker*: Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, పట్టాభిరామారావుగారు మరొక బిల్లు తెచ్చారు. కృష్ణాగారిని, రంగధామరావుగారిని ఒక సబ్-కమిటీగా వేసి, ఆ Sub-Committee వారిని సలహా అడిగారు. Election తప్ప మరొకటి లేదని వారు ఆనాడు చెప్పారు. కనుక Election ఉండాలి. అలాగే ఆనాడు బిల్లు తీసుకువచ్చారు. దురదృష్ట వశాత్తు గోపాలరెడ్డిగారి మంత్రివర్గంలో ఒక అన్యాయం జరిగింది. అక్కడ వారు విద్యాశాఖకు మంత్రిగా ఉండకపోయి నందువల్ల ఆ బిల్లులో election భాగం ఉండడానికి వీలయింది. ఆ vengence అంతా తీసుకుని democratic sentiments ఏవేవి ఉన్నవో వాటన్నింటిని వెతికి అవి ఎక్కడా ఉండకుండా వుండేవిధంఎట్లాగు అనిఖాళీగాఉన్న రెండుసంవత్సరా లలో పరిశోధనచేసి, ఢిల్లీకి వెళ్ళి Delhi pattern నేర్చుకొని, అమాంతంగా వారి అంతరాత్మ ప్రకోపించినందువల్ల బోల్తాపడిపోయి, ఆ బోల్తా పద్ధతిలోనే ఈరోజున ఈ బిల్లును తయారుచేశారు. వారికి ఎన్నో ఊపులు వచ్చినాయి. 1950 లో ఒకటి, 1952 లో ఒకటి, 1954 లో ఒకటి, 1955 లో ఒకటి, 1957 లో ఒకటి, ఆఖరికి 1958 కి వచ్చేటప్పటికి ఉన్నది కాస్త మొత్తంఅయి

"ఏనాటి అగ్రహారం ఏనాటి కంద్రిక
మా పని తీరెన్, నానాటికి తీసికట్టు నాగంభొట్లు"

అన్నట్లు వారి చరిత్ర అయిపోయింది. రంగారెడ్డిగారి మాహాత్మ్యం వల్ల వారిని Cabinet లో నుంచి పోకుండా ఉండేందుకు చేసిన ప్రయత్నాల వల్ల- యిదివరకు వెంకటేశ్వర యూనివర్శిటీకి ఉన్నటువంటి sentiments అన్నిటినీ మూసీనదిలో ధారాదత్తంచేసి Delhi pattern ను మెళ్ళో వేసుకున్నారు. ఆనాడు రాముడు అడవికి వెళ్ళితే, ఆయన లేనప్పుడు తాను పట్టాభిషేకం చేసుకోకుండా రామ రాజ్యంగా భరతుడు ఆనాడు నడిపిస్తే, ఈనాడు అందరిని ఖతంచేసిపారేసి democracy ఎక్కడా లేకుండాచేసి, నేను పట్టాభిరామారావుని కనుక రాముడు పోయినా పట్టాభిషేకం చేసే అధికారం నా చేతులలో ఉన్నది, ఈపట్టం అంతా నేను కట్టుకున్నాను అన్నారు. వారినే కట్టుకోమని చెపుతూ నేను ఈ బిల్లును oppose చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రాజేశ్వరరావు : అధ్యక్షా. ఒక విషయాన్ని సభవారిదృష్టికి తీసుకురాదలచుకొన్నాను. వెంకటేశ్వర యూనివర్శిటీ ఉస్మానియా యూని వర్శిటీలలో ఈ మధ్యనే Vice-Chancallors యొక్క ఎన్నిక జరగడం సంభ వించింది. వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ పదవీకాలానికి సంబం ధించిన బిల్లులో ఒక transitional provision ను పెట్టారు. దానిప్రకారం కొత్త Vice-Chancellor ఎన్నుకోబడేవరకు ఇప్పుడున్నటువంటి వ్యక్తే

continue అవుతాడని, ఇప్పుడున్న bodies, University authorities అన్నీ కూడ 1st January 1960 లోపల reconstitute కావాలని యీ బిల్లులో ఉన్నది. ఐతే Vice-Chancellor appointment ఎప్పుడు జరుగుతుందో మాకు తెలియకుండా ఉన్నది. వారి term యింకా complete కాలేదు. ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌ను contract basis మీద తీసుకువచ్చారనుకుంటాను కాని యిది వరకు ఉన్నటువంటి Venkateswara University Act ప్రకారం ఒక particular section క్రింద వైస్-ఛాన్సలర్ term యిన్ని సంవత్సరాలు అని వున్నందున, ఆ basis మీదనే ఆయన ఎన్నుకోనబడ్డారు. కాని ఆ particular section కు amendment తేకుండ transitional provision ఒకటి తీసుకొచ్చి క్రొత్తగా వైస్-ఛాన్సలర్ appointment జరిగేంతవరకు యిప్పటి వైస్-ఛాన్సలరే office లో ఉంటారని యీ transitional provision లో ఉన్నది. ఈ సవరణ Principal Act లో ఉన్నటువంటి Section ను amend చేస్తున్నదో, లేదో తెలియదు. లేకపోయినట్లయితే legal గా ఏదైన conflict ఉన్నట్లయితే వారు examine చేయించారో లేదో కూడా నాకు తెలియకుండా వుంది. నాకు తోచినంత వరకు యిందులో కొంత ఎనామలీ కనిపిస్తున్నదని అనుకుంటున్నాను. ప్రభుత్వం ఈ విషయాన్ని Legal Department లో examine చేయించినట్లయితే ఆ విషయం తెలియజెయ్యాల్సిఉంది. ఇక ఉస్మానియా యూనివర్సిటీకి వైస్-ఛాన్సలరును contract basis మీద తీసుకున్నట్లయితే, contract పూర్తికాక ముందే యిప్పటి వైస్-ఛాన్సలరు పదవీకాలాన్ని క్రొత్త బిల్లుప్రకారం తగ్గించినట్లయితే ఆయన తన contract మీద issue చేసినట్లయితే ప్రభుత్వం ఆయనకు compensation యివ్వవలసిన పరిస్థితి కూడ పర్పడుతుంది. అదేవిధంగా "ఫలానా section ప్రకారం ఎన్నుకోబడ్డాను కనుక ఆ సెక్షన్ సవరణ కానందున నా complete term వరకు నేను పదవిలో ఉంటాననిచెప్పే అవకాశం Venkateswara University లో ఉన్నటువంటి Vice-Chancellor కు కూడ ఉన్నదేమో! ప్రభుత్వం యీ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించినదో, లేదో సభవారికి మంత్రిగారు తెలియపరుస్తారని అనుకుంటున్నాను.

ఇంతకంటే ఎక్కువగా నేను చెప్పవలసిన విషయాలు లేవు. అన్ని విషయాలను గురించి నేను ఇదివరకు బిల్లులమీద మాట్లాడాను. నేను చెప్పిన విషయాలపై తమ అభిప్రాయాన్ని మంత్రిగారు సభవారికి తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, ప్రస్తుతంవున్న యూనివర్సిటీ బిల్లులలో ఇది మూడవ బిల్లు. మూడు యూనివర్సిటీలు మూడు కన్నులవంటివని

మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు మూడవ కన్ను తెరుస్తున్నారు. ఈనాడు యూనివర్శిటీలలోని ఆటానమీ, ఎకడమిక్ ఫ్రీడం, డెమోక్రసీ — ఇవన్నీ కూడా భస్మం అయిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. యూనివర్శిటీ శరీరంలో రోగం ప్రవేశించకముందే దానికి వైద్యం చేయవలసినవారి మనసులోనే జబ్బు ప్రవేశించినట్లయితే దానికి ముందు ఏమిచేయాలి ? యూనివర్శిటీలో ఆటానమీ ఉండాలా లేదా ? అంటే ఉండాలనే మంత్రిగారు కూడ చెబుతారు. అందుచేత లేబిల్ మార్చవలసిన అవసరంలేదు. ఇక్కడ పదార్థం మాత్రమే మారుతుంది. ఇప్పుడు నేను రాజకీయాలలోకి వెళ్ళడం అనవసరం. పదార్థం మారుతుంది. లేబిల్ పాతదే ఉంటుంది. ఇంకొక సందర్భంలో లేబిల్ మార్చారు, పదార్థం మాత్రం అదేవుంది. ఈ రెండు ప్రోసెస్‌లను దేశంలో వదిలినట్లయితే కన్‌ఫ్యూజన్ పెరుగుతుంది. ప్రజాస్వామ్యంమీద ఇష్టంకంటె అయిష్టమే జాస్తి అవుతుంది. పట్టాభిరామారావుగారు కూడ ఇది సుళువుగా చేద్దామనుకొని వుండరు. అంతరాత్మ ఒత్తిడిచేసి వుంటుంది. ఎప్పుడో వత్తిడి చేసినటువంటి పని ఇది. ఆ అంతరాత్మ ఎలాంటిదో పరిశీలన చేయడానికి వీలులేదు. దానికి టెస్టు అక్కరలేదు, ప్రూఫ్ అక్కరలేదు. అది colourless, odourless and tasteless substance.

ఇది అంతరాత్మయొక్క ప్రభావం క్రింద తీసుకున్నప్పటికీ యీనాడు మన అంతరాత్మ ఏమి అర్థం చేసుకోవాలి ?

మిస్టర్ స్పీకర్ : వేదాంతం ఎక్కువ అవుతోంది, వెంకటేశ్వర విశ్వ విద్యాలయ బిల్లును గురించి చెప్పండి.

శ్రీ బి. శ్రీరామమూర్తి : వెంకటేశ్వర యూనివర్శిటీలో ఎన్నికల విధానాన్ని నిలబెట్టి అది ఏరకంగా పనిచేస్తుందో పరిశీలించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, నేను చెప్పవలసినదేమీ లేదు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వెంకటేశ్వర యూనివర్సిటీ స్థాపించేనాడు కూడ అడ్డు తగిలారు. పురోభివృద్ధికి వారు ఎప్పుడూ అడ్డు తగులుతారు. ఏమీ అనుమానంలేదు. వెంకటేశ్వర యూనివర్శిటీ స్థాపించినప్పుడు ఎందుకు యోచించలేదు అని ప్రశ్నించారు. దానికి కారణాలన్నీ చెప్పాను. ఇప్పుడు అన్ని విషయాలు కూడ యోచనచేసే యీ బిల్లును తెచ్చాము. రాజేశ్వరరావుగారు చెప్పిన విషయంకూడా పరిశీలన చేయబడింది

లీగల్ డిపార్టుమెంటువారు బాగా పరిశీలించిన విషయమే అది. ఇక వారు చెప్పిన కథలన్నీ నేనెక్కడ చెప్పగలను ?

*Mr. Speaker* : The question is :

"That Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a second time."

The amendment was adopted.

*Clause 2*

*Mr. Speaker* : The question is :

"That clause 2 do stand part of the Bill."

The amendment was adopted.

Clause 2 was added to the Bill.

*Clause 3*

*Mr. Speaker* : The question is :

"That clause 3 do stand part of the Bill."

The amendment was adopted.

Clause 3 was added to the Bill.

*Clause 4*

*Sri B. V. Sivaiah* : Sir, I beg to move :

"In sub-clause (3) of clause 4, after the words 'one person elected', insert the words 'from among themselves'."

*Mr. Speaker* : Amendment moved.

శ్రీ బి. వి. శివయ్య : అధ్యక్షా, దీని విషయంలో ఆంధ్ర. ఉస్మానియా యూనివర్శిటీలలో కూడా ఎక్సెప్ట్ చేస్తున్నారు కాబట్టి, నేను ఎక్స్ప్లనేటరీగా చెప్పవలసిన విషయమేమీ లేదు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : ఆ సవరణను అంగీకరిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వంవారు ఒప్పుకున్నారు.

The question is :

"In sub-clause (3) of clause 4, after the words 'one person elected', insert the words 'from among themselves'."

The amendment was adopted.

*Mr. Speaker*: The question is:

"That clause 4, as amended, do stand part of the Bill."

The amendment was adopted.

Clause 4, as amended, was added to the Bill.

*Clause 5*

*Mr. Speaker*: The question is:

"That clause 5 do stand part of the Bill."

The motion was adopted.

Clause 5 was added to the Bill.

*Clause 6*

*Mr. Speaker*: The question is:

"That clause 6 do stand part of the Bill."

The motion was adopted.

Clause 6 was added to the Bill.

*Clause 7*

*Mr. Speaker*: The question is:

"That clause 7 do stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

*Clause* 8

*Mr. Speaker*: The question is:

"That clause 8 do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 was added to the Bill.

*Clause 9*

*Mr. Speaker*: The question is:

"That clause 9 do stand part of the Bill."

The motion was adopted.

Clause 9 was added to the Bill.

*Clause 10*

*Mr. Speaker*: The question is:

"That clause 10 do stand part of the Bill."

The motion was adopted.

Clause 10 was added to the Bill.

*Clause 11*

*Mr. Speaker*: The question is:

"That clause 11 do stand part of the Bill."

The motion was adopted.

Clause 11 was added to the Bill.

*Clause 12*

*Mr. Speaker*: The question is:

"That clause 12 do stand part of the Bill."

The motion was adopted.

Clause 12 was added to the Bill.

*Clause 13*

*Mr. Speaker*: The question is:

"That clause 13 do stand part of the Bill."

The motion was adopted.

Clause 13 was added to the Bill.

*Clause 14*

*Mr. Speaker*: The question is:

"That clause 14 do stand part of the Bill,"

The motion was adopted.

Clause 14 was added to the Bill.

*Clause 15*

*Mr. Speaker*: The question is:

"That clause 15 do stand part of the Bill."

The motion was adopted.

Clause 15 was added to the Bill.

*Clause 16*

*Mr. Speaker*: The question is:

"That clause 16 do stand part of the Bill."

The motion was adopted.

Clause 16 was added to the Bill.

*Short Title*

*Mr. Speaker*: The question is:

"That Short title do stand part of the Bill."

The motion was adopted.

Short title was added to the Bill.

*Preamble*

*Mr. Speaker*: The question is:

"That preamble do stand part of the Bill."

The motion was adopted.

The preamble was added to the Bill.

*Sri S. B. P. Pattabhi Rama Rao*: Sir, I beg to move that the Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a third time and passed.

*Mr. Speaker*: Motion moved.

*శ్రీ పి. నర్సింగరావు : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుతో ప్రారంభించి, ఆంధ్ర యూనివర్సిటీ బిల్లును పూర్తిచేసుకొని ఇప్పుడు వెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లును కూడా శాసనంగా మార్చుకోబోతున్నాము. ఈ సందర్భంలో యీ మూడు బిల్లులను తయారుచేయవలసిన అవసరం ఏ కాన్ టెక్స్ట్‌లో వచ్చినదో సింహావలోకనం చేసుకుంటే అందుకు కారకులు ఎవరో, ఇలాంటి పరిస్థితులు తెచ్చినందుకు ఎవరిని accuse చేయాలో కూడ మనకు బోధపడుతుంది. ఆంధ్రప్రదేశ్ అవతరణ తదుపరి వెంకటేశ్వర విశ్వవిద్యాల

యంలో వచ్చిన రాజకీయాల ఫలితంగా డి. ఎస్. రెడ్డిగారిని ఇక్కడ యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌గా రుద్దడం జరిగింది. దానిమీద విద్యార్థులు, ప్రజలు, శాసనసభ్యులు — అందరూ కూడ ఆ పద్ధతిని వ్యతిరేకించడం, తరువాత విద్యార్థులు సమ్మెచేయడం జరిగింది. ఆ సందర్భంలో **self-styled** తెలంగాణా నాయకుడైన రంగారెడ్డిగారు నేను ఉస్మానియా యూనివర్శిటీలో ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టిస్తానని హామీ ఇచ్చారు. ఆ ఫలితంగా యీనాడు కేవలం ఉస్మానియాయూనివర్శిటీ ఛార్టరును మాత్రమే టచ్ చేసినట్లయితే డి. ఎస్. రెడ్డిగారి నియామకం వల్ల బయలుదేరిన వ్యతిరేకత కంటె ఎన్నోరెట్ల అలజడి బయలుదేరి తెలంగాణా ప్రజలంతా. వ్యతిరేకిస్తారు, దుష్ఫలితాలు వస్తాయని ఊహించి, గూడుపుఠానీ చేసికొని యీ పన్నుగడ పన్నినారు. మిగతా ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలలో కూడ ఎన్నికల పద్ధతి మార్చుకొంటే మాకు కూడ లేకుండాచేసినా ఫరవాలేదు అని కొంతమంది మంత్రులు అంగీకరించిన ఫలితంగా యీనాడు యీ బిల్లు వచ్చింది. ఉస్మానియా యూనివర్శిటీకి పాత ఛార్టర్ ఉన్నది. అది ఇప్పటి పరిస్థితులకు అనువుగా లేదుకాబట్టి దానిని ఒక్కదానినే మారిస్తే ఎవరికీ అభ్యంతరం లేకపోయేది. కాని, ౩౬ సంవత్సరాల నుంచి ప్రస్తుతం ఉన్న ఏక్టుప్రకారం ఆంధ్ర యూనివర్శిటీ అభివృద్ధిచెందుతూ వుంటే, వెంకటేశ్వర యూనివర్శిటీలో కూడ ఏమీ ఇబ్బందులు లేకుండా వ్యవహారాలు సక్రమంగా నడుస్తూంటే ఢిల్లీపాట్రన్ పేరుతో యీ బిల్లులు తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తమ చేతిలోవున్న అధికారాలు సరిపోక విశ్వవిద్యాలయాల విషయంలో కూడ జోక్యంకలుగజేసికొని దానిని ఏవిధంగా తమ కంట్రోల్‌లోవుంచుకుంటే బాగుంటుంది అని ఆలోచించి, యీ పరిస్థితులకు ఢిల్లీ పాట్రన్‌సూట్ అయింది కనుక ఈ బిల్లులు తెచ్చారు. ఉస్మానియా యూనివర్శిటీ కాపిటల్ సిటీ అయిన హైదరాబాదులో వున్నది. ఎలక్షన్‌పద్ధతే వుంటే ఇక్కడి తెలంగాణా రీజియన్ ప్రజలకే ప్రాబల్యంవుంటుంది, మాకు ఉండదు అనే దృష్టితో దీనిని మారుస్తూ, ఢిల్లీ పాట్రన్ అంటూ మిగతా యూనివర్శిటీల మీద కూడ యీ విధానాన్ని రుద్దడం ఏమాత్రం కూడ సమంజసమైనది కాదు. ట్రెజరీ బెంచెస్ పైన కూర్చున్న తెలంగాణా మంత్రులు తమ పదవులు నిలుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వంతో కాంప్రమైజ్ చేసుకొని, గూడుపుఠానీచేసి యీ పద్ధతికి ఒప్పుకున్నవారిని **accuse** చేయవలసివుంటుంది.

ఉస్మానియా యూనివర్శిటీ బిల్లును తెలంగాణా రీజినల్ కమిటీకి పంపించి, వారికి ఓటింగ్ ఇచ్చే అధికారం ఉంటే దీని కేగతి పట్టేదో ప్రభుత్వంవారే ఊహించుకొనవచ్చును. ఢిల్లీయూనివర్శిటీ పాట్రన్ సూట్ అయిందంటున్నారు.

అది చాలా క్రొత్త యూనివర్శిటీ. చాలా పురాతనమైన బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలయిన విశ్వవిద్యాలయాలలో ఎన్నికలపద్ధతితో జరుపుకొంటూ వుంటే అక్కడ గడబిడ ఏమీలేదు. 30 సంవత్సరాలనుంచి అభివృద్ధిచెందుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కూడా అల్లరులు, లోపాలు ఏమీలేవు. ఆ బిల్లులో యీ లోపాలున్నాయి, వాటిని తొలగించడానికి యీ బిల్లు తెచ్చాము అని బిల్లు ప్రవేశపెట్టినప్పుడు గాని, సెలక్టు కమిటీ స్టేజిలో గాని మంత్రిగారు చెప్ప లేదు. ఢిల్లీ పాట్రన్‌ను కాపీ చేస్తున్నారు; రాధాకృష్ణన్ పండితుని పేరు వల్లించ డం తప్పితే మేము ఫలానాఅందుకు యీబిల్లు మారుస్తున్నాముఅని కారణాలు చెప్పి, మమ్మలను కన్‌విన్స్ చేయలేకపోతున్నారు. ఫలానా ఉపయోగాలున్నవి కాబట్టి మీరు యీ బిల్లును వ్యతిరేకించడం సమంజసంకాదు అని మంత్రిగారు ఒక్కమాట అయినా చెప్పినారా అంటే లేదు.

ప్రతిసారీ ఢిల్లీ యూనివర్శిటీగురించో లేక రాధాకృష్ణ రిపోర్టుగురించో చెబుతున్నారు. ఇది మా దురదృష్టమే అనుకుంటాను. శాసనసభలో ప్రభుత్వ పక్షానికి మెజారిటీ ఉంది. దానితో వారేమైనా చేయగలరు. అటు రాయలసీమ ప్రాంతపు ప్రజలను యిటు ఆంధ్ర ప్రాంతపు ప్రజలను ఏదో గొప్ప బిల్లు తెస్తున్నామని మభ్యపెట్టి, రాజకీయదృష్టితో యీ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. విశ్వవిద్యాలయాలమీద యింటరెస్టుతో యీ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని ఎవరూ ఒప్పుకొనరు. విడివిడిగా ప్రతిసభ్యునికి పార్టీ మీటింగులోగాని, బయట గాని 'ఫ్రీడమ్ ఆఫ్ ఓటింగ్' యిచ్చినట్లయితే యీనాడు యిక్కడ యిటువంటి పరిస్థితి ఏర్పడేదికాదు.

శ్రీ కె. వెంకటరావు : ఏ డెమోక్రసీలోను, పార్టీ సభ్యులకు 'ఫ్రీడమ్ ఆఫ్ ఓటింగు' యిచ్చి వ్యవహరించడం యింతవరకు సృష్టిలో ఎక్కడా జరుగలేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు : పార్లమెంటులో నిన్ననే శ్రీ నెహ్రూ గారు యిచ్చారు.

శ్రీ పి. నరసింగరావు : Academic విషయాలలో, జాతీయత నెల కొల్పుకునే విషయంలో అందరి సహకారం కావలసి వుంటుంది. ఇందుకు కొన్ని ప్రజాస్వామ్య సూత్రాలను, కొన్ని సాంప్రదాయాలను మనం నెలకొల్పు కోవలసి ఉంటుంది. ఈనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం పేరుతో ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలను చెడగొడుతున్నందుకు తెలంగాణాకు సంబంధించిన నాకు ఎంతో విచారంగావుంది. తెలంగాణా మంత్రుల కారణం

గాను, ట్రెజరీ బెంచెస్‌లో కూర్చున్న తెలంగాణా సభ్యుల కారణంగాను, యీనాడు యీ రెండు విశ్వవిద్యాలయాలకు యీగతి పట్టింది. ఇది చాలా విచారించవలసిన విషయం. ఇందుకు నా విచారాన్ని తమకు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ సందర్భంలో ఏమి మాట్లాడాలో నాకు తెలియడంలేదు. విశ్వవిద్యాలయాల దుస్థితికి కారణమయ్యేటటువంటి బిల్లును విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టినందుకు నా విచారాన్ని తెలుపుతున్నాను. ఒకవైపున భక్షించ ప్రయత్నిస్తూ మరొకవైపున విశ్వవిద్యాలయాలను రక్షించ ప్రయత్నిస్తున్నామని మంత్రిగారు తెలుపుతున్నారు. పరిస్థితులన్నింటినీ అర్థంచేసుకొని మంత్రిగారు వ్యవహరించలేదనడానికి యీ బిల్లే నిదర్శనం. ఇంక విశ్వవిద్యాలయాల భవిష్యత్తు ఏ విధంగా వుంటుందో ? ఏమైనప్పటికీ మన విశ్వవిద్యాలయాలను యిలాంటి దుస్థితినుండి రక్షించుకోవలసిన బాధ్యత యీనాడు మనందరిమీదా వున్నది. ఏవిధంగానైనాసరే యీ పరిస్థితిని వ్యతిరేకించి, మన విశ్వవిద్యాలయాల ఔన్నత్యానికి కృషిచేయవలసిన అవసరముందని తెలుపుతూ నేను యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు : అధ్యక్షా, ఈనాడు మన ముందున్న బిల్లు వలన ఆంధ్రదేశ చరిత్రలో మన మొక నూతన ఘట్టాన్ని సృష్టించుకున్నామని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా తమ అధ్యక్షతక్రింద ఆంధ్రప్రదేశ మంతయును అభివృద్ధి మార్గంలో పయనింపజేయటానికి సంకల్పించినందుకు తమకు నా అభినందనలు అందజేస్తున్నాను.

స్వాతంత్ర్య సమరంలోకూడ విశ్వవిద్యాలయాలలో ప్రవేశించని రాజకీయాలు యీనాడు బెనారెస్ విశ్వవిద్యాలయంలో ప్రవేశించాయి. ఆ పరిస్థితులను గమనించి మన విశ్వవిద్యాలయాల విషయంలో ముందరే తగు జాగ్రత్తలు తీసుకున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. "విశ్వవిద్యాలయాలు అభివృద్ధి పథంలో వుండేందుకు మేము కృషి చేస్తాం" అని యీనాడు చెప్పిన పెద్దలే ఆనాడు మనము వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించదలచుకున్నప్పుడు చెప్పిన ఆటంకాలు, చేసిన వ్యాఖ్యలు తమకు తెలుసు. అయినప్పటికీ మనం వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని జయప్రదంగా స్థాపించుకున్నాం. మన దేశానికి అనుకూలమైన విద్యను విద్యార్థులు పొందేందుకు తగిన వాతావరణాన్ని యీనాడు మనవిశ్వవిద్యాలయాలలో నెలకొల్పుకున్నాం. త్వరలోనే నాలుగవ విశ్వవిద్యాలయాన్ని కూడ మనం స్థాపించు

కొనగలమని ఆశిస్తున్నాను. మన దేశాభివృద్ధికి మనం తీసుకొనే నిర్ణయాలు జయప్రదమైనవేనని తెలుపుతూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

కె. సుబ్బారావు: అధ్యక్షా, గత ముప్పది సంవత్సరాల చరిత్రలోను ఆంధ్రప్రదేశంలో మూడు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసుకొనడం, ఆంధ్ర ప్రదేశం ఏర్పడిన తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అన్ని విశ్వవిద్యాలయాల స్థాయికి సమానంగా తీసుకొనిరావడం మంత్రిగారు చేసిన సాహస కార్యాలలో ఒకటి అని ఒప్పుకుంటున్నాను. మన విద్యామంత్రి నిజంగా అదృష్ట వంతులు. చిన్ననాటినుండి వారు నాకు తెలును.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, సభ్యులు మంత్రిగారు చేసిన సాహస కార్యాలలో యిది ఒకటి అన్నారు. దయచేసి మిగిలిన సాహసకార్యాలుకూడ చెబుతారా?

శ్రీ కె. సుబ్బారావు: వారు చేసిన దొంగ సాహస కార్యాలన్నింటిలోకి అతి సాహస కార్యమిది. (Interruption)

శ్రీ పి. సుందరయ్య: వారిది దొంగబుద్ధి గనుక...

*Mr. Speaker*: The word "దొంగ" is wrong; it is unparliamentary.

శ్రీ కె. సుబ్బారావు: 'దొంగ' కాకపోతే వేరే తప్పుడు వ్యవహారం. 'దొంగ' అనేదానికి అనేక అర్థాలున్నాయి. దొంగల్లో గజదొంగలు, సన్న దొంగలు, చిన్నదొంగలు వున్నారు.

మంత్రిగారిని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థిగా మొదట చూచినాను. ఆ తరువాత సెనేట్ సభ్యులుగా చూచినాను. అప్పటినుండి తన యావజ్జీవితం విద్యావ్యవహారాలలో గడిపిన మహనీయు డాయన. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థాయికి గొనివచ్చి, రాయలసీమ ప్రాంతప్రజలకు అనువుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, తెలంగాణాలోని విశ్వవిద్యాలయాన్ని చక్కగా రూపొందిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను.

డి. యస్. రెడ్డిగారు వచ్చినందువల్లనే విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందేట్లుగా లేదని మిత్రుడు నరసింగరావుగారు చెప్పారు. అది సరికాదు. డి. యస్. రెడ్డిగారు యీ యూనివర్శిటీలో యుండుట తెలంగాణా వారి అదృష్టమని నేను గట్టిగా చెబుతున్నాను. వారు విశ్వవిద్యాలయానికి వచ్చింది తెలంగాణాలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొనడానికి కాదు. విశ్వవిద్యా

లయపు వ్యవహారాలనన్నీ సరిదిద్దడానికి వచ్చినారని మరొకసారి జ్ఞాపకానికి తెస్తున్నాను.

ఈ మూడు విశ్వవిద్యాలయాలు ఆయా ప్రాంతాలలో ముందు యుగంలోని విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తాయని నే నాశిస్తున్నాను. ఇందుకు భగవంతుడు తప్పక అనుగ్రహిస్తాడు. ఈ కార్య నిర్వహణలో ఎందరు ఎంత అడ్డుపెట్టినప్పటికి, ఎంత హాస్యాస్పదంగా మాట్లాడినప్పటికీ వేటినీ చూడక చక్కగా నిర్వర్తించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

మీ అధ్యక్షత క్రింద మూడు విశ్వవిద్యాలయాలు చక్కగా రూపొందింపబడడం మీయొక్క అదృష్టమనియు నేను తెలుపుతున్నాను.

రాకపోకలశాఖ మంత్రి (శ్రీ యం. నరసింగరావు) : అధ్యక్షా, ఈనాడు నేను మాట్లాడవలయు ననుకొనలేదు. కాని, మిత్రులు నరసింగరావుగారు మాట్లాడిన తరువాత నాకుకూడ మాట్లాడవలయుననే కోరిక కలిగింది.

ప్రతి విషయంలోను రెండు aspects వుంటాయి. ఈ యుగంలోని మానవుల్లో ఒక పద్ధతి వున్నది. ఇంకొకరిని self style అనడం, తానుమాత్రం real అనుకొనడమే అది. ఇది ఒక ప్రత్యేకత. ఇపుడు శ్రీ రంగారెడ్డిగారు ఉంటే యీ విషయాలను వారు చెప్పివుండేవారు. కొన్ని వందల సంవత్సరాలనుండి వేరువేరుగా వుండి తుదకు మనమందరం కలుసుకున్నాం. ఈ విధంగా కలుసుకున్నప్పుడు యిరువురిలోను కొంత compromising spirit ఉండడం చాల అవసరం. మంత్రివర్గంలో గాని, సభ్యులలో గాని పోట్లాడే స్వభావం కొంత మందికి వుండవచ్చు. దానిని నేను ఒప్పుకుంటాను. అది ఉన్నట్లయితే 'quit Telangana' అనేదానికి ఎంతవరకు దారితీస్తుంది అనేది నా ఆలోచన. క్రొత్తగా రెండు ప్రాంతాలవారు కలుసుకున్న తరువాత, కలిసి మెలసి ఏవిధంగా సమన్వయించుకోవలసి ఉంటుందో ఆ విధంగానే వ్యవహరించాలనే అభిప్రాయం కలవాణ్ణి. మేము పదవులకోసం అమ్ముడుపోయామని చాలామంది మిత్రులు వేదికలమీద ఉపన్యాసాలు ఇస్తున్నారు; పత్రికలలో పడుతున్నాయి. వీటన్నిటికి ఇప్పుడు సమాధానాలు చెప్పడం సబబుకాదు. ఈ పదవుల్లో మేము ఉన్నా, ఇంకో మిత్రులు ఎవరు ఉన్నా కలసి మెలసి వ్యవహారం నడుపుకొంటారు. రేపు కమ్యూనిస్టు ప్రభుత్వం వస్తే రావినారాయణరెడ్డిగారు, సుందరయ్యగారు కలిసి మెలిసి వ్యవహారం చేస్తారా ? లేక తెలంగాణా ఆంధ్ర అని కొట్లాడు కొంటారా ?

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : మాలో కొట్లాటలు అప్పుడూలేవు. ఇప్పుడూ లేవు. ఎప్పుడూ వుండవు.

*శ్రీ యమ్. నరసింగరావు : రెండు ప్రాంతాలు కలిపినతరువాత కొన్నిమార్పులు తప్పకుండావస్తాయి. ఆంధ్ర ప్రాంత ప్రభావం తెలంగాణాపై పడటం, తెలంగాణా ప్రభావం ఆంధ్రప్రాంతంపై పడటం సహజం. ఇటువంటి మార్పులు వచ్చినపుడే కొంత సమాధాన ధోరణిలో నడవవలసివస్తుంది. అదే ధోరణిలో ఈరోజున మంత్రివర్గం నడుస్తోందని సభవారికి, మిత్రులకు, దేశం లోనివారందరికి మనవిచేస్తున్నాను. Russel వ్రాసిన పుస్తకం ఒకటి నిన్న చదివాను. అందులో ఆయన "Compromising" ధోరణిలో వ్యవహారం సాగించినవారే wise people అని వ్రాశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధోరణిలోనే వ్యవహరిస్తోందని చెబుతున్నాను. తెలంగాణా మంత్రులు లేక ఇక్కడ ఉన్న తెలంగాణా కాంగ్రెస్ సభ్యులు ఏదో స్వలాభం కోసం పని చేస్తున్నారనేది చాలా తప్పు, తప్పు, తప్పు అని మనవిచేస్తున్నాను.

* శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఈ బిల్లు మూడవ రీడింగ్ పూర్తి అయిపోతున్నది. మిత్రులు చాలామంది ఈ చర్చలో పాల్గొని విషయాలను సమగ్రంగా చర్చించారు. ఉన్నవారి అనుమానాలు మాత్రం అలాగే ఉన్నాయి వారి అనుమానాలను కాలంగాని తీర్చలేదు. మిత్రుడు లక్ష్మణదాసు 1954నుంచి మాతో ఉన్నవాడు గనుక, ఆనాడు వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించి నప్పుడు ఎన్ని కష్టాలు వచ్చాయో, ఈ మాట్లాడి వ్యతిరేకించే వ్యక్తులంతా ఆనాడు ఏవిధంగా వ్యతిరేకించారో వారికి తెలిసిన విషయమే. వెంకటేశ్వర స్వామి ధర్మాన ఆ విశ్వవిద్యాలయం స్థాపించబడి, యీనాడు సక్రమంగా నడుస్తోంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంతో నాకు చాలా కాలంగా సంబంధమున్నది. ఈనాటికి కూడ దానిలో part & parcel గానే ఉన్నాను. నేను దానిని సక్రమ మార్గంలో నడపాలని; నా జీవితంలో అది సరైన పద్ధతిలోకి వస్తుందని ఆశిస్తున్నాను. దానికి ఏర్పరచవలసిన పద్ధతులు ఏర్పరుస్తున్నానని నేను భావి స్తున్నాను. ఈనాడు ఈ మార్పులు తెచ్చానంటే నా విశ్వవిద్యాలయం సరైన పద్ధతిలోకి వస్తుందనే నమ్మకంతో, పూర్తి విశ్వాసంతో చేస్తున్నాను. మూడవ విశ్వవిద్యాలయమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంతోకాలంగా పేరెన్నిక గన్న సంస్థ. దీనిని సక్రమమార్గంలో పెట్టగలిగిన అదృష్టం కూడ నాకు కలిగిందని చాలా సంతోషిస్తున్నాను. మిత్రులందరూ కూడ సహకరించారు.

ఈనాడు వ్యతిరేక అభిప్రాయం ఉన్నా, వారు నిశ్చలమైన మనస్సుతో దీనిలో ఏవైనా లోపాలుంటే వాటిని ప్రభుత్వదృష్టికి తెస్తే; వాటిని సరిదిద్దుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో సహకరించినవారందరికి ధన్యవాదాలు. ఒక వేళ అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ పూర్తి సహకారం ఇస్తారని నమ్ముతున్నాను. ఇంతకంటె మనవిచేసేది ఏమీలేదు. ఈ బిల్లును పూర్తిచేస్తే, దానితో మూడు విశ్వవిద్యాలయాలు ఒకేస్థాయికి రావడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తూ third reading ను pass చేయించమని కోరుతున్నాను. ఈ బిల్లు చర్చలలో పాల్గొన్నవారందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. శ్రమతో ఇంతకాలం మాతో కూర్చుని కార్యక్రమాన్ని నడిపించినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

*Mr. Speaker*: The question is:

"That the Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a third time and passed."

The motion was adopted.

*Sri P. Sundarayya*: I press for a division, Sir.

The House then divided.

Ayes: 71; Noes: 33.

The motion was adopted.

*Mr. Speaker*: I congratulate all the members for the high level of discussions and also for co-operating with me fully. I thank you all for having passed this important legislation.

*(The House then adjourned till Nine of the Clock on Monday, the 1st December, 1958.)*